




**State Council of Educational Research and Training**
**Andhra Pradesh**

SOCIAL STUDIES CLASS - 6

Textbook of

# SOCIAL STUDIES

# సాంఘిక శాస్త్రం

# 6

Free Distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh

V1I6P4




**Semester (సెమిస్టర్) - 2**

सत्यमेव जयते

# CONSTITUTION OF INDIA

## Preamble

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC and to secure to all its citizens:

JUSTICE

Social, economic and political;

LIBERTY

of thought, expression, belief, faith and worship;

EQUALITY

of status and of opportunity; and to promote among them all

FRATERNITY

assuring the dignity of the individual and the unity and integrity of the Nation;

IN OUR CONSTITUENT ASSEMBLY

this twenty-sixth day of November, 1949, do

HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION

## భారత రాజ్యాంగం - పౌర విధులు

1. రాజ్యాంగమునకు బద్ధుడై వుండుట, దాని ఆదర్శాలను, సంస్థలను, జాతీయ పతాకమును,జాతీయ గీతమును గౌరవించుట;
2. జాతీయ స్వాతంత్ర్య పోరాటమునకు స్ఫూర్తినిచ్చిన ఉన్నతాదర్శములను మనస్సుయందు ఉంచుకొని వాటిని అనుసరించుట;
3. భారత సార్వభౌమత్వం, ఐక్యత, అఖండతను సమర్థించుట మరియు సంరక్షించుట.
4. దేశమును రక్షించుట మరియు కోరినపుడు జాతికి సేవ చేయుట;
5. భారత ప్రజల మధ్య మత, భాష, ప్రాంతీయ, వర్గ వైవిధ్యములను అధిగమించి, సామరస్యమును, సోదర భావమును పెంపొందించుట, స్త్రీల గౌరవం తగ్గించు ఆచారములను విడనాడుట;
6. మన ఉమ్మడి సంస్కృతినీ, సుసంపన్న సంప్రదాయాలను గౌరవించి రక్షించుట;
7. అడవులు, సరస్సులు, నదులు, అడవి జంతువులతో సహా ప్రాకృతిక పరిసరాలను కాపాడి అభివృద్ధి చేయుట మరియు సమస్త జీవుల యెడల కరుణార్ద్రత కలిగి వుండుట.
8. శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, జిజ్ఞాసను, సంస్కరణ తత్వాన్ని పెంపొందించుకొనటం;
9. ప్రజల ఆస్తిని సంరక్షించుట, హింసను విడనాడుట;
10. ప్రయత్నాలు, సాధనల ఉన్నతస్థాయిలను నిరంతరం అందుకొనునట్లుగా వైయక్తిక, సమిష్టి కార్య రంగాలన్నింటిలో శ్రేష్ఠత కోసం, కృషి చేయుట ప్రాథమిక కర్తవ్యమై వుండవలెను.
11. ఆరు నుండి పద్నాలుగు సంవత్సరముల వయస్సు కలిగిన బాలునికి లేదా బాలికకు తల్లి తండ్రి లేదా సంరక్షకునిగావున్న వ్యక్తి తనబిడ్డ లేదా సందర్భానుసారము తన సంరక్షితునికి విద్యార్జనకు అవకాశములు కల్పించవలెను.

(అధికరణం 51 A)

## విద్యాహక్కు చట్టం

6 నుండి 14 సంవత్సరముల పిల్లలందరికి ఉచిత నిర్బంద ఎలిమెంటరీ విద్యనందించడానికి ఉద్దేశించబడినవి. ఇది ఏప్రిల్ 1, 2010 నుండి అమల్లోకి వచ్చింది.

**చట్టంలోని ముఖ్యాంశాలు:**

- పిల్లలందరికి అందుబాటులో పాఠశాలలను ఏర్పాటుచేయాలి.
- పాఠశాలలకు మౌలిక వసతులను కల్పించాలి.
- పిల్లలందరిని వయస్సుకు తగిన తరగతిలో చేర్పించాలి.
- వయస్సుకు తగ్గ తరగతిలో చేర్చిన తర్వాత తోటి వారితో సమానంగా ఉండటానికి ప్రత్యేకశిక్షణ ఇప్పించాలి.
- ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు సాధారణ పిల్లలతోపాటు విద్యకొనసాగించడానికి తగువసతులు ఏర్పాట్లు చేయాలి.
- బడిలో చేర్చుకోడానికి ఎలాంటి పరీక్షలు నిర్వహించరాదు. ఎటువంటి రుసుము, చార్జీలు వసూలు చేయరాదు.
- బడిలో చేరిన పిల్లల పేరు తీసివేయడం, అదే తరగతిలో కొనసాగించడం చేయరాదు.
- పిల్లల్ని శారీరకంగా, మానసికంగా హింసించరాదు.
- వయస్సు నిర్ధారణ పత్రం, ఇతర ధృవీకరణ పత్రాలు లేవనే కారణం చేత పిల్లలకు బడిలో ప్రవేశాన్ని నిరాకరించరాదు.
- తగిన అర్హతలున్న వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించాలి.
- పిల్లలు నిర్దేశించిన సామర్థ్యాలు సాధించేలా బోధనాభ్యసనం, మూల్యాంకనం ఉండాలి.
- ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పిల్లలకు ఎలాంటి బోర్డు పరీక్షలు నిర్వహించరాదు.
- పద్నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికినీ, ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పాఠశాలలో పిల్లలు కొనసాగవచ్చును.
- బలహీన వర్గాలకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బృందాలకు చెందిన పిల్లలు ఏ విధమైన వివక్షతకు గురికాకుండా చూడాలి.
- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా, విద్యార్థులను భయం, ఆందోళనకు గురిచేయని రీతిలో వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పాఠ్యప్రణాళిక రూపొందించాలి.

# SOCIAL STUDIES

## Class - 6

## Textbook Development Committee


Sri. **S. Suresh Kumar** IAS
Commissioner of School Education & State Project Director,
Samagra Shiksha AP, Amaravati.

Smt. **Vetriselvi. K** IAS
Special Officer, English Medium Project, O/o CSE, AP, Amaravati.

Dr. **B. Pratap Reddy** MA., B.Ed., Ph.D.
Director - SCERT, AP, Amaravati.

Sri. **K. Ravindranath Reddy** MA., B.Ed.
Director - Government Textbook Press, AP, Amaravati.


## Editors


Dr. **V. Subramanyam** (Rtd.) Professor
Dept. of Anthropology, Andhra University, Visakhapatnam

Dr. **D. Pulla Rao** Professor
Dept. of Economics, Andhra University, Visakhapatnam

Dr. **K. Suryanarayana** Professor
Dept. of History & Archaeology, Andhra University, Visakhapatnam

Dr. **N. Chendrayudu** Asst. Professor
Dept. of Geography, S.V. University, Tirupati.

Dr. **R. Parthasaradhi** M.B.A., Ph.D.
Director I/C & Associate Professor and Head Sri Y.N. College, Narsapur.

Sri. **K. Dasapathi Rao** Rtd. Lecturer
IASE, SPSR Nellore Dt.

Sri. **K. Lakshmi Narayana** Principal
DIET, Dubacherla, West Godavari Dt.

Dr. **M. Sai Kiranmayi** M.A., M. Phil,Ph.D.
Head Training Department, S.G.E.C, Narsapur, W.G. Dist.

Dr. **V.V.S. Naidu** Prof. & HOD
Science and Humanities, S.G.E.C, Narsapur, W.G. Dist.



**Published by Samagra Shiksha, Government of Andhra Pradesh, Amaravati.**

© Government of Andhra Pradesh, Amaravati

*First Published 2020*
*New Impression - 2021, 2022, 2023*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh**

Printed in India
at the A.P. Govt. Textbook Press
Amaravati
Andhra Pradesh

## Co-ordinator


Dr. **T. V. S. Ramesh** Co-ordinator
Dept. of C&T, SCERT, AP.


## Authors


Sri. **Kunati Suresh** SA
ZPHS, Urandur, Chittoor Dist.

Sri. **K.S.V. Krishna Reddy**
GHM, ZPHS, Ganti, East Godavari Dist.

Smt. **Dr. D. Vani Prabha** SA
ZPHS, Gorripudi, East Godavari Dist.

Sri. **A.M. Srinivasa Rao** GHM KVVR
ZPHS, Ananthavaram, Prakasam Dist.

Sri. **CM. Rafiq Jan** SA
ZPHS, M. Chowtapalle, YSR Kadapa Dist.

Sri. **T. Venkataiah**
ZPHS, Pudi, Chittoor Dist.

Sri. **V. Rajaiah** SA
Govt. High School, Koilkuntla, Kurnool Dist.

Sri. **S. Nagamallikarjuna** SA
ZPPHS, Duvvuru, SPSR Nellore Dist.

Sri. **M. Venkateswaralu**
GHM, ZPGHS, Epurupalem, Prakasam Dist.

Sri. **K. Chiranjeevulu** SA
ZPHS, Muchivolu, Chittoor Dist.

Sri. **S. Rambabu** SA
ZPHS, Garudabilli, Vizianagaram Dist.

Smt. **M. Vasantha** SA
GGHS, Proddatur, YSR Kadapa Dist.

Smt. **S. Sairunnisa Begum** SA
ZPGHS, Kondapalli, Krishna Dist.

Sri. **P. Hari Kiran Kumar** SA
Assessment Cell, SCERT.

Smt. **T.S. Malleswari** Lecturer (P)
SIET, SCERT, Andhra Pradesh


## Illustrators


Sri. **M. Vara Prasad** Drawing Teacher
MNSMO High School, Repalle, Guntur Dist.

Sri. **P. Ramachandra Rao** MPPS, Jakeru, Vizianagaram Dist.

Sri **K. Srinivasa Rao** Drawing Teacher
ZPHS, Bondapalli (V & M), Vizianagaram Dist.


## DTP & Designing


**PVR Designers,** Arundalpet, Vijayawada.
**Star Media Services,** Hyderabad.

# Foreword

The Government of Andhra Pradesh has unleashed a new era in school education by introducing extensive curricular reforms from the academic year 2020-21. The Government has taken up curricular reforms intending to enhance the learning outcomes of the children with focus on building solid foundational learning and to build up an environment conducive for an effective teaching-learning process. To achieve this objective, special care has been taken in designing the textbooks to achieve global standards.

As a part of the curricular reform, in order to support the designing of textbooks with better pedagogical strategies, handbooks are given to teachers with elaborated lesson plans. Parental handbooks are prepared to impart awareness regarding the teaching-learning process to the parent community. QR codes are incorporated in the beginning of each lesson to enable learning outside the classroom.

Semester system is going to be implemented from this academic year for 1 to 6 classes. Social studies textbook has been developed in bilingual approach. There are twelve lessons in the textbook. These lessons are developed based on six themes i.e., Diversity on the earth, Production exchange and livelihood, Political systems and governance, social organisations and inequalities, religion and society, culture and communications. This book will help the students to study different aspects of our social life about diversity of land and people, how people get their livelihood, how people acquire for their common needs and manage them, why all people in our society are not equal, how people try to bring about equality, how people worship different Gods in different ways, and finally how they communicate with each other and build a culture which is shared by them.

We are grateful to Honourable Chief Minister Sri.Y.S. Jagan Mohan Reddy for being our source of inspiration to carry out this extensive reform in the education department. We extend our gratitude to Sri Botcha Satyanarayana, Honourable Minister of Education for striving towards qualitative education. Our special thanks to Sri. Budithi Rajsekhar, IAS, Special Chief Secretary, School Education, Sri. S. Suresh Kumar, IAS, Commissioner, School Education and State Project Director, Samagra Shiksha, Smt. Vetriselvi.K, IAS, Special Officer, English Medium Project for their constant motivation and guidance.

We convey our thanks to the textbook writers who studied curriculum from Chicago to Singapore and recommended best practices across the globe to reach global standards. Our heartfelt thanks to NCERT, SCERT of Kerala, Tamilnadu and Karnataka in designing the textbooks. We also thank our textbook writers, editors, artists and layout designers for their contribution in the development of this textbook. We invite constructive feedback from the teachers and parents in further refinement of the textbook.

**Dr. B. Pratap Reddy**
*Director*
*SCERT – Andhra Pradesh*

# ముందుమాట

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2020-21 విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యా ప్రణాళికలో విస్తృత సంస్కరణలను ప్రవేశపెట్టడం ద్వారా నవశకానికి నాంది పలికింది. పటిష్టమైన పునాది అక్షరాస్యతను నిర్మించేందుకు వీలుగా అభ్యసన ఫలితాలు పెంపొందించే నాణ్యమైన బోధనాభ్యసన విధానాన్ని ప్రభావవంతంగా అమలు చేయడానికి విద్యా ప్రణాళిక సంస్కరణలతో కూడిన పాఠ్య పుస్తకాలు రూపొందించారు.

విద్యా సంస్కరణలలో భాగంగా మునుపెన్నడూ లేని విధంగా పాఠ్యపుస్తకాల రూపకల్పనతోపాటు నాణ్యమైన బోధనావ్యూహాలు అమలు పరచేందుకు వీలుగా ఉపాధ్యాయుల కోసం పాఠ్యప్రణాళికలు, కరదీపికలు రూపొందించారు. బాలలు అభ్యాసం చేసేందుకు వీలుగా వర్క్‌బుక్‌లు రూపొందించారు. ఇవి బాలలు తరగతిగదిలో నేర్చుకున్న అంశాలను పునఃశ్చరణ చేసుకునేందుకు దోహదపడతాయి. పాఠశాలలో అమలవుతున్న నూతన బోధనాభ్యసన వ్యూహాలను అవగాహన చేసుకునేందుకు తల్లిదండ్రుల కోసం కూడా ఒక కరదీపిక రూపొందించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో మొదటి రెండు నెలల పాటు బాలలను పాఠశాలలో సంసిద్ధం చేసే కార్యక్రమాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుంది. ఇది బాలలు అభ్యసన వాతావరణానికి అలవాటుపడేలా చేస్తుంది.

ఈ విద్యా సంవత్సరం నుండి 1-6 తరగతులలో సెమిస్టరు విధానాన్ని ప్రవేశ పెడుతున్నాం. సాంఘికశాస్త్ర పాఠ్య పుస్తకాన్ని ద్విభాషా విధానంలో ముద్రిస్తున్నాం. ఈ పాఠ్యపుస్తకంలో 12 పాఠ్యాంశాలు ఉన్నాయి. ఈ పాఠ్యాంశాలు ఆరు ఇతివృత్తాల ఆధారంగా అభివృద్ధి చేయబడ్డాయి. అవి భూవైవిధ్యాలు, ఉత్పత్తి మార్పిడి - జీవనోపాధి, రాజకీయ వ్యవస్థ - పరిపాలన, స్థానిక సంస్థలు, అసమానతలు, మతము - సమాజము, సంస్కృతి - సమాచార వ్యవస్థ. ఈ పాఠ్యపుస్తకం విద్యార్థులకు భూమి, ప్రజల వైవిధ్యం, ప్రజలు తమ జీవనోపాధిని ఎలా పొందుతారు, వారి అవసరాలని ఏ విధంగా తీర్చుకుంటారు, సమాజంలోని అసమానతలను అధిగమించి ఎలా సమానత్వం సాధించాలి, వివిధ మతాలను ఎలా ఆచరిస్తారు, ఒకరితోఒకరు సమాచారాన్ని ఎలా పంచుకుంటారు, సంస్కృతిని ఎలా నిర్మిస్తారు అనే విషయాలను అధ్యయనం చేయుటకు సహాయపడుతుంది.

పాఠశాల విద్యా సంస్కరణలు చేపట్టేందుకు నిరంతరం స్ఫూర్తినిస్తూ ముందుకు నడిపించిన గౌరవనీయ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. గుణాత్మక విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న మాన్య మంత్రివర్యులు శ్రీ బొత్స సత్యనారాయణ గారికి నమస్కృతులు. తమ అమూల్యమైన సూచనలు, సలహాలతో పాఠ్యపుస్తక రూపకల్పనలో దిశానిర్దేశం చేసిన శ్రీ బుడితి రాజశేఖర్ IAS పాఠశాల విద్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారికి, శ్రీ ఎస్. సురేష్ కుమార్ IAS కమీషనర్, పాఠశాల విద్య మరియు స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష గారికి, ఆంగ్లమాధ్యమ ప్రత్యేక అధికారిణి శ్రీమతి కె. వెట్రిసెల్వి IAS గారికి ధన్యవాదాలు.

అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠ్యంశాలు రూపొందించేందుకు సింగపూర్ నుండి చికాగో వరకు విద్యా ప్రణాళికలను అధ్యయనం చేసిన పాఠ్యపుస్తక రచయితలకు ధన్యవాదాలు. తమ అమ్యూలమైన సలహాలిచ్చిన డా॥ మాయా గుణవర్ధన, కాన్‌బెర్రా యూనివర్సిటి, ఆస్ట్రేలియా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్తాన్, హరియాణా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల విద్యా పరిశోధన కేంద్రాలకు ధన్యవాదాలు. పాఠ్యపుస్తక రూపకల్పనలో విశేష కృషి చేసిన రచయితలు, సంపాదకులు, చిత్రకారులు, డి.టి.పి. లే-అవుట్ డిజైనింగ్ వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పాఠ్యపుస్తకంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుండి నిర్మాణాత్మక సూచనలు, సలహాలు స్వాగతిస్తున్నాం.

**డా. బి. ప్రతాప్ రెడ్డి**

సంచాలకులు

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ

# Our National Anthem | జాతీయ గీతం

Jana-gana-mana-adhinayaka jaya he
Bharata-bhagya-vidhata
Panjaba-Sindhu-Gujarata-Maratha
Dravida-Utkala-Banga
Vindhya-Himachala-Yamuna-Ganga
uchchala-jaladhi-taranga
Tava Subha name jage,
tave subha asisa mage,
gahe tava jaya-gatha.
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he, Jaya he, Jaya he,
jaya jaya jaya jaya he.

*- Rabindranath Tagore*

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

*– రవీంద్రనాథ్ ఠాగూర్*

# Pledge | ప్రతిజ్ఞ

India is my country. All Indians are my brothers and sisters.
I love my country and I am proud of its rich and varied heritage.
I shall always strive to be worthy of it.
I shall give my parents, teachers and all elders respect,
and treat everyone with courtesy. I shall be kind to animals.
To my country and my people, I pledge my devotion.
In their well-being and prosperity alone lies my happiness.

*- Pydimarri Venkata Subba Rao*

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

*– పైడిమర్రి వెంకట సుబ్బారావు*

# SOCIAL STUDIES

# సాంఘిక శాస్త్రం

## Class (తరగతి) - 6

## Semester (సెమిస్టర్) - 2


| Lesson No. పాఠం.సం. | Lesson Name పాఠం పేరు | Month నెల | Pages పేజీలు |
|---|---|---|---|
| 7. | Emergence of Kingdoms and Republics<br>సామ్రాజ్యాలు, గణతంత్రాలు ఆవిర్భావం | October<br>అక్టోబరు | 2-27 |
| 8. | Kingdoms and Empires<br>రాజ్యాలు మరియు సామ్రాజ్యాలు | November<br>నవంబరు | 28-51 |
| 9. | Government<br>ప్రభుత్వం | December<br>డిసెంబరు | 52-73 |
| 10. | Local Self Government<br>స్థానిక స్వపరిపాలన | December<br>డిసెంబరు | 74-95 |
| 11. | Indian Culture, Languages and Religions<br>భారతీయ సంస్కృతి, భాషలు మరియు మతాలు | January<br>జనవరి | 96-123 |
| 12. | Towards Equality<br>సమానత్వం వైపు | February<br>ఫిబ్రవరి | 124-147 |


W5V2U5

Teacher Corner

F3N2F3

Student Corner



CHAPTER 7

# Emergence of Kingdoms and Republics

## Learning Outcomes

**The students will be able to**

- know the factors responsible for the rise of Janapadas and Mahajanapadas.
- understand the evolution of Indian polity from Janapadas to kingdoms.
- understand social, political, economic and religious changes of this period.

Y8N5P8







# అధ్యాయం 7
# సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం

N9M7L5

## అభ్యసన ఫలితాలు

విద్యార్థులు...

- జనపదాలు, మహా జనపదాల ఆవిర్భావానికి ఏ అంశాలు దోహదం చేశాయో తెలుసుకుంటారు.
- జనపదాల నుండి రాజ్యాల వరకూ భారత రాజకీయ పరిణామాలను అవగాహన చేసుకుంటారు.
- ఆ కాలంలో సాంఘిక, రాజకీయ, ఆర్థిక, మతపరమైన మార్పులను అవగాహన చేసుకుంటారు.





Electing leaders or rulers by voting has become common in the present day. You heard about kings and emperors who ruled large kingdoms in India. How did they become rulers in the past? Let us find out how they came into being in early times. Let us discuss how Janapadas emerged into kingdoms in India.

### Let's Do

- Look at the physical map of India and identify the plains through which the rivers Ganga and Yamuna flow.
- Identify the modern cities of India like Delhi, Allahabad, Varanasi, Lucknow and Patna.
- Do you think this area will be similar to your villages? Give your reasons.

The rivers Ganga and Yamuna flow between the Himalayas and the hills of the Deccan plateau . It is called the Gangetic valley. As this plain receives very high rainfall, it is very fertile. These rivers bring silt from the Himalayas and flow throughout the year. Initially, the people of different tribes settled down to practice agriculture in convenient parts of the valley. Sakyas, Lichhavis, Mallas, Videhas etc., are of such tribes. These tribes were called '*jana*' in Sanskrit and the place where they settled was called *'Janapada'.*

People began to settle down along these rivers in large numbers some 2700 years ago. They cleared the forests with the help of iron tools and tilled the land to grow paddy and other crops. Large villages and towns developed in these parts and they were inhabited by many people – probably belonging to many different tribes.

The widespread use of iron in Gangetic plain created conditions for the formation of larger territorial units. Large groups of such villages and towns were called '*Mahajanapadas'* or *'big Janapadas'.* Most of the Mahajanapadas had a capital city and many of those were fortified.

### Think & Respond

- Find out the names of a few janas (tribes) who initially settled down in the Indo-Gangetic plain.
- What do you mean by Janapada? How is it different from Mahajanapadas?

ఓటింగ్ ద్వారా నాయకులను లేదా పాలకులను ఎన్నుకోవడం నేటి కాలంలో సర్వ సాధారణం.

భారతదేశంలో పెద్ద రాజ్యాలను పరిపాలించిన రాజులు మరియు చక్రవర్తుల గురించి మీరు విన్నారు. వారు గతంలో ఎలా పాలకులు అయ్యారు ? చరిత్రలో అవి ఎలా ఉనికిలోకి వచ్చాయో తెలుసుకుందాం. జనపదాలు రాజ్యాలుగా ఎలా పరిణామం చెందాయో చర్చిద్దాం.

## ఇవి చేద్దాం

- భారతదేశ పటంలో గంగా, యమునా నదులు ఏ మైదానాల గుండా ప్రవహిస్తున్నాయో గుర్తించండి.
- భారతదేశ పటంలో నవీన నగరాలైన ఢిల్లీ, అలహాబాద్, వారణాసి, లక్నో, పాట్నాలను గుర్తించండి.
- ఈ ప్రాంతం మీ గ్రామాలను పోలిఉందా ? కారణాలు తెల్పండి.

హిమాలయాలకు మరియు దక్కన్ పీఠభూమికి మధ్య గంగ, యమున నదులు ప్రవహిస్తున్నాయి. దీనిని గంగా నదీ లోయ అంటారు. ఈ మైదానంలో చాలా ఎక్కువ వర్షపాతం నమోదవుతుంది, ఇది అత్యంత సారవంతమైనది. హిమాలయాల నుండి ఒండ్రు మట్టిని తెచ్చే ఈ నదులు ఏడాది పొడవునా ప్రవహిస్తాయి. ప్రారంభంలో వివిధ తెగల ప్రజలు తమకు అనుకూలమైన ప్రాంతాల్లో వ్యవసాయం చేయుటకు ఈ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ఈ తెగలలో ముఖ్యమైనవి శాక్య, లిచ్ఛవీ, మల్ల, వైదేహి మొదలైన తెగలు. ఈ తెగలనే సంస్కృతంలో 'జన' అని, వారు స్థిరపడిన ప్రాంతాన్ని 'జనపదం' అని పిలుస్తారు.

ఈ నదుల వెంట ప్రజలు 2700 సంవత్సరాలలో పెద్ద సంఖ్యలో స్థిరపడటం ప్రారంభించారు. వారు ఇనుప ఉపకరణాల సహాయంతో అడవులను నరికి వేసి, భూమిని వ్యవసాయానికి అనుకూలంగా మార్చుకుని వరి మరియు ఇతర పంటలు పండించారు. అనేక పెద్ద గ్రామాలు మరియు పట్టణాలూ ఈ ప్రాంతాలలో అభివృద్ధి చెందాయి . బహుశా ఆ ప్రాంతాలలో వేర్వేరు తెగలకు చెందిన చాలా మంది వ్యక్తులు స్థిర నివాసం ఏర్పరచుకొని ఉండవచ్చు.

గంగా మైదానంలో ఇనుము యొక్క విస్తృతమైన ఉపయోగం పెద్ద ప్రాదేశిక ప్రాంతాలు ఏర్పడటానికి పరిస్థితులను సృష్టించింది. అటువంటి గ్రామాలు మరియు పట్టణాల యొక్క పెద్ద సమూహాలను 'మహాజనపదాలు' లేదా 'పెద్ద జనపదాలు' పిలిచేవారు. మహాజనపదాలలో చాలా వరకు రాజధాని నగరం కలిగి ఉండి రక్షణ పరంగా పటిష్టంగా ఉండేవి

## ఆలోచించండి-స్పందించండి

- గంగా సింధు మైదానంలో మొదట్లో స్థిరపడ్డ తెగల పేర్లను మీ ఉపాధ్యాయుల సహాయంతో తెలుసుకోండి.
- 'జనపదం' అంటే అర్థం ఏమిటి ? మహాజనపదాలకు, వీటికి గల తేడా ఏమిటి ?




## Do You Know

- Look at the map of India given above. It shows you the broad area of some Mahajanapadas. It also gives the name of the major cities associated with a Mahajanapada. You can also find out the name of the river which flows through that Mahajanapada.
- Make a list of the Mahajanapadas and the cities which were situated on the Ganges valley.




16 మహాజనపదాలు
(2500 సంవత్సరాల పూర్వం)
పటం 7.1

## ఇవి చేద్దాం

- పైన ఇచ్చిన భారతదేశ పటాన్ని చూడండి. కొన్ని మహాజనపదాలలోని విశాల ప్రాంతాలను గురించి, మహాజనపదానికి సంబంధించిన పెద్ద పట్టణం పేరును గురించి, దాని గుండా ప్రవహించే నదిని కూడా తెలుసుకోవచ్చు.

గంగ నదీ పరీవాహక ప్రాంతంలో గల మహాజనపదాలు మరియు పట్టణాలను ఒక పట్టికలో రాయండి.

## Let's Do

**The important Janapadas of those times are shown on the map.**

- **Look at the map and fill in the blanks.**

1. The ……………… Janapada was settled on both sides of river Yamuna.
2. The Panchala was settled on the both banks of the river…………………..
3. The ………………….. Janapada was situated on the western side of the Surasena.
4. The ………………… Janapada was on the extreme north.
5. The ………………….. Janapada was situated on the banks of the river Godavari.
6. The Gandhara was situated on the banks of the river ……………….

## Explore

- A famous religious epic tells us about many of these Janapadas. Find it out.

### How do we know about the Mahajanapadas?

We get to know much about those villages and towns from two kinds of sources – from archaeological excavations in different places and from the books composed during that period.

Archaeologists have excavated hundreds of sites in the Ganges Valley and have tried to know more about the lives of the people of those days. Some important archaeological sites at the time of Mahajanapadas are Hastinapura (Modern Delhi), Atranjikhera, Kausambi (Near Allahabad), Pataliputra.

The books during that period were mostly religious. Even though they are religious, they tell us a lot about the towns and villages and about the kings and rulers of those times. Some books were even written by people of distant countries like Greece. Some important books written during this period are Upanishads, Dharmasutras, Dighanikaya Majjhimanikaya, Herodotus History etc.

## Do You Know

- Upanishads were part of the Vedic books. Upanishads means 'coming and sitting near', and the books have dialogues between teachers and students. These books tried to answer questions like "Where have we come from?" or "Where will we go after death?"

## ఇవి చేద్దాం

■ పై పటంలో నాటి ముఖ్యమైన జనపదాలు చూపబడ్డాయి. పటాన్ని చూసి కింది ఖాళీలను పూరించండి.

1. యమునానదికి ఇరువైపులా విస్తరించిన జనపదం . . . . . . . . . . . . . . .
2. పాంచాల జనపదం . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . నదికి ఇరువైపులా విస్తరించి ఉంది.
3. సూరసేన జనపదానికి పశ్చిమ దిక్కున గల జనపదం . . . .
4. అన్ని జనపదాలకంటే ఉత్తరాన గల జనపదం . . . . . . . . . . . .
5. గోదావరి నదీ తీరాన నెలకొన్న జనపదం . . . . . . . . . . . . . . . . .
6. గాంధార జనపదం . . . . . . . . . . . . . . . . . . . . . . నదీ తీరాన నెలకొంది.

## ప్రయత్నించండి

■ ఒక ప్రసిద్ధి చెందిన ఇతిహాసంలో ఈ జనపదాల గురించి ప్రస్తావన ఉంది. దాని గురించి తెలుసుకోండి.

### మహాజనపదాల గురించి ఏవిధంగా తెలుసుకోగలం ?

ఇక్కడి గ్రామాలు, పట్టణాల గురించి రెండు రకాల ఆధారాల ద్వారా తెలుసుకోవచ్చు. ఒకటి ఇక్కడ జరిగిన పురావస్తు తవ్వకాల ద్వారా, మరొకటి ఆ కాలంలో రాసిన పుస్తకాల ద్వారా గంగా లోయలో వందలాది ప్రాంతాలలో పురాతత్వ శాస్త్రవేత్తలు తవ్వకాలు జరిపి ప్రజల జీవన విధానాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించారు. హస్తినాపుర (నేటి ఢిల్లీ), అత్రంజీఖేరా, కోశాంబి (అలహాబాద్ దగ్గర), పాటలీ పుత్ర మొదలైనవి ముఖ్యమైన పురాతత్వ అన్వేషణ జరిగిన ప్రాంతాలు.

ఈ కాలానికి చెందిన పుస్తకాలు చాలా వరకూ మత సంబంధమైనవి. అవి మత సంబంధమైనవి అయినప్పటికీ కూడా అవి నాటి పట్టణాలు, గ్రామాలు, పాలకులు మరియు రాజుల గురించి తెలియపరిచాయి. కొన్ని పుస్తకాలు సుదూర ప్రాంతాలయిన గ్రీకు వారిచే కూడా రాయబడ్డాయి. ఉపనిషత్తులు, ధర్మ సూత్రాలు, దిగానికాయ, మధ్యమనికాయ, హెరిడోటస్ చరిత్ర మొదలైనవి ఈ కాలంలో రాయబడిన కొన్ని ముఖ్య గ్రంథాలు.

## మీకు తెలుసా ?

■ వేదాలలో ఉపనిషత్తులు ఒక భాగం. ఉపనిషత్తులనగా అర్థం 'వచ్చి చేరువగా కూర్చోవడం.' ఇవి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య సంభాషణలు. "మనం ఎక్కడి నుండి వచ్చాము ? లేదా 'మరణం తరువాత మనం ఎక్కడకు వెళతాము?' వంటి ప్రశ్నలకు ఈ పుస్తకాలు సమాధానాలు ఇచ్చే ప్రయత్నం చేశాయి.

## Mahajanapadas

We learn from the books of those times that agriculture was managed by landowners called **Grihapatis or Gahapatis**, who usually worked along with their family members on the fields.

But they also employed '*dasas'* or slaves (who were probably captured in wars and sold to farmers) and workers '*bhartukas'* or who worked on their fields and homes in return for wages. Some wealthy grihaptis had more land and slaves to work for them.

Two major changes happened in agriculture. Use of iron ploughshare and plantation of paddy saplings improved agricultural productivity. Promotion of irrigation facilities also increased production.

### Think & Respond

- How is Paddy grown today?

What do you call the following people in your regional language –

- A person who weaves cloth or blankets (weaver) :
- Who keeps sheep (shepherd):
- Who makes things of iron (blacksmith):
- Who makes pots (potter):

Usually, the largest landowner became the headman of the village. He was the leader of the village. He was also used by the king to collect taxes from villagers. He also acted as the judge and sometimes as a policeman to maintain law and order in the village.This may have helped many headmen to increase their power and resources in the villages.

In most of the villages there were craft persons. Blacksmiths made tools neccessary for agriculture like plough shares, sickles, axes, arrows etc. Potters made pots for cooking and storing grains. Carpenters made carts, ploughs, furniture etc. Weavers wove cloth for the villagers.



Fig 7.1 Occupations during mahajanapada times

The potters made earthen pots. Some of these were grey in colour, others were red. One special type of pottery found at these sites is known as "Painted Grey Ware". Those grey pots contained designs, usually simple lines and geometric patterns.

ఆనాటి పుస్తకాలను చదివితే వ్యవసాయం చేసే భూ యజమానులను **గహపతి లేదా గృహపతి** అనే వారని తెలుస్తుంది. వారు కుటుంబ సభ్యులతో పాటు వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసేవారు. వారు 'దాసు' లను లేదా బానిస (యుద్ధాలలో బందీలై రైతులకు అమ్ముడయినవారు) లను కూడా పనికి ఉపయోగించేవారు. అంతే కాకుండా 'భర్తుకా' అనే పనివాళ్ళకు కూలి ఇచ్చి పొలంలో, ఇంటిలో పనిచేయించుకునేవారు. కొంత మంది ధనవంతులైన గహపతులకు ఎక్కువ భూమి, బానిసలు ఉండేవారు.

ఈ కాలంలో వ్యవసాయంలో రెండు ప్రధాన మార్పులు చోటుచేసుకున్నాయి. అవి ఇనుప నాగలి వినియోగం, వరి నారు పోసే పద్ధతి. దీనివలన వ్యవసాయ ఉత్పత్తి పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తి పెరగడానికి అభివృద్ధి చెందిన సాగునీటి సౌకర్యాలు కూడా కారణమయ్యాయి.

## ఆలోచించండి-స్పందించండి

- నేడు వరిని ఏవిధంగా సేద్యం చేస్తున్నారు ?

ఈ కింది వారిని మీ ప్రాంతీయ భాషలో ఏమని పిలుస్తారు ?

- బట్టలు మరియు దుప్పట్లు నేసే పనివారు (సాలివాడు)
- గొర్రెలను మేపేవారు (గొర్రెల కాపరి)
- ఇనుప వస్తువులను తయారు చేసేవారు (కమ్మరి)
- కుండలు తయారు చేసేవారు (కుమ్మరి)

సాధారణంగా అత్యధిక భూమి ఉన్న వ్యక్తి గ్రామ పెద్ద అవుతాడు. అతడే గ్రామానికి నాయకుడు. రాజు తరపున ఇతర గ్రామస్థుల నుండి పన్నులు వసూలు చేసేవాడు. అంతే కాక కొన్ని సమయాల్లో న్యాయమూర్తిగా, పోలీసు అధికారిగా వ్యవహరిస్తూ గ్రామంలో శాంతి భద్రతలను కాపాడేవాడు. గ్రామాలలో తమ అధికారాన్ని, వనరులను పెంచుకోవడానికి ఇది వారికి సహాయపడి ఉండవచ్చు.

చాలా గ్రామాలలో నైపుణ్యంగల వృత్తి పనివారు ఉండేవారు. కమ్మర్లు వ్యవసాయానికి పనికి వచ్చే పనిముట్లు (నాగలి కర్రలు, గొడ్డళ్ళు, బాణాలు మొదలైనవి)ను; వంటకు ఉపయోగపడే కుండలు, ధాన్యం నిలవ ఉంచే పాత్రలను కుమ్మరి; బండ్లు, నాగళ్ళు, ఇతర గృహ సామగ్రిని వడ్రంగులు; దుస్తులను నేతపనివారు తయారు చేసేవారు.

నాటి కుమ్మరులు మట్టి కుండలను తయారు చేశారు. వీటిలో కొన్ని బూడిద రంగులో, మరికొన్ని ఎరుపు రంగులో ఉన్నాయి. ఒక రకమైన ప్రత్యేకమైన కుండలు ఈ ప్రాంతంలో కనుగొనబడ్డాయి. వీటిని "పెయింటెడ్ గ్రేవేర్" అని పిలుస్తారు. ఆ బూడిద రంగు కుండలపై చిన్న చిన్న గీతలు, రేఖా గణిత నమూనాలు చిత్రించబడి ఉన్నాయి.



పటం7.1 మహాజనపదం కాలంలో వృత్తి కార్మికులు



Fig. 7.2 : Painted Grey Ware. Plates and bowls are the most common vessels made out of Painted Grey Ware. These are extremely fine to touch. These were found before the time of Mahajanpadas.

Probably the Grihapatis gave them grains in return for their products. Those products were necessary for agriculture, but the grihapatis may not have had the time or skill to make them. Agrarian surplus and increase in craft products resulted in the emergence of trading and exchange centres.

### Think & Respond

- Describe the relationship between Grihapatis and craftsmen of the village.

## Cities of Mahajanapadas

Look at the cities in the map 7.1. What kind of people do you think lived in those cities? Cities of those times, like today, were mainly inhabited by poor workers.

Some of them were slaves and servants while most of them were craftspersons who made goods for sale. What did they make? They made beautiful and fine pots which were in great demand in all the great towns. They have woven fine clothes which were bought by rich people of other mahajanapadas also. They made gold and silver jewellery. They made vessels and tools of bronze, copper and iron.

They made wooden carts and furniture. There were also innumerable other kinds of professionals like soldiers, accountants, masons, horse trainers, sweepers, water carriers, wood and ivory carvers. Of all the things made by craftsmen, only a few articles (like pots, bricks, iron and copper objects) have been excavated. We also know about them from books written in those times.

There were great traders who purchased the produce of the crafts person and grihapatis and sold them in distant lands at a huge profit. They also bought the special articles of those lands and sold them in their own Mahajanapadas. They took their merchandise in caravans with a large number of animals like oxen, donkeys and camels. They travelled day and night for weeks and months across rivers, plains, hills and deserts. They made so much profit that they could live in palaces with dozens of servants and slaves serving under them.



పటం 7.2 : పెయింటెడ్ గ్రేవేర్ : పెయింటెడ్ గ్రేవేర్‌లో ముఖ్యమైనవి పళ్లెములు, గిన్నెలు. స్పృశించడానికి చాలా మృదువుగా ఉన్న ఈ పాత్రలు మహాజన పదకాలం నాటివి.

ఉత్పత్తులకు బదులుగా గృహపతులు వృత్తి పనివారికి ధాన్యం ఇచ్చి ఉండవచ్చు. ఈ ఉత్పత్తులు వ్యవసాయానికి అత్యవసరం. వాటిని సొంతంగా తయారుచేసుకోవటానికి గృహపతులకు నైపుణ్యం, సమయం ఉండవు. వ్యవసాయంలో మిగులు మరియు నైపుణ్యంగల వృత్తి పనివారిచే చేయబడిన వస్తువులు వాణిజ్యానికి మరియు మార్పిడి కేంద్రాల ఆవిర్భావానికి దారితీశాయి.

## ఆలోచించండి-స్పందించండి

- నాటి గ్రామాలలో గృహపతులకు మరియు వృత్తి పనివారికి మధ్య గల సంబంధం గురించి వివరించండి.

### మహాజనపదాలలో నగరాలు

7.1 పటంలో నగరాలను పరిశీలించండి. అక్కడ ఎటువంటి ప్రజలు నివసిస్తారు ? పట్టణాలలో ఇప్పటివలే తమ జీవనానికి ఇతరుల కోసం కష్టపడి పని చేసే శ్రామిక పేదలు ఎక్కువగా ఉంటారు. వారిలో కొంతమంది బానిస సేవకులు, మిగతావారు వస్తువులు తయారు చేసి అమ్మే వృత్తి పనివారు. ఈ వృత్తి పనివారు ఏం తయారు చేసేవారు ? అన్ని ప్రముఖ నగరాలలో ఎంతో గిరాకీ ఉండే అందమైన కుండలను తయారు చేసేవారు. చక్కని వస్త్రాలను నేసి మహాజనపదాలలోని ధనవంతులకు అమ్మేవారు. వాళ్ళు బంగారం, వెండి ఆభరణాలను కూడా తయారు చేసేవారు. పురావస్తు తవ్వకాలలో వారు చేసిన ఇనుము, రాగి, ఇత్తడి వంటి లోహాలతో చేసిన పాత్రలు, పరికరాలు బయల్పడ్డాయి.

వారు చెక్కతో బళ్ళను, గృహోపకరణాలను తయారు చేసేవారు. సైనికులు, గణకులు, తాపీ పనివారు, గుర్రాల శిక్షకులు, ఊడ్చేవారు, నీటిని తెచ్చేవారు. చెక్కతోను, ఏనుగు దంతంతోను బొమ్మలు తయారుచేసే అనేకరకాల పనివాళ్ళు ఉండేవారు. వీళ్ళు తయారు చేసిన వస్తువులలో కొన్ని మాత్రమే తవ్వకాలలో బయటపడ్డాయి. పుస్తకాల ద్వారా వాళ్ళ గురించి మరింత తెలుసుకోవచ్చు.

వృత్తి పనివారు, గృహపతులు ఉత్పత్తి చేసిన వస్తువులను కొని వాటిని ఎక్కువ లాభానికి అమ్మే వ్యాపారస్థులు కూడా ఉండేవారు. అంతేకాక వివిధ దేశాలలో ప్రత్యేకంగా లభించే వస్తువులను తీసుకువచ్చి ఆయా జనపదాలలో అమ్మేవారు. వాళ్ళు వ్యాపార నిమిత్తం పరివారంతో పాటూ ఎద్దులు, గాడిదలు, ఒంటెలతో వారాలు, నెలలపాటు నదులు, మైదానాలు, కొండలు, మహా ఎడారుల్లో సైతం ప్రయాణించేవారు. వాళ్ళకు వచ్చిన అపార లాభాలతో పెద్ద భవంతులలో డజన్ల కొద్దీ సేవకులతో, బానిసలతో పని చేయించుకుంటూ విలాసవంతమైన జీవనం సాగించేవారు.

### Think & Respond

- The people of the towns would have needed grain, milk, meat etc. How do you think they got them if most town people were not doing any farming?

## Kings, Army and Taxes

Most of the Mahajanapadas were ruled by kings. The kings commanded and led their armies in battle. They took personal interest in the welfare of their people. Yagnas and animal sacrifices became very important during the period.

Those kings had an army of their own to ensure that people followed their orders and to make sure that no other king attacked their kingdom. They lived in capital cities and tried to build strong forts. All this required a lot of money. The soldiers and their families had to be provided for, the brickmakers who made lakhs of bricks had to be paid for and thousands of men and women who worked to construct these public buildings had to be paid wages.

### Think & Respond



Fig 7.3: The fort of Kaushambi city

- Have you ever seen a fort on TV or have you ever been there? Why were there big walls around the fort?
- What were they made of? How do you think the kings managed to get the wealth needed for all this?
- Why did the kings of Maha - janapadas need armies?

## ఆలోచించండి-స్పందించండి

- నగరాలలోని ప్రజలకు ధాన్యం, పాలు, మాంసం మొదలైనవి అవసరం. నగరంలో వ్యవసాయం లేకుండా అంతమంది ప్రజలు వాటిని ఎలా పొందగలిగేవారు ?

### రాజులు, సైన్యం, పన్నులు

చాలా మహాజనపదాలను రాజులు పరిపాలించేవారు. రాజులు తమ ఆజ్ఞలద్వారా యుద్ధాలలో సైన్యాలను నడిపేవారు. వారు ప్రజల సంక్షేమం పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకున్నారు. ఈ కాలంలో యజ్ఞాలు, జంతు బలులు చాలా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ప్రజలు రాజుల ఆజ్ఞలను పాటించేటట్లు చేయటానికి, ఇతర రాజులు వారి రాజ్యం పై దండెత్తకుండా ఉండటానికి నాటి రాజులకు సొంత సైన్యం ఉండేది. వారు రాజధాని నగరాలలో నివసిస్తూ చెక్క, రాళ్ళు, ఇటుకలు, మట్టితో చుట్టూ పటిష్టమైన కోట గోడలు నిర్మించేవారు. వీటికి చాలా ఖర్చు అయ్యేది. సైనికులకు, వారి కుటుంబాలకు ఆధారం చూపించాలి. ఇటుకలు చేసేవారికి, భవనాలు కట్టే వేల మంది స్త్రీ, పురుషులకు కూలీ ఇవ్వాలి.

## ఆలోచించండి-స్పందించండి



పటం *7.3:* కౌశాంబీ నగర కోట

- మీరు ఎప్పుడైనా టీవీలో కాని, ఆప్రాంతాన్ని సందర్శించి కానీ ఒక కోటను చూసారా
- కోట చుట్టూ అంత పెద్ద గోడలు ఎందుకు ఉంటాయి ? అవి వేటితో నిర్మింపబడి ఉంటాయి? వీటంతటికీ అవసరమైన ధనాన్ని రాజులు ఎలా పొందేవారు?
- మహాజనపదాలలో రాజులకు సైన్యం ఎందుకు అవసరం ?

The kings collected taxes from the people. They had officers who would collect taxes from the grihapatis, the craftsmen and traders. If anyone refused to pay taxes, they could be punished by the soldiers of the king. Officers and army were employees of the king. Therefore, they were bound to follow his orders and the king could ensure that his commands were obeyed by the common people. Many kings wanted to be more powerful and wealthy. They could do this in two ways: by increasing the taxes imposed on the people and by conquering neighbouring kingdoms. The kings began to collect regular taxes from the *grihapatis* who cultivated the land. The **grihapatis** had to divide their crops into six equal parts and give one part to the king. That was called **bhaga.**

Craftsmen also had to pay taxes, often by working free of charge for the king for one day every month. Herders of cattle and sheep too had to give the animal produce to the king in the form of tax. Traders were also made to pay taxes on the goods they sold and hunters and gatherers also had to give to the Raja what they got from the forest. In this way, the kings had a variety of goods with them which they obtained as taxes. During that period, the use of coins had just begun. Some of the taxes were probably in the form of coins.

### Think & Respond

- In which form the hunter gatherers paid taxes to their kings?




Fig 7.4 Coins of Mahajanapada times

### Think & Respond

- If everyone was forced to give away a part of their earnings as tax, how did it affect their lives?
- Why do you think they agreed to pay the taxes? Do you think they benefited in any way from the new arrangements?
- What is bhaga? Does the government of our times take the produce of farmers in a similar way?

రాజులు ప్రజల నుంచి పన్నులు వసూలు చేశారు. గృహపతులు, వృత్తి పనివారు మరియు వ్యాపారుల నుంచి పన్నులు వసూలు చేయడానికి అధికారులు ఉండేవారు. ఎవరైనా పన్ను చెల్లించడానికి నిరాకరిస్తే వారు రాజు సైనికులచే శిక్షింపబడే వారు. అధికారులు మరియు సైనికులు రాజోద్యోగులు. వారు రాజాజ్ఞకు బద్ధులై సామాన్య ప్రజానీకం అంతా రాజాజ్ఞను శిరసావహించేటట్టు చూసేవారు. సిరి సంపదలతో, గొప్పగా ఉండాలని చాలా మంది రాజులు కోరుకునేవారు. దీనికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది వారి రాజ్యంలో పన్నులు పెంచడం. రెండవది పొరుగు రాజ్యాలను జయించడం. వ్యవసాయం చేసే **గృహపతుల** నుంచి రాజులు పన్నులు వసూలు చేసేవారు. వారు తమ పంటను ఆరు భాగాలుగా చేసి ఒక భాగాన్ని రాజుకు ఇచ్చేవారు. దీనిని **'భాగ'** అని పిలిచేవారు.

ప్రతీనెల ఒకరోజు ఉచితంగా పని చేయడం ద్వారా వృత్తి పనివారు రాజుకు పన్నులు చెల్లించేవారు. పశువులు, గొర్రెల మందలు కాసేవారు జంతువులను లేదా జంతు ఉత్పత్తులను పన్నుగా రాజుకి చెల్లించేవారు. వ్యాపారస్థులు కూడా వాళ్ళు అమ్మిన వస్తువులపై పన్ను చెల్లించేవారు. వేటాడేవారు, సేకరణ చేసేవారు కూడా అటవీ ఉత్పత్తులైన తోళ్ళు, కలప వంటివి ఇచ్చేవారు. ఈ రకంగా రాజుకు పన్నుల రూపంలో వివిధ రకాల వస్తువులు లభించేవి. ఈ కాలంలోనే నాణేలను ఉపయోగించడం ప్రారంభమైంది. కొన్ని రకాల పన్నులు నాణేల రూపంలో చెల్లించేవారు.

### ఆలోచించండి-స్పందించండి

- వేటాడేవారు సేకరణ చేసేవారు రాజుకు ఏ రూపంలో పన్నులు చెల్లించేవారు ?




పటం 7.4 మహాజనపద కాలం నాటి నాణెములు

### ఆలోచించండి-స్పందించండి

- ప్రతి ఒక్కరూ తాము కష్టపడి సంపాదించినదానిలో కొంత చెల్లించాల్సి వస్తే అది వాళ్ళ జీవితాలపై ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తుంది ?
- వాళ్ళు పన్నులు చెల్లించటానికి ఎందుకు అంగీకరించి ఉంటారు. కొత్త ఏర్పాట్ల వల్ల వాళ్ళు ఏ రకంగా ప్రయోజనం పొందారు ?
- "భాగ" అంటే ఏమిటి ? రైతుల ఉత్పత్తి నుంచి ఇప్పటి ప్రభుత్వం కూడా ఇలా తీసుకుంటుందా ?

Historians feel that those kings would have persuaded the farmers to grow more crops and adopt better methods of cultivation and irrigation so that production would increase and they would get more taxes. Similarly, they may have encouraged the traders of their kingdoms to trade more in distant places.

The kings were also constantly waging wars against each other so that they could bring more territories under their rule. Those wars were probably fought by armies but they also harmed ordinary people by destroying crops and burning villages or looting them. Often, people of the defeated kingdoms were enslaved and sold off to grihapatis, traders and officials.



Fig 7.5 Scene of war from Sanchi Panel

## Think & Respond

- Why were the kings of Mahajanapadas keen to increase craft production and trade?
- How did the headmen of the villages benefit from the imposition of taxes by the kings?

### Gana

The term 'gana' means 'people of equal status'. 'Sangha' means 'assembly'. The gana - sanghas covered a small geographical area ruled by an elite group.

### Kingdom

A 'kingdom' means a territory ruled by a king or queen. In a kingdom (monarchy), a family, which rules for a long period becomes a dynasty. Usually these kingdoms adhered to orthodox Vedic traditions.

రైతులు మెరుగైన సాగునీటి వసతులను, మెరుగైన వ్యవసాయ విధానాలను అనుసరించి అధిక ఉత్పత్తి సాధించడానికి రాజులు ప్రోత్సహించేవారని చరిత్రకారుల అభిప్రాయం. తద్వారా రాజులకు పన్ను ఎక్కువ లభిస్తుంది. అదే విధంగా వ్యాపారస్థులను సుదూర ప్రాంతాల వారితో వ్యాపారం చేయమని ప్రోత్సహించి వారి నుంచి తమ తరఫున పన్నులు వసూలు చేయాలని గ్రామపెద్దని రాజులు కోరేవారు. గ్రామ పెద్ద అధికారం, సంపద పెరుగుదలకు ఇది సహాయపడింది.

రాజులు నిరంతరం రాజ్య విస్తరణకు యుద్ధాలు చేసేవారు. ఈ యుద్ధాలలో పాల్గొనే సైన్యానికి జీతాలు ఇచ్చేవారు. ఓడిన వాళ్ళ పంటలను నాశనం చేసేవారు. గ్రామ దహనాలకు, లూటీలకు పాల్పడేవారు. ఓడిపోయిన రాజ్యాల ప్రజలను బానిసలుగా చేసి గృహపతులకు, వ్యాపారులకు, అధికారులకు అమ్మేవారు.



పటం 7.5 సాంచీ ఫలకంపై గల యుద్ధ దృశ్యం

### ఆలోచించండి-స్పందించండి

- వృత్తి ఉత్పత్తులను, వ్యాపారాన్ని వృద్ధి చేయడానికి మహాజనపదాల రాజులు ఎందుకు ఆసక్తి చూపారు ?
- రాజులు విధించే పన్నుల వల్ల గ్రామ పెద్దలు ఏ విధంగా లాభపడేవారు ?

### గణ

'గణ' అనే పదానికి సమాన హోదా ఉన్న వారు అని అర్థం. 'సంఘ' అంటే 'శాసన సభ'. గణ – సంఘాలు ఒక ఉన్నత సమూహం పాలించే ఒక చిన్న భౌగోళిక ప్రాంతమే గణ రాజ్యం.

### రాజ్యం

"రాజ్యం" అంటే రాజు లేదా రాణి పాలించే భూభాగం. ఒక రాజ్యంలో (రాజరికం) ఒక కుటుంబం వంశ పారంపర్యంగా చాలా కాలం పాటు పాలిస్తే అది రాజవంశం అవుతుంది. సాధారణంగా ఈ రాజ్యాలు సనాతన వైదిక సంప్రదాయాలకు కట్టుబడి ఉంటాయి.

## Magadha - A powerful kingdom

Have you observed Magadha in the map 7.1. You may have noted that it spread on both sides of the River Ganga. The river made the land very fertile and the grihapatis could irrigate their lands easily. The river was also used for transporting goods and armies. Parts of the Magadha were forested. Elephants were captured from there and trained for fighting in the wars. Wood from the forests was used for building, palaces and chariots. In the southern parts of Magadha, there were iron ore deposits which could be used for making weapons etc. All this enabled Magadha to emerge as a very powerful kingdom. Bimbisara and his son Ajatasatru were early kings who built Magadha.

Mahapadma Nanda was another powerful ruler of Magadha. All these kings used their armies to conquer other kingdoms. During the time of Mahapadma Nanda, the kingdom extended from the northwestern part of India to Odisha. We should remember that not all Mahajanapadas were ruled by kings as in Magadha. In some areas, the kings relied upon the people and performed rituals and festivals for the welfare of the entire kingdom.



Fig 7.6 A king riding out of a town fort

## Vajji – a Gana

The Vajji Mahajanapada was to the North of Magadha and it had a Gana form of government. Gana was ruled by a group of rulers instead of a single ruler. Sometimes even a number of men ruled together and each of them was called a 'raja'. They performed rituals, met and took decisions on issues of common interest in assemblies through discussion and debate. However, women, slaves and wage earners could not participate in those assemblies. Buddha and Mahavira belonged to ganas and became famous teachers respected in all Mahajanapadas. Even though the kings tried to conquer the ganas, they remained active for more than 1500 years. At last the Ganas were conquered by the Gupta Kings, about whom you will read in the next lesson.



Fig 7.7 A gana assembly scene

### Think & Respond

- Write a couple of lines on each of the natural resources of Magadha and how it could have been used by the kings.
- Compare the gana form of government in Vajji with present day republic Who were not allowed to participate in the assembly of Vajji Mahajanapada?

## మగధ - ఒక శక్తిమంతమైన రాజ్యం

పటం 7.1 నందు మగధ రాజ్యాన్ని పరిశీలించండి. ఇది గంగానదికి ఇరువైపులా విస్తరించి ఉందని మీరు గమనించి ఉంటారు. నదులు భూములను సారవంతం చేస్తాయి. గృహపతులు తమ భూములను సులభంగా సాగు చేసుకొనేవారు. నదుల మీద సరకు రవాణా చేసేవారు. సైనికులను తరలించేవారు. మగధలోని కొంత ప్రాంతంలో అడవులున్నాయి. ఈ అడవుల నుంచి ఏనుగులను పట్టుకొని యుద్ధాలలో పోరాడటానికి వాటికి శిక్షణ ఇచ్చేవారు. అడవుల నుంచి లభించే కలపతో కోటలు, రాజభవనాలు, రథాలను నిర్మించటానికి ఉపయోగించేవారు. మగధ రాజ్యంలోని దక్షిణ ప్రాంతంలో ఇనుప ఖనిజ నిక్షేపాలు ఉండేవి. వాటిని ఉపయోగించి ఆయుధాలు తయారు చేసేవారు.

వీటన్నింటి కారణంగా మగధ రాజ్యం బలమైన రాజ్యంగా ఎదిగింది. మొదటి రాజైన బింబిసారుడు, అతని కుమారుడు అజాత శత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.

మహా పద్మనందుడు మరొక బలమైన రాజు. ఈ రాజులందరూ తమ సైన్యంతో ఇతర రాజ్యాలను జయించారు.

దాని ఫలితంగా మహాపద్మనందుని కాలంలో రాజ్యం వాయువ్యం నుండి ఒడిశా వరకు విస్తరించింది. మగధ మాదిరిగా అన్ని మహాజనపదాలు రాజుల పాలనలో లేవన్న సంగతి గుర్తుంచుకోవాలి. కొన్ని ప్రాంతాలలో కొంత మంది రాజులు సాధారణ ప్రజల మీద ఆధారపడి తమ రాజ్య సంక్షేమం కోసం సాంప్రదాయాలను పాటించేవారు, పండగలు నిర్వహించేవారు.



పటం 7.7 గణ సమావేశ దృశ్యం

## వజ్జి - ఒక గణ రాజ్యం

మగధ రాజ్యానికి ఉత్తరంగా గణతంత్ర ప్రభుత్వాన్ని కలిగిన వజ్జి మహాజనపదం ఉండేది. రాజ్యంలో ఒకే పరిపాలకుడు కాక, ఒక పరిపాలకుల బృందం ఉండేది. కొన్ని సందర్భాలలో వేలమంది కలిసి పాలన చేసేవారు. ప్రతి ఒక్కరూ తమను 'రాజు' అని పిలుచుకునేవారు. వాళ్ళు సంప్రదాయాలను పాటిస్తూ అందరూ సమావేశమై అందరికీ సంబంధించిన అంశాలపై, వాదోపవాదాల తరవాత నిర్ణయాలు తీసుకునేవారు. మహిళలకు, బానిసలకు, సేవకులకు ఈ సమావేశాలలో పాల్గొనే అవకాశం ఉండేది కాదు. బుద్ధుడు, మహావీరుడు గణాలకు చెందినవారు. ప్రఖ్యాత బోధకులయిన వీరిని అన్ని మహాజనపదాలూ గౌరవించేవి. ఈ గణ రాజ్యాలను జయించటానికి రాజులు ఎంతగా ప్రయత్నించినా 1500 సంవత్సరాల పాటు అవి మనగలిగాయి. చివరకు గుప్త రాజులు గణ రాజ్యాలను జయించారు. వీరి గురించి తరువాత పాఠంలో వివరంగా చదువుదాం.



పటం 7.6 రాజు కోట నుండి బయలుదేరుట

### ఆలోచించండి-స్పందించండి

- అక్కడ సహజ సంపదను ఉపయోగించి మగధ రాజులు బలమైన మగధ రాజ్యాన్ని ఎలా నిర్మించారు ?
- ప్రతి సహజవనరులను గురించి, వాటిని ఉపయోగించి మగధ రాజుల బలమైన మగధ రాజ్యాలు ఎలా నిర్మించారు.
- వజ్జి మహాజనపదంలోని గణతంత్ర ప్రభుత్వాన్ని (పాల్గొనే అవకాశం లేనివారిని) ప్రస్తుత గణతంత్ర రాజ్య అసెంబ్లీతో పోల్చండి.

## Do You Know

**Alexander**, the ruler of Macedonia Greece, wanted to become a world conqueror. Of course, he didn't conquer the world, but did conquer parts of Egypt and West Asia, and came to the Indian subcontinent, reaching up to the banks of the Beas. When he wanted to march further eastwards, his soldiers refused. They were scared, as they had heard that the rulers of India had vast armies of foot soldiers, chariots and elephants.



Fig 7.8 Alexander

## Emergence of new thoughts and religions

Being not satisfied with the existing social and religious systems in that society, new concepts on religion emerged in that period. Jainism which is codified by Mahavira and Buddhism founded by Siddhartha, belongs to that type. They were not satisfied with the Vedic rituals of that period and questioned the authority of the Vedas.

Besides those, there were other religions like Lokayata and Ajivaka that questioned the supremacy of Vedas. The details of Jainism and Buddhism will be discussed in the coming chapters.

## Do You Know

### Gandhara school of art

The Gandhara school of art developed in the region around Takshashila, under the influence of Greek art. Realistic, proportionate and delicate work in stone were some of the charcteristic features of that style. Many images of Gautama Buddha have been sculptured in this style.



*Buddha in Gandhara Art*



*Depictions of an ancient Indian warrior from Gandhara.*

Fig 7.9 Gandhara Art

## మీకు తెలుసా ?

**అలెగ్జాండర్,** మాసిడోనియా పాలకుడు (గ్రీస్), అతడు ప్రపంచ విజేతగా మారాలని కోరుకున్నాడు. కానీ, అతను ప్రపంచాన్ని జయించలేదు. కానీ అతడు ఈజిప్ట్ మరియు పశ్చిమ ఆసియా యొక్క భాగాలను జయించి భారత ద్వీపకల్పానికి చేరుకుని బియాస్ నదీ తీరం వరకూ వచ్చాడు. అతను మరింత తూర్పు వైపునకు వెళ్ళాలని భావించినా అతని సైనికులు నిరాకరించారు. వారు భయపడ్డారు. భారతదేశంలో పాలకులు పెద్ద సైన్యాలు, రథాలు మరియు ఏనుగులు కలిగి ఉన్నారని వారు వెనుతిరిగారు.



పటం 7.8 అలెగ్జాండర్

## నూతన ఆలోచనలు, మతాల ఆవిర్భావం

ఈ కాలంలో ఉన్న సామాజిక, మతపరమైన వ్యవస్థల పట్ల సంతృప్తి చెందక నూతన ఆలోచనలు, మతాలు ఆవిర్భవించాయి. ఈ విధంగా ఆవిర్భవించినవే మహావీరుడు ప్రవచించిన జైనమతం, సిద్ధార్థుడు స్థాపించిన బౌద్ధమతం. వారు వేదాచారాల పట్ల సంతృప్తి చెందక, వేదాల ఆధిక్యతను ప్రశ్నించారు.

ఇవేకాక ఆ కాలంలో లోకాయత మరియు అజీవక అనే ఇతర మతాలు కూడా వేదాల ఆధిక్యతను ప్రశ్నించాయి. రాబోయే పాఠ్యాంశాలలో జైనమతం, బౌద్ధమతం గురించి సవివరంగా చర్చిద్దాం.

## మీకు తెలుసా ?

### గాంధార శిల్పకళ

గాంధార శిల్పకళ తక్షశిల చుట్టూ ఉన్న ప్రాంతంలో అభివృద్ధి చేయబడింది. ఇది గ్రీకు కళతో ప్రభావితమైనది.

ఈ శిల్పం యొక్క ప్రత్యేక లక్షణాలు వాస్తవికత, సరైన కొలతలతో, సున్నితమైన పనితనం. చాలా గౌతమ బుద్ధుని చిత్రాలు ఈ శైలిలో చెక్కబడినవి.



గాంధార శిల్పకళలో బుద్ధుడు



గాంధార కళలో ప్రాచీన యుద్ధ సైనికుని చిత్రం

పటం 7.9 గంధార శిల్పకళ

## Glossary

| | | |
|---|---|---|
| Archaeology | : | the study of human activity through the recovery and analysis of material cultures |
| Gana | : | a group that has many members |
| Sangha | : | organization or association |
| Dighanikaya | : | a Buddhist scripture, the first of the five Nikaya in the Sutta Pitika |
| Majjhimanikaya | : | a Buddhist scripture, the second of the five Nikayas, in the Sutta Pitika |

## Improve Your Learning

1. What do you mean by Gana? How were they different from the kingdoms ruled by kings?
2. Why did the Rajas of Mahajanapadas build forts?
3. Can you point out the difference between the way villages are managed today and in the time of Mahajanapadas?
4. Find out how the crafts persons are taxed by the government today. Was it the same in the times of Mahajanapads?
5. Through what sources do you know about Mahajanapadas?
6. Write the agricultural practices that led to increase in agricultural production in the time of Mahajanapadas?
7. "The Mahajanapadas developed on the river banks." Do you agree or not? Justify your answer.
8. How do you appreciate the works of craftsmen in the times of the Mahajanapadas?
9. What were the taxes collected by the rulers of the Mahajanapadas?
10. How are present-day elections different from the ways in which rulers were chosen in Janapadas?
11. What is similar in the way crops were grown in the Mahajanapadas and how they are grown today?
12. How can you appreciate the role of natural resources in emergence of Magadha as powerful kingdom?
13. Locate the 16 Mahajanapadas and their capitals in the following India outline map.

## పదకోశం

**పురావస్తు శాస్త్రం** : పురావస్తు శాస్త్రం అంటే పూర్వీకుల జీవన విధానాలను గురించి శాస్త్రీయంగా విశ్లేషించే ఒక అధ్యయన శాస్త్రం.

**గణ రాజ్యం** : అనేక ప్రాంతాల పాలకులు, సభ్యులు ఉన్న ఒక రాజ్య వ్యవస్థ.

**సంఘం** : ఒక సంస్థ లేదా సంఘం.

**దిగానికాయ** : బౌద్ధ వాఙ్మయంలోని సుత్త పీఠికలో గల అయిదు నికాయలలో మొదటిది.

**మధ్యమనికాయ** : బౌద్ధ వాఙ్మయంలోని సుత్త పీఠికలో గల అయిదు నికాయలలో రెండవది.

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి.

1. గణ అంటే ఏమిటి ? రాజులు పాలించిన రాజ్యాలకు వీటికి తేడాలు ఏమిటి ?
2. మహా జనపదాలలో రాజులు కోటలు ఎందుకు నిర్మించారు ?
3. నాటి మహాజనపదాల కాలంలో గ్రామ నిర్వహణకు, నేటి గ్రామాల నిర్వహణకు మధ్య గల తేడాలను తెలపండి.
4. ప్రస్తుతం ప్రభుత్వం వృత్తి పనులవారిమీద ఏవిధంగా పన్నులు వేస్తుంది ? మహాజనపదాలలోని పన్నుల విధానం, ఇదీ ఒకటేనా ?
5. ఏ ఆధారాల సహాయంతో నీవు మహాజనపదాల గురించి తెలుసుకున్నావు ?
6. మహాజనపదాల కాలంలో వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలకు తోడ్పడిన వ్యవసాయ విధానాల గురించి రాయండి.
7. "మహాజనపదాలు పది తరాలలో అభివృద్ధి చెందాయి." ఈ వాఖ్యలతో నీవు ఏకీభవిస్తావా ? నీ జవాబును సమర్థించుము.
8. జనపదాల కాలంనాటి వృత్తి పనివారి పనితనాన్ని నీవెలా ప్రశంసిస్తావు ?
9. మహాజనపదాల కాలంలో పరిపాలకులచే వసూలు చేయబడిన పన్నులేవి ?
10. మహాజనపదాల కాలంలో పాలకుల ఎన్నిక, ప్రస్తుత రోజులలో ఎన్నికల విధానం కన్నా ఏవిధంగా భిన్నమైనది?
11. ప్రస్తుత కాలంలో పంటలు పండించే విధానాలు మహాజనపదాల కాలంలో విధానాలతో ఏవిధంగా సరిపోతాయి?
12. మగధ బలమైన రాజ్యంగా ఆవిర్భవించడానికి తోడ్పడిన సహజ వనరుల పాత్రను ప్రశంసించుము.
13. భారత దేశ అవుట్ లైన్ పటములో పదహారు మహాజనపదాలను, వాటి రాజధానులను గుర్తించుము.

14. Solve the puzzle with new terms you have learnt in this lesson. Take the support of your teacher.



**DOWN ↓**

1. The mahajanapada located on the extreme eastern side
2. This is the capital city of Avanti
3. Farmers used this metal to make ploughshares.
4. The Mahajanapada located on the banks of river Godavari
5. The slaves employed at Gahapatis
6. Kusinara is the capital of this kingdom
7. The capital city of Surasena

**CROSS →**

1. The powerful kingdom of Mahajanapadas
2. Other name for Varanasi
3. Kaushambi is the capital of this mahajanapada
4. Mahabharata tells us about the battle among the kings of this mahajanapada
5. 1/6$^{th}$ of farm produce collected as tax from farmers
6. These condemned caste system and the use of yagnas
7. Vajji has this type of government.

N5J7S2

## Project Work

- Collect the information about 16 Mahajanapadas, and the state, in which they were located. Prepare a table as given below. Refer India Political map given.

| S.No | Mahajanapada | Capital | Modern Location/State |
|---|---|---|---|
| 1 | Anga | Champa | West Bengal |

14. ఈ పాఠ్యాంశంలో నేర్చుకున్న కొత్త పదాలతో కింది పదబంధ ప్రహేళికను పూరించండి. మీ ఉపాధ్యాయుని సహాయం తీసుకోండి.



**అడ్డం :**

1. మహాజనపదాలలో శక్తి వంతమైన రాజ్యం.
2. వారణాసికి మరొక పేరు.
3. కౌశాంబి ఈ మహాజన పదానికి రాజధాని.
4. మహాభారతం ఈ మహాజనపదానికి చెందిన రాజుల మధ్య జరిగిన యుద్ధం గురించి తెలుపుతుంది.
5. రైతులు పంటదిగుబడిలో 1/6 వంతుగా చెల్లించే పన్ను
6. యజ్ఞాలు మరియు కుల వ్యవస్థని ఇవి ఖండిస్తున్నాయి.
7. 'వజ్జి'లో ఈ రకమైన ప్రభుత్వం ఉన్నది.

**నిలువు :**

1. తూర్పుదిక్కున చిట్టచివరి మహాజనపదం
2. అవంతి రాజధానీ నగరం
3. నాగళ్ళు తయారుచేయడానికి రైతులు ఉపయోగించిన లోహం.
4. గోదావరీ నదీ తీరంలో కల మహాజనపదం
5. గహపతులు నియమించుకున్న బానిసలు
6. కుశివార ఈ రాజ్యానికి రాజధాని
7. సూరసేన కి రాజధాని

L2E3X2

## ప్రాజెక్టు పని

■ పదహారు మహాజనపదాలకు సంబంధించిన సమాచారం సేకరించండి. భారతదేశ రాజకీయ పటం సహాయంతో అవి ప్రస్తుతం ఏ యే రాష్ట్రాల పరిధిలో ఉన్నవో గుర్తించండి. ఆ వివరాలతో ఈ కింది పట్టికను నింపండి.

| వ.సం | మహా జనపద | రాజధాని | ప్రస్తుత ప్రదేశం / రాష్ట్రం |
|---|---|---|---|
| 1 | అంగ | చంప | పశ్చిమ బంగ |

CHAPTER 8

# Kingdoms and Empires

## Learning Outcomes

**The students will be able to**

- learn about the Mauryan dynasty and Ashoka, damma.
- know about important kings of Gupta dynasty and their important contributions in different fields.
- learn about some important contemporary kingdoms of South India and their architecture.

K8H2Z9



**Kingdoms and Empires**

- Mauryan Dynasty (322-187 B.C.E )
- Gupta Dynasty (319-543 C.E )
- South Indian Dynasties
  - Satavahanas
  - Ikshvakus
  - Pallavas
  - Chalukyas

We have learnt about sixteen great kingdoms in the previous chapter. They fought for supremacy. Magadha became powerful among sixteen great kingdoms.

A territory ruled by king was called Kingdom. Larger Kingdoms were called empires. In this chapter, we will learn some great empires and kingdoms in our country in the ancient period.

ఆధ్యాయము

# 8

# రాజ్యాలు మరియు సామ్రాజ్యాలు

L4H6B8

## అభ్యసన ఫలితాలు

విద్యార్థులు...

- మౌర్య వంశస్థాపన మరియు అశోకధర్మం గురించి తెలుసుకుంటారు.
- గుప్తవంశంలోని ముఖ్యమైన రాజుల గురించి, వారి కాలంలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతి గురించి తెలుసుకుంటారు.
- దక్షిణ భారతదేశంలోని సమకాలీన రాజ్యాల గురించి మరియు వారు వాస్తుశిల్పకళా రంగానికి చేసిన సేవ గురించి తెలుసుకుంటారు.



**రాజ్యాలు - సామ్రాజ్యాలు**

- మౌర్యవంశం (322-187 B.C.E )
- గుప్త వంశం (319-543 C.E )
- దక్షిణ భారతదేశ రాజవంశాలు
  - శాతవాహనులు
  - ఇక్ష్వాకులు
  - పల్లవులు
  - చాళుక్యులు

గత అధ్యాయంలో మనం షోడశ మహాజనపదాల గురించి తెలుసుకున్నాం. షోడశ మహా జనపదాలు తమలో తామే ఆధిపత్యం కొరకు యుద్ధాలు చేసుకొనేవారు. అందులో మగధ శక్తిమంతమైన రాజ్యంగా ఆవిర్భవించింది.

ఒక రాజుచే పరిపాలించబడే భూభాగాన్ని రాజ్యం అంటారు. సువిశాలమైన రాజ్యాలను సామ్రాజ్యాలు అంటారు. ప్రస్తుత అధ్యాయంలో ప్రాచీన కాలంలో భారతదేశంలో ఉన్న కొన్ని గొప్ప రాజ్యాలు, సామ్రాజ్యాల గురించి తెలుసుకుందాం.

## Mauryan dynasty

Maurya Chandragupta became the king of Magadha with the help of Koutilya. They dethroned Mahapadmananda of Nanda dynasty and established the Mauryan empire. The Mauryans had a strong and powerful army. They conquered larger part of North India. They ruled from Pataliputra.

### Do You Know

- Megasthenes was a Greek ambassador. He was in the court of Chandragupta Maurya. He wrote a book named 'Indica' which is a source to know about the Mauryan administration.
- Kautilya (Vishnugupta) was also known as Chanakya. He was the Prime Minister of Chandragupta Maurya. 'Arthasasthra' was his famous book.

### Think & Respond

- Do you think Chandragupta could have established the Mauryan empire without Chanakya?

## Ashoka - Battle of Kalinga

After Chandragupta Maurya, Bindusara became the ruler of Magadha. Later, his son Ashoka became the king of Mauryan dynasty.

Ashoka wanted to establish a large kingdom. He fought many wars to expand his kingdom. Among them, Kalinga war was an important one. Kalinga was an independent state. It was located on the east coast of India. His grandfather made an unsuccessful attempt to conquer Kalinga.

He waged a war against Kalinga. His war against Kalinga turned into a bloody one. He conquered the kingdom of Kalinga. Emperor Ashoka walked through the bloody battle field of Kalinga. He saw a huge number of dead and wounded. Though he won the war, he felt very unhappy and decided not to wage any war hereafter. He realised that victory through Dhamma is a real victory and he devoted the rest of his life to non-violence. He became the follower of Buddhism which preaches non-violence.

### Think & Respond

- Why did Ashoka want to win Kalinga?
- Why was Ashoka not happy after Kalinga war?

## మౌర్యులు

మౌర్య చంద్రగుప్తుడు కౌటిల్యుని సహాయంతో మగధరాజ్యానికి రాజు కాగలిగినాడు. వారివురు కలిసి మగధ రాజ్యాన్ని పరిపాలిస్తున్న నందవంశపు రాజైన మహాపద్మనందుని సింహాసనం నుంచి తొలగించి, మౌర్యసామ్రాజ్యాన్ని స్థాపించారు. మౌర్యులకు శక్తిమంతమైన సైన్యము కలదు. ఉత్తర భారతదేశంలోని చాలి ప్రాంతాలను వీరు ఆక్రమించుకున్నారు. వారు పాటలీపుత్ర అనే నగరం నుండి పరిపాలన చేశారు.

### మీకు తెలుసా ?

- మెగస్తనీస్ ఒక గ్రీకు రాయబారి. అతను చంద్రగుప్త మౌర్యుని కొలువులో ఉండేవాడు. అతను 'ఇండికా' అనే గ్రంథాన్ని రచించాడు. ఇది మౌర్యుల కాలపరిస్థితులు, వారి పరిపాలన గురించి తెలుసుకోవడానికి ఒక ఆధార గ్రంథం.
- కౌటిల్యుడిని 'విష్ణుగుప్తుడు' మరియు 'చాణక్యుడు' అని కూడా పిలుస్తారు. అతను చంద్రగుప్త మౌర్యుని ప్రధానమంత్రి.'అర్థశాస్త్రము' అతను రచించిన ప్రముఖ గ్రంథం.

### ఆలోచించండి-స్పందించండి

- చాణక్యుని సహాయం లేకుండా చంద్రగుప్తుడు మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించగలిగి ఉండేవాడని నీవు నమ్ముతున్నావా?

## అశోకుడు - కళింగ యుద్ధం

చంద్రగుప్త మౌర్యుని తర్వాత మగధకు బిందుసారుడు రాజైనాడు. బిందుసారుని తర్వాత విశాలమైన మగధ రాజ్యానికి అశోకుడు రాజైనాడు.

అశోకుడు మరింత విశాలమైన రాజ్యాన్ని స్థాపించాలని సంకల్పించాడు. అందుకోసం చాలాయుద్ధాలు చేశాడు. అందులో కళింగయుద్ధము ప్రముఖమైనది. కళింగ రాజ్యం భారతదేశానికి తూర్పుతీరంలో గల స్వతంత్రమైన విశాలమైన రాజ్యం. మౌర్యవంశానికి చెందిన చంద్రగుప్త మౌర్యుడు కళింగ రాజ్యాన్ని జయించడానికి ప్రయత్నించి విఫలమవుతాడు.

అశోకుడు కళింగ రాజ్యంపై యుద్ధం ప్రకటిస్తాడు. ఈ కళింగయుద్ధం అత్యంత భయంకరమైనది మరియు రక్తసిక్తమైనది. అశోకచక్రవర్తి కళింగ యుద్ధభూమిలోకి స్వయంగా నడచివెళ్ళాడు. అనేకమంది గాయపడిన మరియు చనిపోయిన సైనికులను స్వయంగా చూస్తాడు. యుద్ధంలో గెలిచినప్పటికీ అశోకచక్రవర్తి ఏమాత్రం సంతోషంగా లేడు. భవిష్యత్తులో అతని జీవితకాలంలో ఎలాంటి యుద్ధాలు చేయకూడదని గట్టిగా నిర్ణయించుకుంటాడు. ధర్మాన్ని వ్యాప్తి చేయడమే నిజమైన విజయముగా భావిస్తాడు. తన శేష జీవితంలో అహింసకు ప్రాధాన్యత ఇస్తాడు. అహింసను ప్రబోధించే బౌద్ధమతం పట్ల ఆకర్షితుడవుతాడు.

### ఆలోచించండి-స్పందించండి

- అశోకుడు కళింగరాజ్యాన్ని ఎందుకు ఆక్రమించాలనుకున్నాడు?
- కళింగ యుద్ధంలో విజయం తర్వాత అశోకుడు ఎందుకు సంతోషంగా లేడు?




## Let's Do

- Identify the kingdom of Kalinga in the present map of India with the help of your teacher.
- What is the present name of Kalinga?




పటం 8.1
అశోకుని సామ్రాజ్యం
(2250 సంవత్సరాల పూర్వం)

### ఇవి చేద్దాం

- ప్రస్తుత భారతదేశపటంలో అప్పటి కళింగ రాజ్య ప్రాంతాన్ని మీ ఉపాధ్యాయుని సహాయంతో గుర్తించుము.
- కళింగ రాజ్యాన్ని ప్రస్తుత భారతదేశంలో ఏ పేరుతో పిలుస్తారు?

## Ashoka's inscription on Kalinga war

Ashoka's inscriptions on Kalinga war was found on the rock edict no.13. Observe the given information in the inscription. The meaning of the inscription is given for understanding.



Fig. 8.1 Ashoka's inscription in Prakrit script

Whenever an independent land is conquered, lakhs of people die, and many are taken prisoners. That is why I am sad. I believe that winning people through damma is much better than conquering them through force. I am inscribing this message for the future, so that my son and grandson should not think about war. Instead, they should try to think about the ways to spread damma." (Damma is the Prakrit word for dharma).

Ashoka got many other inscriptions carved at different places of his empire. The main aim of his inscriptions is to convey his message of Damma. He appointed special officers to read his inscriptons to the illiterates.

### Think & Respond

- Ashoka's inscriptions were understood by illiterates also. How do you think it was possible?
- By what way do the messages of the government reach the people today?

**The main principles of Damma include:**

1. Be kind towards animals.
2. Be obedient to father and mother.
3. Be kind towards the poor.
4. Respect the elders.
5. Never criticise other religions.
6. Work for the welfare of mankind.



Fig. 8.2 Ashoka's Dharma chakra

### Let's Do

- Prepare a time line chart of the Mauryan Dynasty.
- Discuss the character of emperor Ashoka in the classroom.

### అశోకుని శిలా శాసనం – కళింగ యుద్ధ ప్రస్తావన

13వ నంబరు రాతి శాసనంలో అశోకుడు కళింగయుద్ధం గురించి ప్రస్తావించడం జరిగింది. దిగువ శిలా శాసనాన్ని పరిశీలించండి. ప్రాకృత లిపిలో అక్షరాలతో చెక్కబడిన శిలాశాసనం యొక్క అర్థము తెలుగులో ఈ కింది విధంగా భావించవచ్చును.



చిత్రం 8.1 ప్రాకృతి లిపిలో ఉన్న అశోకుని శిలాశాసనం

ఒక స్వతంత్ర రాజ్యాన్ని జయించినప్పుడు లక్షలమంది చనిపోతారు మరియు అంతకంటే ఎక్కువ సంఖ్యలో సైనికులు బందీలుగా దొరుకుతారు. అందువలనే నేను విచారంగా ఉన్నాను. బలంతో కన్నా ధర్మం ద్వారా ప్రజలను గెలుచుకొనుటే ఉత్తమమైనదని నేను విశ్వసిస్తున్నాను. నేను ఈ శాంతి సందేశాన్ని భవిష్యత్ తరాల కొరకు లిఖిస్తున్నాను. దీనివలన నా వారసులు ఎవ్వరూ కూడా యుద్ధం గురించి ఆలోచించరు. దానికి బదులుగా వారు ధర్మాన్ని వ్యాప్తి చేయడం గురించే ఆలోచిస్తారు. (ధర్మము అనే పదాన్ని ప్రాకృత భాషలో 'దమ్మము' అని పిలుస్తారు.)

అశోకుడు ఇలాంటి చాలా శిలాశాసనాలను తన రాజ్యంలోని వివిధ ప్రాంతాలలో చెక్కించాడు. ధర్మాన్ని ప్రజలకు తెలియజేయడమే ఈ శిలాశాసనాల ముఖ్య ఉద్దేశం. అశోకుడు శిలాశాసనాలపై చెక్కబడి ఉన్న ధర్మ సూత్రాలను నిరక్షరాస్యులకు తెలియజెప్పేందుకు ప్రత్యేక అధికారులను నియమించాడు.

### ఆలోచించండి-స్పందించండి

- అశోకుని శిలాశాసనాలు నిరక్షరాస్యులు కూడా అర్థం చేసుకోగలుగుతున్నారు. ఇది ఎలా సాధ్యమని నీవు అనుకుంటున్నావు?
- ప్రస్తుత రోజులలో ప్రభుత్వం యొక్క సందేశం ప్రజలకు ఎలా చేరుతున్నది?

**అశోకధర్మం యొక్క ప్రధాన సూత్రాలు :**

1. జంతువులపట్ల దయ కలిగి ఉండాలి.
2. తల్లిదండ్రులపట్ల విధేయత కలిగి ఉండాలి.
3. పేదల పట్ల సానుభూతి కలిగి ఉండాలి.
4. పెద్దలను గౌరవించవలెను.
5. ఇతర మతాలను విమర్శించరాదు.
6. మానవజాతి సంక్షేమానికి కృషి చేయాలి.



చిత్రం 8.2 అశోకుని కాలంనాటి ధర్మచక్రం

### ఇవి చేద్దాం

- మౌర్య చక్రవర్తుల కాలక్రమ చార్టును తయారుచేయండి.
- అశోక చక్రవర్తి యొక్క వ్యక్తిత్వాన్ని తరగతిగదిలో చర్చించుము.

The Government of India honoured the emperor Ashoka even after many hundreds of years. The lion Capital of Ashoka's pillar at Sarnath has been chosen as our National Emblem.

## Do You Know

The National Emblem is a symbol of authority of a Nation. This was officially adopted as our National Emblem on 26th January, 1950. In the Emblem, three lions are visible. The fourth lion is hidden from view. The four lions represent four qualities of power, courage, confidence and pride.

The wheel appears in relief in the centre of an abacus with the following. An elephant on the east, a bull on the west, a horse on the south and a lion on the north. The elephant represents strength, the bull represents hard work, the horse represents loyalty speed and energy and the lion represents bravery. 'Satyameva Jayathe' (Truth alone triumphs) is inscribed below the abacus. This is an extract from Mundaka Upanishad.




*Fig. 8.3 Lion capital*

## Think & Respond

- Discuss the importance of our National Symbols in the class room.

## What did Ashoka do for his people

Ashoka learnt from a Buddhist monk that water and food are sacred. So, he provided them to all people. Trees were planted on both sides of the roads to provide shade and fruit for hungry people. Wells were dug to provide water for the people.

People enjoyed the facility of good roads. Roads connected the people of different cultures in his empire. Trade and transportation became easier. Political unity was achieved in the vast empire. Hospitals were setup to provide medical care for people and animals.

The successors of Ashoka were weak and inefficient. This was the cause for down fall of the Mauryan empire.

## Think & Respond

- Do you think there was a relation between trade and transport ? If so justify your answer.

భారతప్రభుత్వం అనేక వందల సంవత్సరాల తర్వాత కూడా అశోక చక్రవర్తిని గుర్తించి గౌరవిస్తున్నది. సారనాథ్‌లోని అశోకుని శిలాస్తంభంలోని నాలుగు సింహాలగుర్తును భారతప్రభుత్వం అధికార జాతీయ చిహ్నంగా స్వీకరించింది.

### మీకు తెలుసా ?

జాతీయ చిహ్నం అనేది ఒక దేశం యొక్క అధికారిక చిహ్నం. ఇది ఒక దేశం యొక్క సార్వభౌమాధికారాన్ని తెలియజేస్తుంది. 1950 జనవరి 26నుంచి దీనిని అధికారికంగా జాతీయచిహ్నంగా గుర్తించారు. ఇందులో మూడు సింహాలుపైకి కనబడతాయి. నాల్గవసింహం మాత్రం అదృశ్యంగా దాగి ఉంటుంది. మూడు సింహాలు అధికారం, ధైర్యము మరియు ఆత్మవిశ్వాసం అనే మూడు లక్షణాలకు ప్రతీకలు నాల్గవసింహం భారతజాతి యొక్క గౌరవానికి ప్రతీక. ఎబాకస్‌కు మధ్యలో చక్రం ఉంటుంది. అందులో కుడివైపున ఎద్దు మరియు ఎడమవైపున గెంతుతూ ఉన్న గుర్రం ఉంటుంది. ఎద్దు కష్టపడే మనస్తత్వాన్ని తెలియజేస్తుంది. అశ్వము వేగాన్ని మరియు శక్తిని తెలియజేస్తుంది. ఎబాకస్‌కు దిగువవైపున 'సత్యం జయిస్తుంది'. అని లిఖించబడి ఉంటుంది. ఇది మండూకోపనిషత్ నుంచి గ్రహించబడింది.



పటం 8.3 నాలుగు సింహాల గుర్తు

### ఆలోచించండి-స్పందించండి

- జాతీయ చిహ్నం యొక్క ప్రాధాన్యతను తరగతి గదిలో చర్చించుము.

### అశోకుడు ప్రజల కొరకు ఏమి చేసినాడు?

నీరు, ఆహారం పవిత్రమైనవని అశోకుడు ఒక బౌద్ధ సన్యాసి ద్వారా తెలుసుకున్నాడు. తన ప్రజలందరికీ అందాలని సంకల్పించుకున్నాడు. అనంతరం అశోకుడు రోడ్డుకు రెండువైపులా చెట్లు నాటించాడు. చెట్లు రోడ్లపై ప్రయాణించేవారికి నీడను ఇవ్వడంతోపాటు ఆకలితో ఉన్నవారికి పండ్లను ఇవ్వడం ద్వారా ఆకలిని తీర్చేవి. ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు బావులు తవ్వించాడు.

అశోకుని కాలంలో ప్రజలకు మంచి రవాణా సౌకర్యాలు కలవు. రహదారులు తన సువిశాల సామ్రాజ్యంలోని వేర్వేరు సంస్కృతులు గల ప్రజలను కలిపాయి. రవాణా మరియు వాణిజ్య సౌకర్యాలు సులభతరమయ్యాయి. విశాలమైన భారతదేశంలో రాజకీయ ఐక్యత సాధ్యమైంది. మనుషులు, జంతువులకు కూడా వైద్య సంరక్షణ కొరకు వైద్యశాలలు ఏర్పాటు చేయబడినవి.

అశోకుని వారసులు బలహీనులు మరియు అసమర్థులు అందువలన అశోకుని తర్వాత మౌర్య సామ్రాజ్యం పతనమైనది.

### ఆలోచించండి-స్పందించండి

- రవాణా మరియు వాణిజ్యాల మధ్య సంబంధం ఉందని మీరు భావిస్తున్నారా? నీ సమాధానాన్ని సమర్థింపుము.

## Gupta's Empire

Several small kingdoms fought with one another after the fall of the Mauryan Empire in North India. India had no strong ruler for 500 years until the Gupta dynasty took control of north India. The earlier famous ruler of Gupta dynasty was Chandragupta-I. He ruled from Pataliputra which was also the capital of the previous Mauryan Empire.






### Let's Do

- Write any four important cities of the Gupta empire as shown in the map.

## గుప్త సామ్రాజ్యం

ఉత్తర భారతదేశంలో మౌర్యసామ్రాజ్యం పతనమైన తర్వాత చిన్న చిన్న రాజ్యాలు ఏర్పడ్డాయి. అవి తమలో తాము ఆధిపత్యం కోసం యుద్ధాలు చేసుకోవడం ప్రారంభించాయి. భారతదేశం మొత్తాన్ని ఏకం చేసి పరిపాలించే రాజే లేకపోయాడు. సుమారు అయిదు వందల సంవత్సరాలు ఇదే పరిస్థితి కొనసాగింది. గుప్తవంశ రాజులు ఆ లోటును భర్తీచేశారు. గుప్త వంశ రాజులలో మొదటి చంద్ర గుప్తుడు ప్రసిద్ధి చెందాడు. మౌర్యుల రాజధాని పాటలీపుత్రం నుంచే గుప్తులు కూడా పరిపాలించారు.

**పటము 8.2 గుప్త సామ్రాజ్యం**






### ఇవి చేద్దాం

■ పై భారతదేశ పటంలో గుప్త సామ్రాజ్యంలోని నాలుగు ముఖ్యమైన నగరాల పేర్లను రాయుము.

After Chandragupta-I, his son Samudragupta became the ruler. The Gupta empire in North India was expanded in his regime. He was a great conqueror and remained undefeated. The next important ruler was Chandragupta II. He defeated the Saka kings of the western India.

### Do You Know

Nine important kingdoms of the North India were defeated by him and they were made part of his kingdom. He defeated 12 rulers of the south. They were allowed to rule after they surrendered. It is stated that he conquered upto Kanchi in Tamilnadu.

### Think & Respond

- Do you think Samudra Gupta was a great conqueror? Support your answer.

The Gupta period was famous for great books and development in literature, mathematics, medicine and astronomy. They are widely used in the modern world too. There were nine great scholars in the court of Chandragupta-II. They were called 'Navaratnas'. The famous poet 'Kalidasa' was stated as one among them.

| NAVARATNAS (Nine Jewels) | | | |
|---|---|---|---|
| Amar Simha | - lexicographer | Vittalabhatta | - magician |
| Dhanvanthari | - physician | Kahapanaka | - astrologer |
| Harisena | - sanskrit poet | Shanku | - architect |
| Kalidasa | - a poet and play wright in sanskrit | Varahamihira | - astronomer |
| | | Vararuchi | - mathematician and linguist |

The Gupta period was famous for marvellous rock cut caves. Some of the paintings and sculptures of Ajantha and Ellora caves are the finest examples of that period.

### Inventions in mathematics

Aryabhatta was a well known astronomer and mathematician. He was known to have used algebra. Indian mathematicians developed the idea of zero and the symbol to represent it. They created the symbols for the numbers 1- 9. They also invented algorithms. Computer programmers today often use algorithms. Brahmagupta was another mathematician and astronomer. He calculated solar year.



Fig 8.4 Aryabhatta

### Do You Know

- The first Indian satellite was named after Aryabhatta. It was launched in the year 1975. It was designed and developed indigenously.



Fig 8.5 Aryabhatta (satellite)

మొదటి చంద్ర గుప్తుని తర్వాత సముద్రగుప్తుడు రాజైనాడు. ఇతని కాలంలో సామ్రాజ్యము ఉత్తర భారతదేశం అంతటా విస్తరించినది. సముద్రగుప్తుడు అపజయమే ఎరుగనటువంటి గొప్ప విజేత. ఇతని తర్వాత రెండవ చంద్రగుప్తుడు పరిపాలకుడయ్యాడు. పశ్చిమ భారతదేశంలోని శకరాజులను కూడా ఇతను జయించగలిగినాడు.

### మీకు తెలుసా ?

■ సముద్రగుప్తుడు ఉత్తర భారతదేశంలోని తొమ్మిదిమంది ప్రముఖ రాజులను ఓడించి వారి రాజ్యాలను తమ రాజ్యంలో కలుపుకున్నాడు. దక్షిణాదిన 12 మంది రాజులను ఓడించి తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. తమిళనాడులోని కంచి వరకు తన జైత్రయాత్రను కొనసాగించాడు.

### ఆలోచించండి-స్పందించండి

■ సముద్రగుప్తుడు గొప్ప విజేత అని నీవు భావిస్తున్నావా? సమాధానాన్ని సమర్థింపుము.

గుప్తుల కాలంలో సారస్వతం, గణితం, వైద్య శాస్త్రం మరియు ఖగోళశాస్త్రాలలో అనేక గొప్ప గ్రంథాలు రాయబడినవి. అనేక కొత్త విషయాలు ఆవిష్కరించబడినవి. అందులో చెప్పబడిన జ్ఞానాన్ని ప్రపంచంలో ప్రస్తుతం ఆధునిక పరిజ్ఞానం పేరుతో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. రెండవ చంద్రగుప్తుని కొలువులో తొమ్మిది మంది గొప్ప పండితులు కలరు. వీరినే 'నవరత్నాలు' అంటారు. నవరత్నాలలో కాళిదాసు ప్రసిద్ధ కవి.

| NAVARATNAS (నవరత్నాలు) | | | |
|---|---|---|---|
| కాళిదాసు | - సంస్కృత కవి రచయిత. | క్షేపకుడు | - జ్యోతిష్యశాస్త్రవేత్త |
| అమరసింహుడు | - నిఘంటుకర్త | ఘటకర్షకుడు | - సంస్కృత కవి, రచయిత, కవి |
| శంకు | - భవన నిర్మాణ ఇంజనీరు | భేతాళబట్టు | - మంత్రశాస్త్ర కోవిదుడు |
| ధన్వంతరి | - ఫిజీషియన్, ఆయుర్వేద వైద్యుడు | వరరుచీ | - గణిత శాస్త్రవేత్త మరియు భాషా కోవిదుడు |
| | | వరాహమిహురుడు | - ఖగోళశాస్త్రవేత్త |

అద్భుతమైన రాతి గుహలకు గుప్తుల కాలం ప్రసిద్ధి. వారి కాలంలో పెయింటింగ్‌లకు, వాస్తుశిల్ప కళా నైపుణ్యానికి అజంతా, ఎల్లోరా గుహలు గొప్ప ఉదాహరణలు.

### గణితశాస్త్రంలో ఆవిష్కరణలు

ఆర్యభట్టు ప్రముఖ ఖగోళశాస్త్రవేత్త, గణితశాస్త్రవేత్త. బీజగణితాన్ని వీరి కాలంలో ఉపయోగించారు. భారతీయ శాస్త్రవేత్తలు 'సున్న' భావనను అభివృద్ధి చేశారు, 'సున్న' కు గుర్తును కూడా తయారుచేశారు. 1–9 సంఖ్యలకు గుర్తులను గుప్తుల కాలంలోనే కనుగొన్నారు. వీరు కనుగొన్న 'అల్గారిథమ్స్'ను నేడు కంప్యూటర్ ప్రోగ్రామ్స్‌లో ఉపయోగిస్తున్నారు. బ్రహ్మగుప్తుడు గుప్తుల కాలంలో ప్రముఖ ఖగోళశాస్త్రవేత్త మరియు గణితశాస్త్రవేత్త. ఇతను సౌరసంవత్సరాన్ని దాదాపు కచ్చితంగా లెక్కించగల్గినాడు.



పటం 8.4. ఆర్యభట్ట

### మీకు తెలుసా ?

■ భారతదేశంలో మొట్ట మొదటి ఉపగ్రహం పేరు ఆర్యభట్ట. 1975లో దీనిని అంతరిక్షంలోకి ప్రయోగించారు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేయబడింది.



పటం 8.5 ఆర్యభట్ట (ఉపగ్రహం)

## Medicine


Fig 8.6 Charaka

Charaka and Sushrata were great persons who have good medical knowledge during Gupta period. Sushruta was the first Indian doctor who carried out plastic surgery to the damaged noses. Doctors of the Gupta period could set broken bones and perform operations. Indian doctors used herbs in treating illnesses. They believed that it was important to remove the root cause of the disease rather than disease itself. Charaka composed 'Charaka Samhitha'. This was the basic text for Ayurvedic medicine. He was a renowned physician of that period.

## Discoveries in Astronomy

The Indian scientists of the Gupta period made important contributions in astronomy and science. They noticed the movements of the planets and the stars. They understood that the Earth was round and it revolved round the Sun. They said that eclipses occur when the moon comes between the Sun and the Earth. They also seemed to have understood gravity.

The Indian scientists discovered all the above things without any lab experiments in ancient period.These discoveries are proven to be right by the modern scientist after many experiments.

The scientists of Gupta period were experts of metallurgy. They made steel and iron tools and weapons. They minted sophisticated gold coins.

India witnessed great inventions and discoveries in science, astronomy, mathematics and literature during this period. So, the Gupta period is called 'Golden Age' in Indian history. The great period of the Gupta's empire came to an end with the invasions of the Hunas.


Fig 8.7 Gold coin of Gupta period

### Let's Do

- Collect the pictures of the coins of the Mauryas and the Satavahana empires. Paste them in your scrapbook.

## వైద్యశాస్త్రం



పటం 8.6 చరకుడు

చరకుడు మరియు సుశ్రుతుడు గుప్తుల కాలంలో గొప్ప వైద్య పరిజ్ఞానం గల నిపుణులు. గాయపడిన ముక్కులకు ప్లాస్టిక్ సర్జరీ చేసిన మొట్టమొదటి భారతీయ శస్త్రచికిత్స నిపుణుడు సుశ్రుతుడు. గుప్తుల కాలంలోని వైద్యులు విరిగిపోయిన ఎముకలను సరిచేసి ఆపరేషన్‌లు కూడా చేసేవారు. ఔషధంతో కూడిన మొక్కలను వ్యాధులను నయం చేయడంలో ఉపయోగించేవారు. వ్యాధి కంటే వ్యాధికి గల మూల కారణాన్ని నిర్మూలించాలని వైద్యులు భావించేవారు. చరకుడు "చరకసంహిత" అను గ్రంధాన్ని రచించినారు. ఇది ఆయుర్వేదిక వైద్యానికి సంబంధించి ప్రాథమిక గ్రంధం. ఆ కాలముతో ప్రఖ్యాత వైధ్యునిగా చరకుడు పేరు గాంచినారు.

## ఖగోళశాస్త్రంలో అన్వేషణలు

ఖగోళశాస్త్రం మరియు శాస్త్ర విజ్ఞానాలలో భారతీయ శాస్త్రవేత్తలు అనేక విషయాలు కనుగొన్నారు. నక్షత్రాలు మరియు గ్రహాల కదలికలను గమనించారు. భూమి గుండ్రంగా ఉంటుందని మరియు సూర్యుని చుట్టూ తిరుగు తుందని తెలుసుకున్నారు. భూమికి సూర్యునికీ మధ్య చంద్రుడు అడ్డు వచ్చినపుడు గ్రహణాలు ఏర్పడతాయని వారు భావించేవారు. గురుత్వాకర్షణ శక్తి గురించి కూడా వీరికి తెలుసు.

భారతీయ శాస్త్రవేత్తలు ఎలాంటి ప్రయోగశాలలు మరియు ప్రయోగాలు లేకుండానే పై విషయాలన్నియు కనుగొన్నారు. పై విషయాలన్నింటికి కేవలం ఊహించుట ద్వారానే చెప్పగలిగారు. ఆధునిక శాస్త్రవేత్తల పరిశోధనలు ద్వారా పై విషయాలన్నీ ఖచ్చితమైనవని నిరూపించబడినవి.

గుప్తుల కాలంలో శాస్త్రవేత్తలు లోహశాస్త్ర పరిజ్ఞానంలో నిపుణులు. ఇనుము మరియు ఉక్కుతో ఆయుధాలు తయారు చేసేవారు. ఆధునిక బంగారు నాణేలను పోలి ఉండే వాటిని కూడా వీరి కాలంలో ముద్రించుట జరిగినది.

శాస్త్ర విజ్ఞానం, జ్యోతిష్యశాస్త్రం, గణితం మరియు సాహిత్య రంగాలలో గుప్తుల కాలంలో అనేక కొత్త విషయాలు కనుగొనుట జరిగినది. అందువలన గుప్తులకాలాన్ని భారతదేశ చరిత్రలో స్వర్ణయుగం అంటారు. హూణుల దండయాత్రల వలన భారతదేశంలో గుప్త సామ్రాజ్యం అంతరించింది.



పటం 8.7 గుప్తుల కాలంనాటి నాణెం

### ఇవి చేద్దాం

- మౌర్యుల కాలంలోని మరియు శాతవాహన కాలంలోని నాణేల బొమ్మలను సేకరించి సాంఘికశాస్త్ర స్క్రాప్ పుస్తకంలో అంటించుము.

## Satavahanas

Soon after the fall of the Mauryan empire, many headmen of clans in the Deccan area emerged as small kings. The Satavahanas were one among them. They managed to build a large kingdom extending from the river Narmada to the Krishna-Godavari belt. They ruled from Dhanyakataka, near Amaravathi, in Guntur district. It is located on the banks of the river Krishna.

### Do You Know

- The important Satavahana kings were Gauthamiputra Satakarni, Vasishthiputra Pulumavi and Yagnasri Satakarni. They ruled for 300 years.

Gauthamiputra Satakarni was the greatest ruler of the dynasty. He defeated the Sakas, the Yavanas and the Pahlavas. He conquered the land between the three seas and he got the title of 'Trisamudradheeswara.'

The ship coins of Satavahanas reveal that Andhras had a great skill in sea trade and naval power. They had good command over seas and good trade relations with Rome.

Hinduism was adopted by Satavahanas. They also encouraged Buddhism. Nagarjuna Konda and Amaravathi were well known centres of Buddhism. The Buddhist scholar Acharya Nagarjuna is said to have lived in their period.



Fig 8.8 Acharya Nagarjuna

### Think & Respond

- Shall we say Gauthamiputhra Satakarni the greatest ruler of the Satavahanas ? If so ,why?




Fig 8.9 Vijayapuri

## Ikshvakus

After the end of the Satavahanas, Ikshavakus established their kingdom with capital at Vijayapuri. It was located near Nagarjunakonda on the banks of the river Krishna.

## శాతవాహనులు

మౌర్య సామ్రాజ్యం పతనమైన తరువాత దక్కన్ ప్రాంతంలో అనేక తెగల పెద్దలు ఆ ప్రాంతాన్ని చిన్నచిన్న రాజ్యాలుగా విభజించుకొని పరిపాలన ప్రారంభించారు. అలా ఏర్పడిన రాజులలో శాతవాహనులు ఒకరు. శాతవాహనులు నర్మదా నది నుంచి కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతం వరకు పెద్ద రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోగలిగారు. గుంటూరు జిల్లాలోని అమరావతి సమీపంలోని 'ధాన్యకటకం' నుండి పరిపాలించారు. అది కృష్ణానదీ తీరంలో కలదు.

### మీకు తెలుసా ?

- శాతవాహన రాజులలో ముఖ్యమైన రాజులు గౌతమీపుత్ర శాతకర్ణి, వాశిష్ఠ పుత్ర పులోమాని మరియు యజ్ఞశ్రీ శాతకర్ణి. శాతవాహనులు 300 సంవత్సరాలు పరిపాలించారు.

గౌతమీపుత్ర శాతకర్ణి శాతవాహన రాజులందరిలో గొప్పవాడు. అతను శకులను, యవ్వనులను, పహ్లవులను ఓడించాడు. దక్షిణ భారతదేశంలో మూడు సముద్రాల మధ్య ప్రాంతాన్ని జయించాడు. అందువలన అతనికి 'త్రిసముద్రాధీశ్వర' అనే బిరుదు వచ్చింది.

శాతవాహన కాలంలో ఉన్న ఓడ నాణేలు ప్రసిద్ధి చెందినవి. అవి సముద్ర వ్యాపారంలో ఆంధ్రుల యొక్క నైపుణ్యాన్ని మరియు నౌకాదళ శక్తిని తెలియజేస్తాయి. అంతర్జాతీయ వ్యాపారంపై శాతవాహనులు మంచి పట్టును కలిగి ఉన్నారు. రోమ్ దేశాలతో వీరికి మంచి వ్యాపార సంబంధాలు కలవు.

శాతవాహనులు హిందూమతాన్ని అనుసరించారు. బౌద్ధమతాన్ని కూడా ప్రోత్సహించారు. నాగార్జునకొండ మరియు అమరావతి శాతవాహన కాలం నాటి ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాలు. ప్రముఖ బౌద్ధ వేదాంతి ఆచార్య నాగార్జునుడు వీరి కాలంలో నివసించి ఉన్నాడని చెప్పబడుతున్నది.

### ఆలోచించండి-స్పందించండి

- శాతవాహనులలో గౌతమీపుత్ర శాతకర్ణి గొప్పవాడని ఎట్లు చెప్పగలవు? అలా అయితే ఎందువలన?



పటం 8.8 ఆచార్య నాగార్జునుడు




*బొమ్మ 8.9 విజయపురి*

## ఇక్ష్వాకులు

శాతవాహనుల తర్వాత విజయపురి ప్రధాన కేంద్రంగా ఇక్ష్వాకులు రాజ్యాన్ని స్థాపించారు. కృష్ణానది ఒడ్డున నాగార్జునకొండకు సమీపంలో విజయపురి కలదు.

People of many clans lived in those days.The Ikshvakus tried to strengthen their kingdom by marriages with the people of other clans. They also claimed to be descendants of Lord Rama of the Ramayana. The women of Ikshvaku made large donations to Nagarjunakonda.

### Think & Respond

- Ikshvakus were able to bring all other clans together. Do you agree or disagree? If so, what were the ways they used?

## Pallava Dynasty

They ruled their kingdom between 300 C.E and 900 C.E. from Kanchipuram of Tamilnadu. They started their rule from the Krishna river valley. They further spread to Southern Andhra Pradesh and North Tamilnadu.

The Pallavas made a rich contribution to the architecture in south India. It shows a shift from rock cut temples to stone built temples. Mahendravarman-I was an early famous ruler of the Pallava dynasty. He was a great patron of art and architecture. He introduced a new style of Dravidian architecture which was known as Mahendra style.

The influence of cave style was seen in this architecture. Narasimhavarman-I was the next important king of the Pallavas. He was the son of Mahendravarman-I and was known as 'Mamalla'. He had converted the port of Mahabalipuram as a beautiful city of art and architecture. The style of architecture developed by him was known as 'Mamalla' style of architecture. The five rathas were built in Mahabalipuram. They are popularly known as 'Pancha Pandava Rathas'. Each ratha has been carved out of a single rock. So, they are called monolithic.

## Examples of Pallava architecture



Fig 8.10 Mahendra style of architecture



Fig 8.11 Rock cut temple monolithic architecture (Pancha Pandava Rathas)



Fig 8.12 Stone built temple Rajasimha style of architecture

అనేక తెగల వారు వీరి కాలంలో నివసించారు. ఇతర తెగల వారితో వివాహ సంబంధాలు ఏర్పాటు చేసుకొనుట ద్వారా ఇక్ష్వాకులు శక్తివంతులైనారు. రామాయణంలోని శ్రీరాముని వారసులుగా చెప్పుకుంటారు. ఇక్ష్వాక స్త్రీలు నాగార్జునకొండకు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారు.

### ఆలోచించండి-స్పందించండి

- ఇక్ష్వాకులు అన్ని తెగల వారిని ఏకం చేయగలిగారు. నీవు దీనిని అంగీకరిస్తావా లేదా విభేదిస్తావా? అవును అయితే వారు ఏయే పద్ధతులను ఉపయోగించారు?

## పల్లవుల రాజవంశం

పల్లవులు క్రీ.పూ. 300 నుండి 900 సంవత్సరాల మధ్య దక్షిణ భారతదేశాన్ని పరిపాలించారు. తమిళనాడులో కాంచీపురం వీరి రాజధాని. కృష్ణానదీ లోయ ప్రాంతాల్లో తమ పరిపాలన ప్రారంభించారు. పల్లవులు తమ అధికారాన్ని దక్షిణ ఆంధ్రప్రదేశ్ మరియు ఉత్తర తమిళనాడు వరకు విస్తరించారు.

దక్షిణ భారతదేశంలోని వాస్తు శిల్పకళా నైపుణ్యానికి పల్లవ రాజులు ఎంతో సేవ చేశారు. వారి కాలంలో వాస్తుశిల్పకళ రాతిని తొలిచి నిర్మించే ఆలయాల నుంచి రాతితో నిర్మించే ఆలయాల స్థాయికి మారినది. తొలి పల్లవ రాజులలో మొదటి మహేంద్రవర్మ ప్రసిద్ధి చెందిన రాజు. అతడు గొప్ప వాస్తుశిల్పకళాభిమాని అతను ప్రవేశ పెట్టిన నూతన ద్రవిడ వాస్తుశిల్పకళను 'మహేంద్రుని రీతి' శిల్పకళ అంటారు. గుహాలయాల యొక్క ప్రభావం శిల్పకళపై ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

మొదటి నరసింహవర్మ తదుపరి ముఖ్యమైన పల్లవ రాజు. ఇతను మహేంద్రవర్మ యొక్క కుమారుడు. ఇతనిని 'మహామల్లుడు' అని కూడా పిలుస్తారు. మహాబలిపురం రేవు పట్టణాన్ని ఇతను మంచి వాస్తుశిల్పకళా నైపుణ్యంతో అందంగా నిర్మించాడు. ఇతని కాలంలో అభివృద్ధి చేయబడిన వాస్తుశిల్పకళ 'మహామల్లుని వాస్తుశిల్పకళారీతి'గా ప్రసిద్ధి చెందినది. మహాబలిపురంలో అయిదు రథాలు నిర్మించారు. ఇవి పంచపాండవ రథాలుగా పేరొందాడు. ఒక్కో రథాన్ని ఒక్కో పెద్ద బండరాయిని తొలిచి నిర్మించారు. కావున వీటిని 'ఏకశిలా రథాలు' అంటారు.

### పల్లవుల శిల్పకళారీతికి ఉదాహరణలు



బొమ్మ 8.10 మహేంద్రుని వాస్తుశిల్పకళారీతి



బొమ్మ 8 .11 రాతిని తొలిచి నిర్మించిన ఆలయాలు ఏక శిలా నిర్మాణాలు (పంచ పాండవరథాలు)



బొమ్మ 8 .12 రాతితో నిర్మించిన ఆలయాలు రాజసింహున్ని వాస్తుశిల్పకళారీతి

Narsimhavarman-II was another Pallava king who concentrated on temple building activities. He was also known as Rajasimha. A new style of architecture was developed during his period. Temples were built by using soft sand rocks. It was known as Rajasimha style. The famous Kailasnath temple at Kanchipuram is the best example for Rajasimha style.

### Let's Do

- Collect the pictures of local temple and write a note on it's architecture

## Chalukya Dynasty

They ruled large parts of southern and central India between 600 CE and 1200 CE. Pulakesi I, one of the first Kings of Chalukya, ruled from Badami in Karnataka. Another well known King was Pulakesi-II. He defeated the emperor Harshavardhana in a battle near the river Narmada. This defeat of Harshavardhana by Pulakesi - II was mentioned in Aihole inscription located in Bagalkot District of Karnataka. The Aihole inscription was composed by Ravi Keerthi who was the court poet of Pulakesi - II.

They made a rich contribution to art and architecture. A new style of architecture developed by Chalukyas was known as Vesara and it is a combination of South Indian (Dravida) and North Indian (Nagara) building styles.

Pulakesin II also defeated the Pallava king Mahendravarman - I and crossed the Cauvery river. He made friendship with the Cholas, the Cheras and the Pandyas. We will learn more about them in the next classes.

### Do You Know

Pattadakal is a small village in Bagalkot of Karnataka. Ten temples were built in the village. Out of them, four were built in northern style (Nagara). The rest six were built in southern (Dravidan) style. Virupaksha temple and Sangameshwara temple in Dravidian style. Papanatha temple was in Nagara style.



Fig 8.13 Sangameshvara temple at Pattadakal

### Project Work

I. Collect the pictures of some rock-cut temples of Mahabalipuram and paste it in your scrap book.

రెండవ నరసింహ వర్మ దేవాలయాలు నిర్మించుటపై ప్రత్యేకశ్రద్ధ కనపరిచారు. అతను 'రాజసింహుడు' అను పేరుతో కూడా ప్రసిద్ధి చెందాడు. అతని కాలంలో నూతన వాస్తుశిల్ప కళారీతి అభివృద్ధి చెందినది. దేవాలయాలు మెత్తని మట్టి, రాయితో నిర్మించుట జరిగినది. దీనిని 'రాజసింహుని వాస్తుశిల్పకళారీతి' అంటారు. కాంచీపురంలోని ప్రసిద్ధ కైలాసనాథ దేవాలయం రాజసింహుని వాస్తుశిల్పకళారీతికి చక్కటి ఉదాహరణ.

### ఇవి చేద్దాం

■ స్థానిక దేవాలయ బొమ్మలను సేకరించి అందులోని వాస్తుశిల్పకళపై వ్యాఖ్యానించుము.

## చాళుక్యుల రాజవంశం

దక్షిణ మరియు మధ్య భారతదేశంలో ఎక్కువ భాగాలను క్రీ.పూ. 600 – 1200 మధ్య చాళుక్యరాజులు పరిపాలించారు. తొలి చాళుక్యరాజులలో ఒకరైన మొదటి పులకేశి కర్ణాటకలోని బాదామిని రాజధానిగా చేసుకొని పరిపాలించాడు. రెండవ పులకేశి మరొక ప్రసిద్ధి చెందిన చాళుక్యరాజు. నర్మదా నదిఒడ్డున జరిగిన యుద్ధంలో హర్షవర్ధనుడు అను చక్రవర్తిని ఇతడు ఓడించాడు. ఈ విజయాన్ని కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లాలోని ఐహోలు శిలాశాసనములో పేర్కొనబడినది. రెండవ పులకేశి కొలువులో ఉన్న రవికీర్తి ఐహోలు శాసనాన్ని తయారు చేశాడు.

చాళుక్యులు వాస్తుశిల్పకళకు ఎంతో సేవ చేశారు. వారి కాలంలో 'వెశారా' అను నూతన వాస్తుశిల్ప కళారీతి అభివృద్ధి చెందింది. దక్షిణ భారతదేశములోని 'ద్రవిడ' మరియు ఉత్తర భారతదేశంలోని 'నగారా' వాస్తుశిల్ప కళాకృతుల మేలి కలయికే 'వెశారా'.

పల్లవ రాజైన మొదటి మహేంద్రవర్మను రెండవ పులకేశి యుద్ధంలో ఓడించి కావేరి నదిని దాటి వెళ్ళాడు చోళ, చేర, పాండ్య రాజులతో చాళుక్యులు మంచి స్నేహసంబంధాలు నెలకొల్పారు. ఆ రాజుల గురించి తరువాత తరగతులలో తెలుసుకుందాం.

### మీకు తెలుసా ?

కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లాలో ఒక చిన్న గ్రామం పట్టడగల్. ఈ గ్రామంలో పది దేవాలయాలు కలవు. అందులో నాలుగు దేవాలయాలు నగర నిర్మాణశైలిలో ఉండగా మరొక నాలుగు దేవాలయాలు ద్రవిడ నిర్మాణ శైలిలో ఉన్నవి. విరూపాక్ష దేవాలయం మరియు సంగమేశ్వర ఆలయం ద్రవిడ నిర్మాణశైలిలో ఉండగా, పాపనాథ ఆలయం నగారా నిర్మాణ శైలిలో ఉన్నది.



*బొమ్మ 8.13 పట్టడగల్‌లోని సంగమేశ్వర దేవాలయము*

### ప్రాజెక్టు పని

I. మహాబలిపురంలోని రాతి గుహాలయాల బొమ్మలను సేకరించి, సాంఘిక శాస్త్ర స్క్రాప్ పుస్తకంలో అంటించుము.

## Glossary

| | | |
|---|---|---|
| Indigenous | : | native made |
| Clan | : | a group of one race people |
| Dynasty | : | series of rulers from the same family |
| Empire | : | large kingdom |
| Inscriptions | : | messages carved on rock surfaces |
| Astronomy | : | study of space |

J2Q4X3

## Improve Your Learning

1. After the war of Kalinga, the king Ashoka decided not to fight anymore wars. Do you think this type of decision promotes world peace. How?
2. Explain the relevance of Ashoka Damma today? Appreciate the greatness of Ashoka.
3. Compare and contrast the public works undertaken during Ashoka's period with those of today?
4. Ashoka used his army to serve the people instead of war. What relief operations do the present Indian army participate other than war today?
5. What is the contribution of the Guptas in the fields of literature, art and architecture?
6. Why do we call the Gupta period as golden age in the Indian History?
7. How did Guptas contribute in the fields of medicine and metal technology?
8. What was the contribution of the Pallavas to architecture?
9. Locate the following places on the outline map of India.

   i) Pataliputra　ii) Ujjaini　iii) The river Narmada
   iv) Kanchi　v) Mahabalipuram　vi) Dhanyakataka .

10. Who am I ?
    a. I am in lion capital of Ashoka. I am at the centre of our national flag. Who am I ?
    b. I belong to Gupta Dynasty. I defeated all the kings in India.Who am I ?
    c. I am the Capital of Satavahana Empire. I am located on the banks of the river Krishna. Who am I ?
    d. I completed the rock cut temples of Mahabalipuram. I am the son of Mahendravarman-I. Who am I ?

## పదకోశం

| | | |
|---|---|---|
| స్వదేశీ తయారీ | : | స్వదేశీ వస్తువులు |
| తెగ | : | ఒకే జాతికి చెందిన వ్యక్తులు |
| సామ్రాజ్యం | : | ఒకే కుటుంబానికి చెందిన రాజుల క్రమం |
| వంశం | : | పెద్దరాజ్యము |
| శిలాశాసనాలు | : | రాళ్ళపై చెక్కబడిన సందేశాలు |
| ఖగోళశాస్త్రం | : | అంతరిక్ష అధ్యయన శాస్త్రము |

R9K2X2

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి.

1. కళింగ యుద్ధం తర్వాత అశోకుడు యుద్ధాలు చేయకూడదని నిర్ణయించుకున్నాడు. ఇలాంటి నిర్ణయాలు ప్రపంచశాంతిని పెంపొందిస్తాయని అనుకుంటున్నావా? ఎలా?
2. నేటి కాలంలో అశోక ధర్మం యొక్క ప్రాముఖ్యతను వివరింపుము. అశోకధర్మం యొక్క గొప్పతనాన్ని వర్ణింపుము
3. అశోకుని యొక్క ప్రజాపనులకు నేటి కాలంలో ప్రజా ప్రభుత్వాలు చేస్తున్న ప్రజాపనులకు పోలికలు మరియు బేధాలు తెలుపుము.
4. అశోకుడు తన సైన్యాన్ని యుద్ధం కోసం కాకుండా ప్రజా సేవకు వినియోగించాడు, ప్రస్తుత కాలంలో భారత సైన్యం యుద్ధాలలోనే కాకుండా పాల్గొనే ఇతర సహాయ కార్యక్రమాలేవి?
5. గుప్తుల కాలంలో కళలు, సాహిత్యం మరియు వాస్తు నిర్మాణ రంగాలలో సాధించిన విజయాలేవి?
6. భారతదేశంలో గుప్తుల కాలాన్ని 'స్వర్ణయుగమని' ఎందుకు అంటారు.
7. వైద్య మరియు లోహ విజ్ఞానశాస్త్ర రంగాలలో గుప్తుల కాలంలో సాధించిన విజయాలేవి?
8. పల్లవులు వాస్తు శిల్పకళకు చేసిన సేవను వివరింపుము.
9. భారతదేశ పటంలో ఈ కింది వానిని గుర్తింపుము

   1. పాటలీపుత్రం  2. ఉజ్జయిని  3. నర్మదానది
   4. కాంచీపురం  5. మహాబలిపురము  6. ధాన్యకటకం

10. **నేను ఎవరు? (కనుక్కోండి చూద్దాం)**

    అ. నేను అశోకుని నాలుగు సింహాల గుర్తులో ఉన్నాను. నేను జాతీయపతాకం మధ్యలో కూడా ఉన్నాను. నేను ఎవరిని?

    ఆ. నేను గుప్తుల వంశానికి చెందిన రాజును. దేశంలో ఉన్న అందరి రాజులను ఓడించాను. నా పేరేమి?

    ఇ. నేను శాతవాహనుల రాజధానిని, కృష్ణానది ఒడ్డున ఉన్నాను. నా పేరేమి?

    ఈ. మహాబలిపురంలోని రాతిని తొలిచి నిర్మించిన గుహాలయాలను పూర్తి చేశాను. నేను మొదటి మహేంద్రవర్మ కుమారుడిని నా పేరు ఏమిటి?



CHAPTER 9

# Government

## Learning Outcomes

**The students will be able to**

- understand the meaning and functions of the government.
- understand the role of government in our lives.
- understand the organs, types and levels of Government.

J4T7B9







అధ్యాయం 9

# ప్రభుత్వం

## అభ్యసన ఫలితాలు

**విద్యార్థులు...**

- ప్రభుత్వం అంటే ఏమిటి, దాని కార్యకలాపాలను అవగాహన చేసుకుంటారు.
- మన జీవితాలలో ప్రభుత్వం పాత్రను అవగాహన చేసుకుంటారు.
- ప్రభుత్వ భాగాలు, రకాలు, స్థాయిలను అవగాహన చేసుకుంటారు.





You may have heard the word 'government' many times. In this chapter you will learn about the government and it's role. You will also learn about different types, organs and levels of government. Now let us discuss all these concepts in the context of India.

You know that your parents provide for your needs and facilities. Children, do you know who provides such needs and facilities to the people in the country?

There is a system to provide all these facilities. It ensures food, shelter for the citizens. It helps the people during disasters etc. It also protects the borders from terrorism. This system is known as **Government.**

## What is Government?

The group of people that controls and makes decisions for a country or a state is called "**government**". The Government normally consists of three organs. They are:

**1. Legislature** **2. Executive** **3. Judiciary**




Fig 9.1 Organs of the government

### Think & Respond

- How is the legislature different from the executive?
- What is the prime duty of the judiciary?

మీరు "ప్రభుత్వం" అనే పదాన్ని అనేక సార్లు వినే ఉంటారు. ఈ పాఠంలో ప్రభుత్వం, దాని యొక్క పాత్రను గురించి నేర్చుకుంటారు. ప్రభుత్వ రకాలు, ప్రభుత్వ విభాగాలు మరియు ప్రభుత్వ స్థాయిలను కూడా నేర్చుకుంటారు. ఇప్పుడు ఈ భావనలన్నింటిని భారతదేశ పరంగా చర్చిద్దాం.

మీ యొక్క అవసరాలను, మీకు కావలసిన సౌకర్యాలను మీ తల్లిదండ్రులు కల్పిస్తారని మీకు తెలుసు. పిల్లలూ! అటువంటి అవసరాలు, సౌకర్యాలను దేశంలో ఉన్న ప్రజలందరికి ఎవరు కల్పిస్తారో మీకు తెలుసా?

ఈ అన్ని సౌకర్యాలను కల్పించడానికి ఒక వ్యవస్థ కలదు. ఇది ప్రజల ఆహార, గృహ సౌకర్యాల కల్పనకు హామీ ఇస్తుంది. ఇది ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు సహాయం చేస్తుంది. అంతేకాకుండా తీవ్రవాదం నుండి దేశ సరిహద్దులను కాపాడుతుంది. ఈ వ్యవస్థే **ప్రభుత్వం**.

## ప్రభుత్వం అనగానేమి?

ఒక దేశాన్ని లేదా ఒక రాష్ట్రాన్ని నియంత్రిస్తూ, వాటి కొరకు నిర్ణయాలను తీసుకునే ప్రజల సమూహాన్ని **"ప్రభుత్వం"** అంటారు. సాధారణంగా ప్రభుత్వం మూడు విభాగాలను కలిగి ఉంటుంది. అవి:

1. శాసన నిర్మాణ శాఖ
2. కార్యనిర్వహక శాఖ
3. న్యాయ శాఖ




పటం 9.1 ప్రభుత్వ శాఖలు

### ఆలోచించండి-స్పందించండి

- శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వహక శాఖకు ఏ విధంగా భిన్నమైనది?
- న్యాయ శాఖ యొక్క ప్రధాన విధి ఏమిటి?

## Let's Do

- Look at the newspaper headlines below and list the different activities of the government.




Fig 9.2 News Paper Headlines

## What does a Government do?




Fig 9.3 Pictures and Logos of Govt. Schemes

In addition to making and implementing decisions (Laws), the government organises so many activities like building schools, hospitals, roads etc. The Government also implements various welfare schemes.

## ఇవి చేద్దాం

- దిగువ వార్తా పత్రికల శీర్షికలను పరిశీలించి, వాటి ఆధారంగా ప్రభుత్వ వివిధ కార్యకలాపాల జాబితాను రాయండి.




*Fig 9.2* వార్తా పత్రిక ప్రధాన శీర్షికలు

## ప్రభుత్వం ఏం చేస్తుంది?




*Fig 9.3* ప్రభుత్వ పథకాల చిహ్నాలు

నిర్ణయాలు (చట్టాలు) తీసుకోవడం, అమలుపరచడంతో పాటు పాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్లు నిర్మించడం వంటి అనేక కార్యకలాపాలను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ పథకాలను కూడా అమలు చేస్తుంది.

## Let's Do

With the help of your teacher, try to know the above logos and pictures of government schemes. Fill the following mind map.




## Think & Respond



- Name some more works of the government.
- What kind of facilities do you expect from the government?

## Types of government

Many types of government like monarchy, democracy etc., have worked from ancient time to the present.

**Monarchy:** In the previous chapter, you have learnt about the emperors and kings like Ashoka, Chandragupta etc. Such type of ruling by a king or queen is called "Monarchy." A monarch comes to power by inheritance. For example, the king Ashoka came to power after his father, Bindusara.

Some monarchs held all powers with them. But some others shared the powers with other branches of the government. So, citizens can have rights and facilities depending on the monarch. For example, people enjoyed more liberty and facilities during Ashoka's rule than during any other ruler.

## Explore

- With the help of your teacher, try to know if any monarchies are there in the world at present.

## ఇవి చేద్దాం

- మీ ఉపాధ్యాయుని సహాయంతో, పై లోగోలు మరియు ప్రభుత్వ కార్యకలాపాల చిత్రాలను తెలుసుకోవడానికి ప్రయత్నించండి. కింది మైండ్ మ్యాప్ నింపండి.




## ఆలోచించండి-స్పందించండి



- ప్రభుత్వానికి సంబంధించిన మరికొన్ని పనులను రాయండి?
- మీరు ప్రభుత్వం నుండి ఏ రకమైన సౌకర్యాలను ఆశిస్తున్నారు?

### వివిధ రకాల ప్రభుత్వాలు

రాచరికం మరియు ప్రజాస్వామ్యం వంటి అనేక రకాల ప్రభుత్వాలు ప్రాచీన కాలం నుండి నేటి వరకు పనిచేస్తున్నాయి.

**రాచరికం :** మునుపటి అధ్యాయంలో అశోకుడు, చంద్రగుప్తుడు వంటి చక్రవర్తులు లేదా రాజులు పరిపాలించిన సామ్రాజ్యాల గురించి మీరు తెలుసుకున్నారు. ఒక రాజు లేదా రాణి చేసే పాలనను "రాచరికం" అంటారు. రాజు లేదా రాణి వారసత్వంగా అధికారంలోకి వస్తారు. ఉదాహరణకు అశోకుడు, తన తండ్రి బిందుసారుడు తరువాత అధికారంలోకి వచ్చాడు.

కొంతమంది చక్రవర్తులు అన్ని అధికారాలను తామే కలిగి ఉంటారు. కానీ మరికొందరు ప్రభుత్వంలోని ఇతర శాఖల అధికారులతో పంచుకుంటారు. కాబట్టి, పౌరులకు రాజును బట్టి హక్కులు మరియు సౌకర్యాలు ఉండవచ్చు. ఉదాహరణకు ప్రజలు ఇతర రాజుల పాలన కంటే అశోకుని పాలనలో ఎక్కువ స్వేచ్ఛ మరియు సౌకర్యాలను పొందారు.

## ప్రయత్నించండి

- మీ ఉపాధ్యాయుని సహాయంతో ప్రస్తుత ప్రపంచంలో ఏ దేశాలలోనైనా రాచరికాలు అమలులో ఉన్నాయేమో తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

## Democracy

It is a form of government run by the people. Here every citizen is allowed to cast a vote. Thus he/she participates in taking decisions or making laws either directly or through their representatives. The citizens in a democracy enjoy more rights and facilities than in any other types of governments, like monarchy. Here the power cannot be inherited.

### Do You Know



Fig 9.4 Abraham Lincoln

Democracy is "Government of the people, by the people, for the people" - ***Abraham Lincoln***

- Greece is the birth place of Democracy

### Think & Respond

- What kind of a government do you like? Why?
- Which government respects the opinion of the people?

### Let's Do

- Observe the following pictures. Write the name of the government in respective boxes.






### ప్రజాస్వామ్యం

ఇది ప్రజలు నడుపుతున్న ప్రభుత్వ రూపం. ఇక్కడ ప్రతి పౌరుడికి ఓటు వేయడానికి అనుమతి ఉంది. అందువల్ల అతను/ఆమె నేరుగా లేదా వారి ప్రతినిధుల ద్వారా నిర్ణయాలు తీసుకోవడంలో లేదా చట్టాలు చేసుకోవడంలో పాల్గొంటారు. రాచరికం వంటి ఇతర రకాల ప్రభుత్వాలలో కంటే ప్రజాస్వామ్యంలోని పౌరులు ఎక్కువ హక్కులు మరియు సౌకర్యాలను పొందుతారు. ఇక్కడ అధికారం వారసత్వంగా పొందలేము.

### ఆలోచించండి-స్పందించండి

- మీకు ఏ రకమైన ప్రభుత్వం ఇష్టం? ఎందుకు?
- ప్రజల అభిప్రాయాన్ని ఏ ప్రభుత్వం గౌరవిస్తుంది?

### మీకు తెలుసా ?



పటం 9.4 అబ్రహాం లింకన్

"ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమే ప్రజాస్వామ్యం"

- అబ్రహం లింకన్

- ప్రజాస్వామ్యానికి జన్మస్థలం గ్రీసు

### ఇవి చేద్దాం

- కింది చిత్రాలను గమనించండి. ప్రభుత్వ పేరును సంబంధిత బాక్సులలో రాయండి.






## Think & Respond

- What are the differences between monarchy and democracy?

## Democratic Governments

Democratic governments have been formed in most of the countries in the present world. India is also a democratic country. In democracy there are two types. They are:

### Direct Democracy

People directly participate in decision making. For example, Switzerland. The citizens gather at a place and take decisions or make laws in this country. This is possible here as there is less population.

### Indirect Democracy (Representative Democracy)

In this form of democracy, People participate in decision making indirectly hrough their representatives. Due to high population, most of the countries in the world including India are following indirect democracy.



Fig 9.5 Direct Democracy (Switzerland)

In a Direct democracy, only the citizens can make laws. All changes have to be approved by the citizen. The politicians only rule over parliamentary procedure. Switzerland has a long history of a successful Direct democracy.

## Think & Respond

- Is it possible to implement Direct democracy in India? Give reasons.
- How is Direct democracy different from Indirect democracy?

## Do You Know

### Election

The process of choosing a representative is called "**Election**." The success of Indirect democracy depends on elections. They play a key role here. So, elections must be free and fair.



Fig 9.6 Voting in Rural Area

## ఆలోచించండి-స్పందించండి

- రాచరికం మరియు ప్రజాస్వామ్యం మధ్య తేడాలు ఏమిటి?

### ప్రజాస్వామ్య ప్రభుత్వాలు

ప్రస్తుత ప్రపంచంలో చాలా దేశాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. భారతదేశం కూడా ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్యంలో రెండు రకాలు ఉన్నాయి. అవి:

1. **ప్రత్యక్ష ప్రజాస్వామ్యం :** ప్రజలు నేరుగా నిర్ణయం తీసుకోవడంలో పాల్గొంటారు.

   ఉదాహరణకి : స్విట్జర్లాండ్. ఈ దేశంలో పౌరులు ఒక ప్రదేశంలో సమావేశమై నిర్ణయాలు తీసుకుంటారు లేదా చట్టాలు చేస్తారు. ఇక్కడ తక్కువ జనాభా ఉన్నందున ఇది సాధ్యమైంది.

2. **పరోక్ష ప్రజాస్వామ్యం (ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం) :** ప్రజాస్వామ్యం యొక్క ఈ రూపంలో, ప్రజలు తమ ప్రతినిధుల ద్వారా పరోక్షంగా నిర్ణయం తీసుకోవడంలో పాల్గొంటారు. అధికంగా జనాభా ఉండటం వల్ల, భారతదేశంతో సహా చాలా దేశాలు పరోక్ష ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్నాయి.



పటం 9.5 ప్రత్యక్ష ప్రజాస్వామ్యం (స్విట్జర్లాండ్)

ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో పౌరులు మాత్రమే చట్టాలు చేయగలరు. అన్ని మార్పులను పౌరులు ఆమోదించాలి. రాజకీయ నాయకులు పార్లమెంటరీ విధానం ప్రకారం పాలన మాత్రమే చేస్తారు. స్విట్జర్లాండ్‌కు విజయవంతమైన ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి సుదీర్ఘ చరిత్ర ఉంది.

## ఆలోచించండి-స్పందించండి

- ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని అమలు చేయటం భారతదేశంలో సాధ్యమేనా? కారణాలు తెలపండి.
- ప్రత్యక్ష ప్రజాస్వామ్యం పరోక్ష ప్రజాస్వామ్యానికి ఎలా భిన్నంగా ఉంటుంది?

## మీకు తెలుసా ?

### ఎన్నికలు

ప్రతినిధిని ఎన్నుకునే విధానాన్ని "**ఎన్నికలు**" అంటారు. పరోక్ష ప్రజాస్వామ్య విజయం ఎన్నికలపై ఆధారపడి ఉంటుంది. ఎన్నికలు ఇక్కడ కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి, ఎన్నికలు స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా జరగాలి.



*పటం 9.6 గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికల విధానం*




Fig 9.7 Types of Democracy (Flow chart)



### Do You Know

In India, before independence women and people of some communities did not have the right to vote. According to Article 326 of Indian Constitution, all the people who attained a certain age (Present 18 years) have Right to Vote (Universal Adult Franchise).

### Let's Do

- Conduct a model election with the help of your teacher. Observe the process of the election.
- Ask your parents and find out the problems they observed in the electoral system and prepare a report. Discuss it in your class and find solutions for these problems

## Rule of the majority

In addition to the representative principle, rule of the majority is one of the key principles in democracy.

As you may have noted, the election of the representatives is by a simple majority. This means, the one who gets more votes, even if it is just by one vote, he / she is elected. Those who vote for the other candidates will have to accept this and abide by the decisions of the majority.

Similarly, most decisions of the elected representatives are validated based on the same principle of majority. If a decision is supported by more than half of the members, it will be implemented.

**Example:** If there are twenty members in a village panchayat and a proposal is supported by just eleven persons, it will be passed and implemented even if nine members oppose it. Thus, modern democracies go by the decision of the majority.

### Think & Respond

- How do you understand the rule of majority in the above context? Give another example.






పటం 9.7 ప్రజాస్వామ్యం రకాలు (ఫ్లోచార్టు)

## మెజారిటీ పాలన

ప్రాతినిధ్య సూత్రంతో పాటు, ప్రజాస్వామ్యంలోని ప్రధాన సూత్రాలలో మెజారిటీ పాలన ఒకటి.

ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో సాధారణ మెజారిటీ (simple majority) ద్వారా కూడా ప్రతినిధులు ఎన్నికవుతారు. ఒక్కోసారి ఒక్క ఓటు ఎక్కువ రావడం వల్ల కూడఎన్నిక జరగవచ్చు. అటువంటప్పుడు వేరే అభ్యర్థికి ఓటు వేసిన వారు కూడా ఈ నిర్ణయాన్ని ఒప్పుకోవలసిందే.

ఆ విధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా నిర్ణయాలు తీసుకునేటప్పుడు మెజారిటీ విధానాన్ని అమలు పరుస్తారు. ఏదైని నిర్ణయాన్ని సగం కంటే ఎక్కువ సభ్యులు సమర్థిస్తే అది అమలు చేయబడుతుంది.

**ఉదాహరణ** : ఒక గ్రామ పంచాయితీలో 20 మంది వార్డు సభ్యులు ఉంటే 11 మంది ఒక ప్రతిపాదనను సమర్థిస్తే అది ఆమోదం పొందుతుంది. మిగతా 9 మంది అభిప్రాయాలకు విలువ ఉండదు. అలా ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వాలు మెజారిటీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తున్నాయి.



### మీకు తెలుసా ?

భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందు మహిళలకు మరియు కొన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు లేదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం, ఒక నిర్దిష్ట వయస్సు (ప్రస్తుతం 18 సంవత్సరాలు) పొందిన అందరికీ ఓటు హక్కు ఉంది (విశ్వజనీన వయోజన ఓటుహక్కు).

### ఇవి చేద్దాం

- మీ ఉపాధ్యాయుని సహాయంతో నమూనా ఎన్నికలు నిర్వహించండి. ఎన్నికల ప్రక్రియను గమనించండి.
- మీ తల్లిదండ్రుల నుండి, ఎన్నికల వ్యవస్థలో వారు చూసే సమస్యలను తెలుసుకొని, ఒక నివేదికను తయారుచేయండి. మీ తరగతిలో వాటిని చర్చించండి. ఈ సమస్యలకు పరిష్కారాలను కనుగొనండి.

### ఆలోచించండి-స్పందించండి

- పై సందర్భంలో మెజారిటీ పాలనను మీరు ఎలా అర్థం చేసుకున్నారు? మరొక ఉదాహరణ ఇవ్వండి.



## Forms of Indirect (Representative) Democracy

Based on the relation between Legislature and Executive, Indirect (Representative) democracy is of two types:

| Parliamentary System | Presidentail System |
|---|---|
| In this system the executive body is formed from the Legislature. The Executive body is responsible to the Legislature. Eg. India, Britain. | In this system the executive body is not formed from the Legislature. The Executive body is not responsible to the Legislature. Eg. USA, Brazil. |







### Explore

Observe the world map given below and list out the countries that are following the Parliamentary system and the Presidential system separately. (With the help of your teacher). Refer to the world map given at the end of the book.




Map 9.1 World Map – Different Governments

**పరోక్ష (ప్రాతినిధ్య) ప్రజాస్వామ్యం రూపాలు :**

శాసననిర్మాణ శాఖ మరియు కార్యనిర్వాహక శాఖల మధ్య సంబంధం ఆధారంగా, పరోక్ష (ప్రాతినిధ్య) ప్రజాస్వామ్యం రెండు రకాలు.

**పార్లమెంటరీ వ్యవస్థ :**

ఈ వ్యవస్థలో శాసన నిర్మాణ శాఖ నుండి కార్యనిర్వాహక శాఖ ఏర్పడుతుంది. కార్యనిర్వాహక శాఖ, శాసన నిర్మాణ శాఖకు బాధ్యత వహిస్తుంది. ఉదా: భారత్, బ్రిటన్.

**అధ్యక్ష తరహా వ్యవస్థ :**

ఈ వ్యవస్థలో శాసన నిర్మాణ శాఖ నుండి కార్యనిర్వాహక శాఖ ఏర్పడదు. కార్యనిర్వాహక శాఖ, శాసన నిర్మాణ శాఖకు బాధ్యత వహించదు. ఉదా: అమెరికా, బ్రెజిల్.







## ప్రయత్నించండి

కింద ఇవ్వబడిన ప్రపంచ పటాన్ని గమనించండి. పార్లమెంటరీ వ్యవస్థ మరియు అధ్యక్ష వ్యవస్థను విడిగా అనుసరిస్తున్న దేశాల జాబితా తయారు చేయండి. (మీ ఉపాధ్యాయుని సహాయంతో) ఈ పుస్తకం యొక్క వెనుక పేజీలలో ప్రపంచ పటాన్ని చూడండి.




మ్యాప్ 9.1 ప్రపంచ పటం – వివిధ రకాల ప్రభుత్వాలు

## Government at different levels

India is a vast country with a huge population. So it is difficult to identify the needs and problems of the people all over the country. So, the government works at different levels to solve various problems. They are: 1. National level – Central government, 2. State level – State government, 3. Local level – Local government. In the coming chapters, you will read about how the local level government functions, and in the next classes you will learn about how the government functions at the state and central levels.

**Different Levels of Governments as per the Constitution of India**

- Central Government
- State Government
- Local Government

### Explore

- With the help of your teacher try to know who are the part in the central government and state government.

### Think & Respond

- Why do we have governments at different levels?

### Glossary

| | | |
|---|---|---|
| **Government** | : | a group of people with an authority to govern a country |
| **Democracy** | : | the government formed by the people |
| **Monarchy** | : | a form of government with a monarch at the head |
| **Elections** | : | a process of choosing a representative |
| **Decision making** | : | the process of making decisions |
| **Representatives** | : | persons chosen or appointed to act or speak on behalf of another |
| **Constitution** | : | the document which contains the basic principles and laws of a nation |
| **State Government** | : | the government works for an entire state |
| **Central Government** | : | the government works for an entire country or nation |

## వివిధ స్థాయిలలో ప్రభుత్వాలు

భారతదేశం అత్యధిక జనాభా కలిగిన విశాలమైన దేశం. కాబట్టి దేశ వ్యాప్తంగా ప్రజల అవసరాలు మరియు సమస్యలను గుర్తించడం కష్టం. కాబట్టి, వివిధ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం వివిధ స్థాయిలలో పనిచేస్తుంది. అవి: 1. జాతీయ స్థాయి – కేంద్ర ప్రభుత్వం, 2. రాష్ట్ర స్థాయి – రాష్ట్ర ప్రభుత్వం, 3. స్థానిక స్థాయి – స్థానిక ప్రభుత్వం. రాబోయే అధ్యాయాలలో, స్థానిక స్థాయి ప్రభుత్వం ఎలా పనిచేస్తుందనే దాని గురించి మీరు చదువుతారు. మరియు మీరు తరువాతి తరగతులకు వెళ్ళినప్పుడు రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలలో ప్రభుత్వాలు ఎలా పనిచేస్తాయో తెలుసుకుంటారు.

**భారత రాజ్యాంగం ప్రకారం వివిధ స్థాయిలలో ప్రభుత్వాలు**

- కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్ర ప్రభుత్వం
- స్థానిక ప్రభుత్వం

### ప్రయత్నించండి

- మీ ఉపాధ్యాయుని సహాయంతో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వంలో ఎవరెవరు ఉంటారో తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

### ఆలోచించండి-స్పందించండి

- వివిధ స్థాయిలలో ప్రభుత్వాలు ఎందుకు ఉన్నాయి?

### పదకోశం

**ప్రభుత్వం** : ఒక దేశాన్ని పరిపాలించే అధికారం ఉన్న వ్యక్తుల సమూహం

**ప్రజాస్వామ్యం** : ప్రజలు ఏర్పాటుచేసిన ప్రభుత్వం

**రాజరికం** : ఒక చక్రవర్తి ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వ రూపం

**ఎన్నికలు** : ప్రతినిధిని ఎన్నుకునే ప్రక్రియ

**నిర్ణయం తీసుకోవడం** : నిర్ణయాలు తీసుకునే విధానం

**ప్రతినిధులు** : ఒకరి తరపున పనిచేయడానికి లేదా మాట్లాడటానికి ఎన్నుకోబడిన లేదా నియమించబడిన వ్యక్తులు.

**రాజ్యాంగం** : ఒక దేశం యొక్క చట్టాలు మరియు మౌలిక సూత్రాలను కలిగి ఉన్న పత్రం.

**రాష్ట్ర ప్రభుత్వం** : రాష్ట్ర స్థాయిలో పనిచేసే ప్రభుత్వం

**కేంద్ర ప్రభుత్వం** : జాతీయ స్థాయిలో దేశం మొత్తానికి పనిచేసే ప్రభుత్వం

## Improve Your Learning

1. Write the differences between parliamentary and presidential democracy?
2. What is a government? What are the different types of governments?
3. Write any four activities organised by the government in our times?
4. Is it possible to include the opinions of all the participants in taking a decision? Discuss with some more examples.
5. How would your school function if it was run by all the students and teachers together? Would you want everyone to participate in taking decisions? or would you like to elect representatives? Give reasons.
6. Do you think the decision making in your school is democratic? Does everyone has a say in it?
7. Satwik's father consulted all the members of his family on setting up a shop but everyone had a different opinion. Finally, he decided to set up the shop. Do you think he was democratic?
8. Padma's mother asked all children where they would like to go on sunday. Two children wanted to go and watch a film and three wanted to go to the park. If you were in Padma's place what decision would you take? Give reasons.
9. The place of origin of democracy is _____

   a) China b) India c) Greece d) Rome
10. Who has the right to make decisions in a direct democracy?

    a) Men b) Women c) Representative d) All eligible voters
11. In India, all the people above ____ years of age enjoy Universal Adult Franchise.

    a) 18 years b) 21 years c) 20 years d) 19 years
12. Every state and union territory in India has a Capital city. This is the headquarters of the state government. Point out the following state capitals which are the headquarters of the state governments concerned in the next page given India Map.

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి.

1. పార్లమెంటరీ మరియు అధ్యక్ష ప్రజాస్వామ్యాల మధ్య వ్యత్యాసాలను రాయండి?
2. ప్రభుత్వం అంటే ఏమిటి? వివిధ రకాల ప్రభుత్వాలు ఏవి?
3. నేడు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఏవైనా నాలుగు కార్యకలాపాలను రాయండి?
4. నిర్ణయం తీసుకోవడంలో పాల్గొనే వారందరి అభిప్రాయాలను పరిగణించడం సాధ్యమేనా? కొన్ని ఉదాహరణలతో చర్చించండి.
5. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులందరూ కలసి పాఠశాలను నడిపిస్తే ఎలా ఉంటుంది? పాఠశాలను నడపటానికి అందరూ భాగస్వాములు కావాలని మీరు అనుకుంటున్నారా? లేక ప్రతినిధులను ఎన్నుకొని వారితో నడపాలని కోరుకుంటున్నారా? కారణాలు తెలపండి.
6. మీ పాఠశాలలో నిర్ణయాలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్నాయా? ప్రతి ఒక్కరూ వారి అభిప్రాయాలను తెలియజేస్తున్నారా ?
7. సాత్విక్ తండ్రి ఒక దుకాణం ప్రారంభించడానికి కుటుంబ సభ్యుల అభిప్రాయాలను అడిగాడు. ప్రతి ఒక్కరు భిన్నమైన అభిప్రాయాలను తెలిపారు. కానీ చివరకు, అతను దుకాణాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాడు. అతను ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాడని మీరు అనుకుంటున్నారా?
8. పద్మ తల్లి, తన పిల్లలను ఆదివారం ఎక్కడికి వెళ్దాం అని అడిగింది. ఇద్దరు పిల్లలు సినిమాకు వెళ్దామని, ముగ్గురు పార్కుకు వెళ్లాలని అన్నారు. మీరు పద్మ స్థానంలో ఉంటే ఏ నిర్ణయం తీసుకుంటారు? కారణాలు చెప్పండి.
9. ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు ______

   ఎ) చైనా  బి) భారతదేశం  సి) గ్రీస్  డి) రోమ్
10. ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో నిర్ణయాలు తీసుకునే హక్కు ఎవరికి ఉంటుంది?

    ఎ) పురుషులు  బి) మహిళలు  సి) ప్రతినిధులు  డి) అర్హత కలిగిన ఓటర్లు
11. భారతదేశంలో _____ సంవత్సరాలు నిండిన వారు సార్వత్రిక వయోజన ఓటు హక్కుకు అర్హులు.

    ఎ) 18 సం॥  బి) 21 సం॥  సి) 20 సం॥  డి) 19 సం॥
12. భారతదేశంలోని ప్రతి రాష్ట్ర మరియు కేంద్ర పాలిత ప్రాంతానికి రాజధాని నగరం ఉంటుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యస్థానం. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యస్థానాలు అయిన కింది రాష్ట్ర రాజధానులను దిగువ ఇచ్చిన భారతదేశ పటంలో గుర్తించండి.

**Point out the Capitals of the following states in India Map.**

1. Maharashtra
2. Tamilnadu
3. Andhra Pradesh
4. Karnataka
5. West Bengal
6. Telangana
7. Ladakh
8. Punjab
9. Kerala
10. Arunachal Pradesh
11. Madhya Pradesh
12. Jharkhand
13. Chattisgarh
14. Uttarakhand
15. Gujarat
16. Odisha



## Project Work

1. Collect some logos and information of different welfare schemes of our government.
2. Collect the pictures of President of India, Prime Minister, Governor and Chief Minister, your local M.P (Lok Sabha) and M.L.A from newspapers and prepare Scrap book.

P9W3X3

**క్రింద ఇవ్వబడిన రాష్ట్రాల యొక్క రాజధానులను భారతదేశ పటములో గుర్తించండి.**

1. మహారాష్ట్ర
2. తమిళనాడు
3. ఆంధ్రప్రదేశ్
4. కర్ణాటక
5. పశ్చిమ బెంగాల్
6. తెలంగాణ
7. లడఖ్ / జమ్మూ కాశ్మీర్
8. పంజాబ్
9. కేరళ
10. అరుణాచల్ ప్రదేశ్
11. మధ్యప్రదేశ్
12. జార్ఖండ్
13. ఛత్తీస్‌ఘడ్
14. ఉత్తరాఖండ్
15. గుజరాత్
16. ఒడిశా




## ప్రాజెక్టు పని

1. మన ప్రభుత్వ వివిధ సంక్షేమ పథకాల యొక్క లోగోలు మరియు సమాచారాన్ని సేకరించండి.
2. భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి, మీ స్థానిక పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ) మరియు స్థానిక శాసన సభ్యుల చిత్రాలను సేకరించి, స్క్రాప్ పుస్తకాన్ని తయారు చేయండి.

E8I7E6



# CHAPTER 10

# Local Self-Government

## Learning Outcomes

**The students will be able to**

- understand the functions of self-governments.
- know the role of local self-government in our lives.
- differentiate the Rural and Urban Local self-governments.

C8U8E7



**Local self - government**

- Functions of the Government
  - Provides different facilities for the people - Education, Sanitation, Water supply, Street lights etc.
- Types of the Government
  - Rural
    - Zilla Parishad
    - Mandal Parishad
    - Grama Panchayat
  - Urban
    - Nagara Panchayat
    - Municipal Council
    - Muncipal Corporation

In the earlier lesson you have learnt what the government is, what the government does and what are the different levels of government (Central, State and Local self-governments) are. In this lesson you are going to learn the detailed information of Local self-governments.



అధ్యాయం
# 10
# స్థానిక స్వపరిపాలన

Q2V8C7

## అభ్యసన ఫలితాలు

**విద్యార్థులు...**

- స్థానిక ప్రభుత్వాల కార్యకలాపాలను అవగాహన చేసుకుంటారు
- మన జీవితాలలో స్థానిక ప్రభుత్వాల పాత్రను అవగాహన చేసుకుంటారు
- పట్టణ, గ్రామీణ స్థానిక ప్రభుత్వాలను వేరు చేయగలరు



**స్థానిక స్వపరిపాలన**

- ప్రభుత్వ కార్యకలాపాలు
  - ప్రజలకు వివిధ సౌకర్యాలు కల్పిస్తుంది. (విద్య, పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధి దీపాలు మొదలైనవి).
- ప్రభుత్వ రకాలు
  - గ్రామీణ ప్రాంతం
    - జిల్లా పరిషత్
    - మండల పరిషత్
    - గ్రామ పంచాయితీ
  - పట్టణ ప్రాంతం
    - నగర పంచాయితీ
    - మున్సిపల్ కౌన్సిల్
    - మున్సిపల్ కార్పొరేషన్

ముందు పాఠంలో మీరు ప్రభుత్వం అంటే ఏమిటి. ప్రభుత్వం ఏమి చేస్తుంది మరియు వివిధ స్థాయిల ప్రభుత్వాలు (కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక స్వపరిపాలన) ఏమిటో మీరు నేర్చుకున్నారు. ఈ పాఠంలో మీరు స్థానిక స్వపరిపాలన గురించి వివరంగా తెలుసుకోబోతున్నారు.

## Providing public amenities

In a village, one hand pump needs repair. In another part of the village, drainage water is spilling over, and the road is muddy. Who solves these problems? Whether it is roads, hand pumps or street lights, they belong to people in the village as they are public amenities. Who provides these amenities? Who takes care of their maintenance? For this purpose, we have panchayats in the rural areas and municipalities in urban areas.

### Think & Respond

Name the public amenities which are provided in your locality.

### Let's Do

Prepare a poster on public amenities in your locality as group activity.

### Do You Know

**Local self-government in India** refers to governmental jurisdictions below the level of the state. Article 40 of the Constitution of India addresses local self-governance. This article was included in the constitution as per the views of the Father of our nation Gandhiji. The Parliament of India made two amendments. 73rd amendment creating local self-governments in rural areas, and 74th amendment creating local self-governments in urban areas in 1992. According to these amendments government of Andhra Pradesh made Panchayat Raj Act 1994 which formed local self-governments in rural and urban areas in our state.

- The Chola Dynasty was famous for it's local self-governments.

## Local Self-Governments in Rural Areas

Andhra Pradesh Panchayat Raj Act 1994 established three tier local self-governments in rural areas. They are Grama Panchayat at village level, Mandal Praja Parishad at mandal level and Zilla Praja Parishad at District level.

## Village Level

To provide all the public amenities, there are two organs working at village level. They are: Grama Sabha and Grama Panchayat.

### Do You Know

Rajasthan is the first state that implemented local self government in 1959. It adopted the Panchayat Raj system first in India followed by Andhra Pradesh in the same year.

## పౌర సౌకర్యాలు కల్పించడం

గ్రామంలో ఒక ప్రాంతంలో చేతి పంపు మరమ్మత్తు చేయాలి. గ్రామంలోని మరొక ప్రాంతంలో మురికి కాలువ నిండి రోడ్డు పైకి నీరు వస్తుంది. ఇటువంటి సమస్యలను ఎవరు పరిష్కరిస్తారు? మురికి కాలువలైనా, చేతిపంపులైనా, వీధి దీపాలైనా, రోడ్లయినా ఇవన్నీ ప్రజలందరికీ సంబంధించినవి. వీటన్నింటినీ 'ప్రజా సౌకర్యాలు' అంటారు. ఈ సౌకర్యాలను ఎవరు కల్పిస్తారు? ఎవరు వీటిని నిర్వహిస్తారు? వీటి నిర్వహణ కోసమే గ్రామీణ ప్రాంతాల్లో పంచాయితీలు, పట్టణ ప్రాంతాలలో పురపాలక సంఘాలు ఉన్నాయి.

### ఆలోచించండి-స్పందించండి

మీ ప్రాంతంలో కల్పించే ప్రజా సౌకర్యాలను రాయండి.

### ఇవి చేద్దాం

జట్టు కృత్యంగా మీ ప్రాంతంలోని ప్రజా సౌకర్యాలపై పోస్టర్‌ను తయారుచేయండి.

### మీకు తెలుసా ?

భారతదేశంలో స్థానిక స్వపరిపాలన, రాష్ట్ర స్థాయి కంటే దిగువన ఉన్న ప్రభుత్వ అధికార పరిధిని సూచిస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 40 స్థానిక స్వపరిపాలనను సూచిస్తుంది. ఈ ఆర్టికల్ మన జాతిపిత గాంధీజీ అభిప్రాయాలకు అనుగుణంగా రాజ్యాంగంలో చేర్చబడింది. భారత పార్లమెంట్ రెండు సవరణలు చేసింది. 1992 వ సంవత్సరంలో చేయబడిన 73వ రాజ్యాంగ సవరణ గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక స్వపరిపాలనను, 74వ సవరణ పట్టణ ప్రాంతాల్లో స్థానిక స్వపరిపాలనలను ఏర్పాటు చేశాయి. ఈ సవరణల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టం 1994ను చేసి రాష్ట్రంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో స్థానిక స్వపరిపాలనను ఏర్పాటు చేసింది.

- చోళ సామ్రాజ్యంలోని స్థానిక స్వపరిపాలన ప్రసిద్ధి చెందింది.

## గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక స్వపరిపాలన

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 గ్రామీణ ప్రాంతాల్లో రెండు అంచెల స్థానిక స్వపరిపాలనలను ఏర్పాటు చేసింది. అవి గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ, మండల స్థాయిలో మండల ప్రజా పరిషత్ మరియు జిల్లా స్థాయిలో జిల్లా ప్రజా పరిషత్.

## గ్రామ స్థాయి

అన్ని ప్రజా సౌకర్యాలను కల్పించడానికి గ్రామ స్థాయిలో మూడు విభాగాలు పనిచేస్తున్నాయి. అవి: గ్రామసభ, గ్రామ పంచాయితీ.

### మీకు తెలుసా ?

1959 సంవత్సరంలో స్థానిక స్వపరిపాలనను అమలు చేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్. ఇది భారతదేశంలో మొదట పంచాయితీ రాజ్ విధానాన్ని అవలంబించింది, తరువాత ఆంధ్రప్రదేశ్ అదే సంవత్సరంలో అమలుచేసింది.

**Local self-government at village level**

- **Grama Sabha** — It consists of all voters in a panchayat
- **Grama Panchayat** — It consists of Sarpanch and ward members in panchayat

This is the general body at village level. The **'Grama sabha'** consists of all the voters in a village. This is the symbol of direct democracy. The grama sabha is expected to review the functioning of the gram panchayat and participate in taking decisions about village welfare. It is presided over by the President / Sarpanch of the village.



Fig: 10.1 Grama Sabha

## Let's Do

- If you live in a village, visit your grama sabha and make a report.

Grama Panchayat is formed with Sarpanch and Ward members. It is formed through elections. It is presided over by the President or Sarpanch of the village.



Fig: 10.2 Grama Panchayat

## Think & Respond

- Write the similarities and differences between Grama Sabha and Grama Panchayat?

## గ్రామ స్థాయిలో స్థానిక స్వపరిపాలన

- గ్రామ సభ
  - దీనిలో గ్రామ ఓటర్లు అందరూ సభ్యులుగా ఉంటారు.
- గ్రామ పంచాయితీ
  - ఇది సర్పంచ్, వార్డు సభ్యులతో ఏర్పడుతుంది.

గ్రామ స్థాయిలో ఇది సాధారణ సభ. గ్రామంలోని ఓటర్లు అందరు **గ్రామసభ** లో సభ్యులుగా ఉంటారు. ఇది ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి నిదర్శనం. గ్రామసభ గ్రామ పంచాయితీ పనితీరును సమీక్షిస్తుంది మరియు గ్రామ సంక్షేమం గురించి నిర్ణయాలు తీసుకోవడంలో పాల్గొంటుంది. గ్రామ సర్పంచ్ దీనికి అధ్యక్షత వహిస్తారు.



పటం : 10.1 గ్రామ సభ

### ఇవి చేద్దాం

- మీరు గ్రామంలో నివసిస్తుంటే, మీ గ్రామసభను సందర్శించి నివేదిక రూపొందించండి.

సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులతో గ్రామ పంచాయితీ ఏర్పడుతుంది. దీనిని ఎన్నికల ద్వారా ఏర్పాటు చేస్తారు. గ్రామ అధ్యక్షుడు లేదా సర్పంచ్ దీనికి అధ్యక్షత వహిస్తారు..



పటం: 10.2 గ్రామ పంచాయితీ సమావేశం

### ఆలోచించండి-స్పందించండి

- గ్రామ పంచాయితీ, గ్రామ సభల మధ్య పోలికలను రాయండి.

## Formation of Grama Panchayat

### Voter's List

All residents of a village who are 18 years old or above have to enroll their names in the voters list. Usually a Booth Level Officer (B.L.O.) visits every house to check whether there are any changes in the list.They also invite suggestions for any additions or deletions to the list.

### Think & Respond

- Give reasons, why additions or deletions to voters list become necessary?

## Wards

A village is usually divided into'wards' (streets or colonies) in such a way that all the wards have almost equal number of voters. Each ward elects one member to the village panchayat, called 'ward member'. This ensures that people from all localities of the village are represented. A panchayat will have at least five ward members and may have as many as twenty one ward members. Any person who is twenty one years age or above can contest the election.

## Reservations in Gram Panchayats

Earlier it was often very difficult for women to get elected as Ward member or Sarpanch. These bodies were therefore dominated by men. As a result, the needs and views of half of the population went unrepresented. Keeping these problems in mind, it has been decided by the Parliament that at least one third of all panchayat ward members and Sarpanches will be women which are reserved for them. In our state reservation to women extended to 50%.

Similarly, there is a reservation policy for SC, ST, BC to ensure that persons from all sections of the society are represented in the panchayat. Thus, panchayat functions as representative institutions of all people in the rural and tribal areas.

## Elections

Normally elections to gram panchayats take place once in every five years. During these elections, every voter casts two votes - one to elect the Ward member and another to elect the Sarpanch. The person who gets the maximum votes is declared to be elected.

## గ్రామ పంచాయితీ నిర్మాణం

### ఓటర్ల జాబితా

18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి వ్యక్తి గ్రామంలోని ఓటర్ల జాబితాలో తన పేరు నమోదు చేసుకుంటే అతడు/ ఆమె ఓటు వేయడానికి అర్హులు. సాధారణంగా ఒక బూత్ స్థాయి అధికారి (B.L.O.) ఎన్నికల ముందు ప్రతి ఇంటికీ వెళ్ళి ఓటర్ల జాబితాలో ఏమైనా మార్పులు అవసరమైతే చేస్తారు. అదే సమయంలో ఓటర్ల జాబితాలో పేరు నమోదుచేయడం గాని, తీసివేయడం గాని జరుగుతుంది.

### ఆలోచించండి-స్పందించండి

■ ఓటర్ల జాబితాలో కొత్తగా నమోదు చేయడం, తీసివేయడం ఎందుకు అవసరమో చెప్పగలరా ?

### వార్డులు

సాధారణంగా ప్రతి గ్రామాన్ని కొన్ని వార్డులు (వీధులు, కాలనీలు)గా విభజిస్తారు. ప్రతి వార్డులో ఓటర్ల సంఖ్య దాదాపు సమానంగా ఉంటుంది. ప్రతి వార్డు నుంచి ఒక సభ్యుడు గ్రామపంచాయితీకి ఎన్నికవుతారు. అతనిని "వార్డు సభ్యుడు" అని పిలుస్తారు. ఈ విధంగా ప్రతి వీధి / ప్రాంతం నుంచి ఒక వ్యక్తి గ్రామ పంచాయితీకి ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతి గ్రామ పంచాయితీకి జనాభాను బట్టి 5 నుంచి 21 మంది వరకు వార్డు సభ్యులుంటారు. 21 సంవత్సరాలు నిండిన వారు గ్రామ పంచాయితీ ఎన్నికలలో పోటీ చేయవచ్చు.

### గ్రామ పంచాయితీలో రిజర్వేషన్లు

ఇంతకుముందు మన సమాజంలో స్త్రీలు ఎన్నికలలో పోటీ చేయడం, వార్డు మెంబరు గానో, సర్పంచ్ గానో ఎన్నిక కావడం అంత సులభం కాదు. ఎందుకంటే స్థానిక సంస్థలలో పురుషుల ఆధిక్యం ఉంది. దీని వల్ల సగం జనాభాకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్ స్త్రీలకు స్థానిక సంస్థలలో 1/3 వంతు స్థానాలను కేటాయించింది. మన రాష్ట్రంలో మహిళలకు రిజర్వేషన్లు 50% కు పెంచడం జరిగింది.

అలాగే షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు, వెనుకబడిన తరగతులకు వారి జనాభా ప్రాతిపదిక ప్రకారం స్థానాలు కేటాయించారు. ఆ విధంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో ఈ సంస్థలలో అన్ని వర్గాలవారికీ ప్రాతినిధ్యం లభిస్తుంది.

### ఎన్నికలు

సాధారణంగా గ్రామ పంచాయితీకి ఎన్నికలు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. ఈ సమయంలో ప్రతి వార్డులో నివసించే వ్యక్తి (ఓటరుగా నమోదయిన వారు) రెండు ఓట్లు వేస్తారు. ఒక ఓటును వార్డు సభ్యుణ్ణి ఎన్నుకోవడానికి, రెండోది సర్పంచ్ ఎన్నికకు వినియోగిస్తారు. ఎక్కువ ఓట్లు వచ్చిన వారిని గెలిచినట్లు ప్రకటిస్తారు.

## Sarpanch

The Sarpanch is the head of the gram panchayat and has the responsibility of implementing all the decisions of the panchayat and looking after day to day functions of the panchayat. The Sarpanch is also responsible for the income and expenditure of the panchayat. As such, the Sarpanch has a lot of responsibility. In many villages, we see some active Sarpanches who have changed the fate of villages.

## Upa-Sarpanch

Sarpanch and ward members elect one of the ward members as the deputy or *upa*-Sarpanch through indirect election. The *Upa-Sarpanch* acts in the absence of the Sarpanch.

## The functions of Gram Panchayat

- The construction and maintenance of water sources, roads, drainage, school buildings and other common property resources.
- Levying and collecting local taxes.
- Executing government schemes related to generating employment in the village.




Fig: 10.3 Public amenities

## Source of funds for the Panchayat

- Collection of taxes on houses, market places etc.
- Grants-in-aid and loans from the state governments, Zilla Parishad and Mandal Parishad.
- Donations from local people.

### Do You Know

**Grama Sachivalayam (Village Secretariat)**

The system of grama sachivalayam was started on October 2nd, 2019 in our state. One grama sachivalayam is established per 2000 people. There are eleven Village Secretariat Functionaries (employees) in every Grama Sachivalayam. The main aim of grama sachivalayam is to provide government services to the public effectively, transparently and with accountability. The service delivery is done through grama volunteers appointed for a fixed number of households each.

## సర్పంచ్

సర్పంచ్ గ్రామ పంచాయితీకి పెద్ద. గ్రామానికి మొదటి పౌరుడు. గ్రామ పంచాయితీ నిర్ణయాలను అమలు చేసే బాధ్యత సర్పంచ్‌ది. రోజు వారి కార్యకలాపాలు కూడా సర్పంచ్ ఆధ్వర్యంలోనే జరుగుతాయి. గ్రామ పంచాయితీకి వచ్చే ఆదాయం వ్యయాలకు కూడా సర్పంచే బాధ్యత వహిస్తాడు. ఆ విధంగా సర్పంచ్ గ్రామ పంచాయితీలో చాలా బాధ్యతలు కలిగి ఉంటాడు. చాలా గ్రామాలలో సర్పంచ్ క్రియాశీలకంగా ఉండడం వల్ల అభివృద్ధి చెందిన విషయం మనకు తెలుసు.

## ఉప సర్పంచ్

ఎన్నికల తర్వాత సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి తమలో ఒకరిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకొంటారు. సర్పంచ్ లేనప్పుడు ఉప సర్పంచ్ ఆ బాధ్యతలు నిర్వహిస్తాడు.

## గ్రామ పంచాయితీ విధులు

- నీటి వనరులు, రోడ్లు, మురుగనీరు, పాఠశాల భవనాలు మరియు ఇతర ఉమ్మడి వనరుల నిర్మాణం మరియు నిర్వహణ.
- స్థానికంగా పన్నులు విధించటం మరియు వసూలు చేయడం.
- ఉపాధికి సంబంధించిన ప్రభుత్వ పథకాలను అమలు చేయడం.




పటం : 10.3 ప్రజా సౌకర్యాలు

## గ్రామ పంచాయితీ ఆర్థిక వనరులు

- ఇళ్ళు, మార్కెట్ స్థలాలు మొదలైన వాటిపై పన్నులు వసూలు.
- రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్‌ల నుండి మంజూరయ్యే నిధులు మరియు రుణాలు.
- స్థానిక ప్రజల నుండి విరాళాలు.

### మీకు తెలుసా

**గ్రామ సచివాలయం**

మన రాష్ట్రంలో అక్టోబర్ 2, 2019 సంవత్సరములో గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రారంభించబడింది. ప్రతి 2000 మందికి ఒక గ్రామ సచివాలయం ఏర్పాటు చేయబడింది. ప్రతి గ్రామ సచివాలయంలో 11 మంది గ్రామ నిర్వాహకులు (ఉద్యోగులు) ఉంటారు. గ్రామ సచివాలయం యొక్క ప్రధాన లక్ష్యం ప్రజలకు సమర్థవంతంగా, పారదర్శకంగా మరియు జవాబుదారీతనంతో ప్రభుత్వ సేవలను అందించడం. సేవలు గ్రామ వాలంటీర్ల ద్వారా వారికి కేటాయింపబడిన ఇళ్ళకు అందించడం జరుగుతుంది.

### Let's Do

- With the help of your teacher / parents, try to know the services provided by the grama volunteers.

## Mandal and Zilla Parishad

In the previous section, we read about grama panchayat. About 20-40 gram panchayats come under a Mandal Parishad. All the Mandal parishads in the district come under the Zilla Parishad. The members of the Mandal Parishad Territorial Constituencies (MPTCs) are elected directly by the voters. Some members of Mandal Parishad are nominated (Co-opted members). The MPTCs elect one member among them as Mandal President and one as vice president through indirect election. The Zilla Parishad members are elected from Zilla Parishad Territorial Constituencies (ZPTCs) by voters directly. Some members of Zilla Parishad are nominated (Co-opted members). The ZPTCs elect one member among them as Zilla Parishad Chairman and one as vice chairman through indirect election. The Zilla Parishad and the Mandal Parishad coordinate the activities of the Panchayats in the district and the mandal, approve their plans and allocate the funds.

### Think & Respond

- Who is your MPTC and ZPTC ?
- How many mandals are there in your district ?

## Local Self Government in Urban Areas

A city or town is much bigger than village in terms of population and extent in area. Providing public amenities in towns and cities is a very complex job and it needs a large organisation. They are called urban local bodies. There are three kinds of municipal bodies depending upon the size of the population.

**Notified Area Council (NAC): (Nagar Panchayat)**
20,000 to 40,000 people

**Municipal Council:**
40,000 to 3,00,000 people

**Municipal Corporation:**
More than 3,00,000 people

### ఇవి చేద్దాం

- మీ ఉపాధ్యాయులు / తల్లిదండ్రుల సహాయంతో, గ్రామ వాలంటీర్లు అందించే సౌకర్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నించండి

## మండల పరిషత్, జిల్లా పరిషత్

ఇంతకు ముందు భాగంలో మనం గ్రామ పంచాయితీని గురించి చదువుకున్నాం. ప్రతి మండలంలో సుమారు 20 నుండి 40 గ్రామ పంచాయితీలు ఉంటాయి. జిల్లాలోని అన్ని మండల పరిషత్తులు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో పనిచేస్తాయి. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (MPTCs) సభ్యులను ఓటర్లు నేరుగా ఎన్నుకుంటారు. మండల పరిషత్‌లో కొందరు సభ్యులు ( కో - ఆప్టెడ్ సభ్యులు) నియమించబడతారు. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (MPTC) సభ్యులు తమలో ఒక సభ్యుడిని మండలాధ్యక్షునిగాను, మరొకరిని ఉపాధ్యాక్షుని గాను పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకుంటారు. జిల్లా పరిషత్ సభ్యులను జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ZPTCs) నుండి ఓటర్లు నేరుగా ఎన్నుకొంటారు. జిల్లా పరిషత్‌లో కొంత మంది సభ్యులు (కో - ఆప్టెడ్ సభ్యులు) నియమించబడతారు. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ZPTC) సభ్యులు తమలో ఒకరిని జిల్లా పరిషత్ ఛైర్మన్ గాను, మరొకరిని వైస్ ఛైర్మన్ గాను పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకొంటారు. జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ జిల్లాలోని పంచాయితీల కార్యకలాపాలను సమన్వయం చేస్తాయి. పంచాయితీల ప్రణాళికలను ఆమోదించి నిధుల కేటాయింపును సమన్వయపరుస్తాయి.

### ఆలోచించండి-స్పందించండి

- మీ మండల ప్రాదేశిక నియోజక వర్గ (MPTC) సభ్యులు మరియు జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ ( ZPTC) సభ్యులు ఎవరు ?
- మీ జిల్లాలో ఎన్ని మండలాలు కలవు ?

### పట్టణ ప్రాంతాలలో స్థానిక స్వపరిపాలన

జనాభా మరియు విస్తీర్ణం పరంగా నగరం లేదా పట్టణం గ్రామం కంటే చాలా పెద్దది. పట్టణాలు మరియు నగరాల్లో ప్రజా సౌకర్యాలు కల్పించడం చాలా కష్టమైన పని. కావున దీనికి పెద్ద సంస్థలు అవసరం. వాటిని పట్టణ స్థానిక సంస్థలు అంటారు. జనాభా పరిమాణాన్ని బట్టి మూడు రకాల పురపాలక సంస్థలు ఉన్నాయి.

**నగర పంచాయితీ :**

నోటిఫైడ్ ఏరియా కౌన్సిల్ (NAC): 20,000 నుండి 40,000 జనాభా

**పురపాలక సంఘం :**

40,000 నుండి 3,00,000 జనాభా

**మున్సిపల్ కార్పొరేషన్ :**

3,00,000 పైగా జనాభా

## Think & Respond

- List out the public amenities provided by the local body, in your area.

## Nagar Panchayat

Each Nagar Panchayat has a committee consisting of a chairman with ward councillors. Membership consists of a minimum of ten elected ward members and three nominated members. The NAC (Notified Area Council) members of the Nagar Panchayat are elected from the several wards of the Nagar Panchayat on the basis of adult franchise for a term of five years. There are seats reserved for Scheduled Castes, Scheduled Tribes, Backward Classes and women. The Councillors or Ward members are chosen by direct election from electoral wards in the Nagar Panchayat.

## Municipal Council

Each Municipality has a Municipal council with elected members who are known as "councillors" and nominated members. To constitute municipal council, area of municipality is divided into wards. The ward councillors are elected directly for every five years. These councillors and the other members of the council together choose the Municipal Chairman indirectly.

## Municipal Corporation

Each Municipal Corporation consists of elected members known as "Corporators" and nominated members. To constitute the Municipal Corporation, the area of Municipal Corporation is divided into divisions. The ward Corporators are elected directly for every five years. These Corporators and the other members of the Corporation together choose the Mayor of Municipal Corporation indirectly.



Fig: 10.4 Bhimili Municipal Office

## ఆలోచించండి-స్పందించండి

- మీ ప్రాంతంలో స్థానిక సంస్థలు కల్పించే ప్రజా సదుపాయాల జాబితాను రాయండి.

### నగర పంచాయితీ

ప్రతి నగర పంచాయితీలో వార్డు కౌన్సిలర్లు మరియు ఛైర్మన్‌తో ఒక కమిటీ ఉంటుంది. ప్రతి నగర పంచాయితీ కమిటీలో కనీసం పది మంది ఎన్నుకోబడిన వార్డు సభ్యులు మరియు ముగ్గురు నామినేటెడ్ సభ్యులు ఉంటారు. నగర పంచాయితీ నోటిఫైడ్ ఏరియా కమిటీ (N.A.C.) సభ్యులు ఆయా వార్డుల నుండి వయోజన ఓటు హక్కు ప్రాతిపదికన ఐదు సంవత్సరాలకొకసారి ఎన్నుకోబడతారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులకు మరియు మహిళలకు సీట్లు కేటాయించబడ్డాయి. కౌన్సిలర్లు లేదా వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా నగర పంచాయితీలోని వార్డుల నుండి ఎన్నుకోబడతారు.

### పురపాలక సంఘం

ప్రతి మున్సిపాలిటీలో ఎన్నిక కాబడిన సభ్యులు అయిన "కౌన్సిలర్లు" మరియు నామినేటెడ్ సభ్యులతో ఒక మున్సిపల్ కౌన్సిల్ ఉంటుంది. మునిసిపల్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేయడానికి గాను, మున్సిపాలిటీ యొక్క ప్రాంతాన్ని వార్డులుగా విభజిస్తారు. ప్రతి ఐదేళ్లకొకసారి వార్డు కౌన్సిలర్లను నేరుగా ఎన్నుకుంటారు. ఈ కౌన్సిలర్లు మరియు కౌన్సిల్ యొక్క ఇతర సభ్యులు కలిసి మున్సిపల్ ఛైర్మన్ ను పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకుంటారు.

### మున్సిపల్ కార్పొరేషన్

ప్రతి మున్సిపల్ కార్పొరేషన్ "కార్పొరేటర్లు" అని పిలువబడే ఎన్నుకోబడిన సభ్యులు మరియు నామినేటెడ్ సభ్యులను కలిగి ఉంటుంది. మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం, మున్సిపల్ కార్పొరేషన్ యొక్క ప్రాంతాన్ని విభాగాలుగా (వార్డులు) విభజిస్తారు. ప్రతి వార్డునుండి కార్పొరేటర్లు ప్రతి ఐదు సంవత్సరాలకు నేరుగా ఎన్నుకోబడతారు. ఈ కార్పొరేటర్లు మరియు ఇతర సభ్యులు కలిసి కార్పొరేషన్ మేయర్‌ను పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకొంటారు.



చిత్రం 10.4 భీమునిపట్నం పురపాలక సంఘం కార్యాలయం

## Do You Know

Do you know the oldest municipality in Andhra Pradesh? It is Bheemunipatnam (also know as Bhimili) Visakhapatnam District, which was established in 1861. It celebrated its $150^{th}$ anniversary in 2011. It is one of the oldest municipalities in India.

## How does the urban local bodies work?

The municipality has a lot of tasks to perform like water supply, street lighting, maintaining and building roads, drainage and garbage disposal, running schools, ration shops, hospitals etc., besides taking up new developmental works. Now, all this cannot be done by a few people or by the corporators or councillors alone. For this purpose, the municipalities employ a large number of workers, officers, clerks and accountants.

Each municipality has a number of departments, each headed by an officer who is responsible for the proper work of the staff related to that department. For example, there will be water supply department, electricity department, education department, garbage disposal department etc. You may be wondering as to what is the work of the councillors. The councillors keep in touch with the people of the ward to understand their needs and problems and discuss them in the municipality meetings.

In order to carry out different type of works the municipality has a number of committees and the councillors are assigned to these committees. The work of these committees is to review the functioning of the municipality department, and plan new works to be undertaken. They prepare proposals, which are discussed in the municipality meetings and place it for approval. These decisions are implemented by the officers and employees of the municipality. The ward councillors or corporators ensure that the needs of their wards are placed before the council when decisions are taken. Also, they keep in touch with the people of the ward who may take their problems to them.

## Let's Do

- How many Nagara Panchayats, Municipalities and Municipal Corporations are there in your district?

### మీకు తెలుసా ?

ఆంధ్రప్రదేశ్‌లోని మొదటి పురపాలక సంఘం గురించి మీకు తెలుసా? అది భీముని పట్నం పురపాలక సంఘం. దీనినే "భీమిలి" అని కూడా పిలుస్తారు. ఇది విశాఖపట్నం జిల్లాలో ఉంది. దీనిని 1861 లో స్థాపించారు. ఇది 2011 లో 150వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఇది భారతదేశంలోని పురాతన మునిసిపాలిటీలలో ఒకటి.

## పురపాలక సంఘం ఏ విధంగా పనిచేస్తుంది?

పురపాలక సంఘాలు చాలా పనులు చేస్తాయి. ఉదా: నీటి సరఫరా, వీధి దీపాలు, కొత్తరోడ్లు వేయడం, మరమ్మత్తులు, మురికి కాలువల మరమ్మత్తు, నిర్వహణ, చెత్తను తొలగించడం, పాఠశాలలను నడపడం, చౌకదుకాణాలు, ఆసుపత్రుల నిర్వహణ మొదలయినవే కాకుండా ఇంకా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేస్తాయి. ఇవన్నీ చేయడానికి మానవ వనరులు అవసరం చాలా ఉంది. కేవలం కౌన్సిలర్లు / కార్పొరేటర్ల వల్ల ఈ పనులు కావు. ఈ పనుల కోసం పురపాలక సంఘాలు చాలా మంది ఉద్యోగులను, అధికారులను, అకౌంటెంట్‌లను, గుమస్తాలను నియమిస్తుంది.

అలాగే ప్రతి మున్సిపాలిటీని ఎన్నో విభాగాలుగా విభజిస్తారు. ప్రతి విభాగానికి ఒక అధికారిని నియమించి ఆయనకు బాధ్యతలు అప్పచెపుతారు. ఉదాహరణకు నీటి సరఫరా విభాగం, విద్యుత్ సరఫరా విభాగం, విద్యా విభాగం, చెత్తను తొలగించే విభాగం మొదలయినవి పురపాలక సంఘంలో విభాగాలు. మరి కౌన్సిలర్లు ఏం చేస్తారు అని ఆశ్చర్యపోతున్నారా? నిజానికి కౌన్సిలర్లు ప్రజలతో ఎల్లప్పుడు కలిసి ఉండి వారి అవసరాలు, సమస్యలు పురపాలక సమావేశంలో చర్చిస్తారు.

వివిధ రకాల పనులు చేపట్టడానికి పురపాలక సంఘానికి కొన్ని కమిటీలు ఉంటాయి. వీటిలో కౌన్సిలర్లకు ముఖ్య భూమిక ఉంటుంది. ఈ కమిటీలు వివిధ విభాగాలు చేస్తున్న పనిని పరిశీలిస్తాయి. ఇది పురపాలక ప్రణాళికను కూడా తయారు చేస్తాయి. తరువాత ప్రతిపాదనలను తయారు చేసి, పురపాలక సంఘాల సమావేశంలో చర్చించి అన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఈ నిర్ణయాలను అధికారులు, ఉద్యోగులు అమలుపరుస్తారు. ప్రతి వార్డు కౌన్సిలర్ తన వార్డు సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తారు. అలా చేస్తూనే ప్రజలతో మమేకమై వాళ్ళ సమస్యలపట్ల సానుకూల దృక్పథం కలిగి ఉంటారు.

### ఇవి చేద్దాం

- మీ జిల్లాలో నగర పంచాయితీలు, పురపాలక సంఘాలు, మున్సిపల్ కార్పొరేషన్లు ఎన్ని కలవు?

## Funds for the Urban Local Bodies

Municipalities levy a number of taxes – like tax on houses, water and street light taxes, taxes on shops, film tickets, etc. However, the income from these taxes is not enough for the work of the municipalities and they depend upon grants from the government. The government allots funds for different projects (like road construction) and also for regular work of the municipalities.

### Let's Do

Visit nearby Municipal council/Municipal corporation and observe the functions. And make a poster or story board as Individual activity.

### Think & Respond

How is grama panchayat differ from municipality in its functioning?

### Let's Do

Fill the following table with the help of your teacher.

| Designation | Elected by | Direct / Indirect Election |
|---|---|---|
| Ward Member | | |
| Sarpanch | | |
| Upa-sarpanch | | |
| MPTC | | |
| ZPTC | | |
| Mandal Parishad President | | |
| Zilla Parishad Chairman | | |
| Municipal Chairman | | |
| Mayor | | |

## పురపాలక సంఘం - నిధులు

పురపాలక సంఘం ఎన్నో రకాల పన్నులను విధిస్తుంది. ఉదా: ఇంటి పన్ను, నీటి పన్ను, వీధి దీపాలపై పన్ను, దుకాణాలపై పన్ను, సినిమా టికెట్ల మీద పన్ను మొదలైనవి. పన్నుల మీద వచ్చే ఆదాయం పురపాలక సంస్థల పనులకు సరిపోదు. ఈ సంస్థ ప్రభుత్వం మంజూరు చేసే నిధులపై మీద ఆధారపడుతుంది. ప్రభుత్వం ఎన్నో రకాల పనులకు (రోడ్లు వేయడానికి, నీటి ట్యాంక్ నిర్మించడానికి, మున్సిపాలిటీ రోజువారీ పనులకు) నిధులను మంజూరు చేస్తుంది.

### ఇవి చేద్దాం

సమీపంలోని మున్సిపల్ కౌన్సిల్ / మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శించి, వాటి కార్యకలాపాలను పరిశీలించండి. మరియు పోస్టర్ లేదా స్టోరీ బోర్డ్‌ను వ్యక్తిగత కృత్యంగా రూపొందించండి

### ఆలోచించండి-స్పందించండి

గ్రామ పంచాయితీ దాని పనితీరులో మున్సిపాలిటీకి ఎలా భిన్నంగా ఉంటుంది.

### ఇవి చేద్దాం

మీ ఉపాధ్యాయుని సహాయంతో దిగువ పట్టికను పూర్తి చేయండి.

| హోదా | ఎవరు ఎన్నుకుంటారు | ప్రత్యక్ష / పరోక్ష ఎన్నిక |
|---|---|---|
| వార్డు మెంబర్ | | |
| సర్పంచ్ | | |
| ఉప సర్పంచ్ | | |
| MPTC | | |
| ZPTC | | |
| మండల అధ్యక్షులు | | |
| జిల్లా పరిషత్ ఛైర్మన్ | | |
| పురపాలక సంఘం ఛైర్మన్ | | |
| మేయర్ | | |

## Glossary

| | | |
|---|---|---|
| **Local Self-Government** | : | governmental jurisdictions below the level of the state. |
| **Grama Sabha** | : | general body in a grama panchayat |
| **Grama/Ward Sachivalayam** | : | the system, to provide all government services to the people in their locality. |
| **Village functionaries** | : | the employees in the grama sachivalayam. |
| **Public Amenities** | : | the facilities provide by the government. |
| **Municipal Council** | : | the governing body in a municipality. |
| **Municipal Corporation** | : | the governing body in a municipal corporation. |
| **Councillor** | : | ward representative in municipal council. |
| **Corporator** | : | ward representative in municipal corporation. |

## Improve Your Learning

1. What are the differences between Grama Sabha and Grama Panchayat?
2. Suppose you are a representative in your local government body, what issues would you raise?
3. Do you think common people are able to participate in the process of decision making in your panchayat or municipality? Give some examples to illustrate your answer.
4. Do you think panchayats should raise more tax from the village to carry out development works or depend upon government funds?
5. What challenges do the Sarpanch face in carrying out their work?
6. What are the public amenities provided by a municipality but not by a panchayat?
7. Geethika says that her street tap gives water only for half an hour and several people queue up to fill their buckets. What would you advise her to do to solve this problem?
8. Frame a few questions to ask the local corporator / councillor to know the details of work done by the Municipality.

## పదకోశం

| | | |
|---|---|---|
| స్థానిక స్వపరిపాలన | : | రాష్ట్రస్థాయి కంటే దిగువున ఉన్న ప్రభుత్వ అధికార పరిధిని ఇది సూచిస్తుంది. |
| గ్రామసభ | : | గ్రామస్థాయిలో సాధారణ సభ. |
| గ్రామ / వార్డు సచివాలయం | : | ప్రజలకు వారు నివసిస్తున్న ప్రాంతంలోనే ప్రభుత్వ సేవలను అందించే వ్యవస్థ. |
| గ్రామ కార్యనిర్వాహకులు | : | గ్రామ సచివాలయంలోని ఉద్యోగులు. |
| ప్రజా సదుపాయాలు | : | ప్రభుత్వంచే కల్పించబడిన సౌకర్యాలు. |
| పురపాలక సంఘం | : | మున్సిపాలిటీ యొక్క పరిపాలన సంస్థ. |
| మున్సిపల్ కార్పొరేషన్ | : | మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిపాలన సంస్థ. |
| కౌన్సిలర్ | : | పురపాలక సంఘంలో వార్డు ప్రతినిధి. |
| కార్పొరేటర్ | : | మున్సిపల్ కార్పొరేషన్‌లో వార్డు ప్రతినిధి. |

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి.

1. గ్రామ సభ మరియు గ్రామ పంచాయితీ మధ్య తేడాలు ఏమిటి?
2. మీరు మీ స్థానిక ప్రభుత్వ సంస్థలో ప్రతినిధి అయితే మీరు ఏ సమస్యలు ప్రస్తావిస్తారు?
3. మీ పంచాయితీ / మున్సిపాలిటీలో సామాన్య ప్రజలు ఏ సమస్యపైన అయినా నిర్ణయం తీసుకోవడంలో పాలుపంచుకొంటున్నారా? కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.
4. అభివృద్ధి కార్యక్రమాలు జరపడానికి పంచాయితీలు పన్నులు పెంచాలా, లేదా ప్రభుత్వ నిధుల మీద ఆధారపడాలా? మీ అభిప్రాయం తెలపండి.
5. అంకితభావంతో పనిచేసే సర్పంచులు ఎదుర్కొనే సవాళ్ళను వివరించండి.
6. పురపాలక సంఘం కల్పిస్తున్న ఏయే పౌర సౌకర్యాలను గ్రామ పంచాయితీ కల్పించటం లేదు?
7. గీతిక ఉన్న వీధిలో కొళాయి నుంచి నీరు అర గంట కూడా రాదు. అందువల్ల చాలా మంది బకెట్లు నింపుకోవడానికి వరుసలో నిలుచుంటారు. ఆమె సమస్య పరిష్కారం కావటానికి మీరు గీతికకు ఏ విధమైన సలహాఇస్తారు?
8. స్థానిక కార్పొరేటర్ / కౌన్సిలర్‌ను కలిసి పురపాలక సంఘం చేసే పనుల గురించి తెలుసుకోవడానికి గాను కొన్ని ప్రశ్నలను తయారుచేయండి.

9. Locate the following municipalities and municipal corporations in Andhrapradesh

i. Visakhapatnam    ii .Vijayawada    iii. Bheemunipatnam

iv. Kadapa    v. Anantapuram    vi. Tirupati



T8A5Y2

## Project Work

1. Visit your nearby Grama Sachivalayam/ Ward Sachivalayam and interview the functionaries of Sachivalayam and make a report.
2. Make poster on different public amenities which are provided by Local self governments.

9. దిగువ ఇవ్వబడిన పురపాలక సంఘాలను, మున్సిపల్ కార్పొరేషన్‌లను ఆంధ్రప్రదేశ్ పటంలో గుర్తించండి.

i. విశాఖపట్నం ii. విజయవాడ iii. భీమునిపట్నం

iv. కడప v. అనంతపురం vi. తిరుపతి



U4A9A1

## ప్రాజెక్టు పని

1. మీ సమీప గ్రామ సచివాలయం / వార్డ్ సచివాలయంను సందర్శించి, సచివాలయం యొక్క కార్యనిర్వాహకులను ఇంటర్వ్యూ చేసి ఒక నివేదికను తయారుచేయండి.
2. స్థానిక సంస్థలు కల్పించే వివిధ ప్రజా సౌకర్యాలపై పోస్టర్‌ను రూపొందించండి.




CHAPTER 11

# Indian Culture, Languages and Religions

## Learning Outcomes

**The students will be able to**

- know the concept of culture.
- discuss the basic idea and central values of the religions.
- understand how did the language evolve.
- participate in discussions on the concept of unity in diversity.

P7J5H9

**Indian Culture, Languages and Religions**

- Indian Culture
  - Traditions and Customs
- Language
  - Development of script
- Religions
  - Hinduism, Jainism, Buddhism, Christianity, Islam, Sikhism
- Unity in diversity






# అధ్యాయం 11

# భారతీయ సంస్కృతి, భాషలు మరియు మతాలు

V7Y4Y1

## అభ్యసన ఫలితాలు

**విద్యార్థులు...**

- సంస్కృతి అనే భావన గురించి తెలుసుకుంటారు.
- మతాల మూల సూత్రాలు మరియు విలువల గురించి చర్చిస్తారు.
- భాష ఎలా ఆవిర్భవించిందో అర్థం చేసుకోగలుగుతారు.
- భిన్నత్వంలో ఏకత్వం అనే అంశంపై చర్చలో పాల్గొంటారు.

**భారతీయ సంస్కృతి, భాషలు మరియు మతాలు**

| భారతీయ సంస్కృతి | భాషలు | మతాలు | భిన్నత్వంలో ఏకత్వం |
|---|---|---|---|
| ఆచారాలు మరియు సంప్రదాయాలు | లిపి అభివృద్ధి | హిందూ మతం, జైన మతం, బౌద్ధ మతం, క్రైస్తవ మతం, ఇస్లాం మతం, సిక్కు మతం. | |



India is a vast country. It includes the people of many religions, castes, tribes, languages, dance, music, architecture, food, dress, customs and beliefs. India has the greatest heritage and culture. It is unique. It has a special identity in the world. Traditions differ from one place to another in India. It is a combination of several customs and traditions. In this chapter we are going to discuss the different cultures, languages and religions in India.

## The concept of Culture

Culture is a continuous process which we inherit from past generations to create a new set of organisation and is transmitted to the future generations. It is a precious possession and a unique asset. It is a continuous and never-ending process, as the societies evolve.

The meaning of culture is wide and comprehensive. Culture constitutes knowledge, beliefs, arts, morals, law, customs and any other capabilities and habits acquired by humans as members of society. Culture is a way of life of the people living in a society. Essential core of culture lies in the traditional ideas transmitted within a group.

## Indian Culture

Unity in diversity is one major feature of Indian culture which makes it unique. Indian culture is composite and dynamic. The causes for this diversity are :

1. Vastness of the country
2. Intermingling among various ethnic groups.
3. Variations in physical and climatic features.



Fig 11.1 Culture

Though there are so many diversities in India, people feel that they are all Indians. This is the feeling of oneness and this is called "Unity in Diversity". The culture of India is very ancient. It began about 5,000 years ago. However, the Indians made significant advances in yoga, architecture, mathematics, astronomy and medicine.

The Harappan people worshipped Mother goddess and Pashupati (Lord Siva). With the advent of the Aryans, a new culture emerged. The Aryans worshipped Gods like Indra, Surya, Varuna, Yama. The symbol of Swastik was also worshipped. They worship Gods through the rituals like 'yagnas', 'yagas' and 'meditation'.

భారతదేశం సువిశాలమైనది. మన దేశంలో అనేక మతాలు, కులాలు, తెగలు, భాషలు, నృత్యరీతులు, సంగీతం, శిల్పకళలు, ఆహారం, వేషధారణ, ఆచారాలు మరియు సంప్రదాయాలు కలవు. భారతదేశానికి గొప్ప సంస్కృతి మరియు వారసత్వం కలదు. ఇది ఒక విభిన్నమైనది. ప్రపంచంలో దీనికి ఒక ప్రత్యేక గుర్తింపు కలదు. భారతదేశంలో సంప్రదాయాలు ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి వేరు వేరుగా ఉంటాయి. ఇది అనేక ఆచార సంప్రదాయాల సమ్మిళితం. ఈ అధ్యాయంలో మనం వివిధ భారతీయ సంస్కృతులు, భాషలు మరియు మతాల గురించి తెలుసుకుందాం.

## సంస్కృతి భావన

ఒక కొత్త వ్యవస్థని సృష్టించుకోవడం కోసం ముందు తరాల వారసత్వాన్ని అందిపుచ్చుకుని దానిని భావితరాలకు అందించడానికి జరిగే నిరంతర ప్రక్రియే సంస్కృతి. ఇది ఒక విలువైన మరియు ప్రత్యేకమైన సంపద. సామాజిక పరిణామంలో నిరంతరంగా కొనసాగే ప్రక్రియ

'సంస్కృతి' అను పదం యొక్క అర్థం విస్తృతమైనది, సమగ్రమైనది. సమాజంలో సభ్యులుగా మానవుడు సంపాదించిన జ్ఞానం, నమ్మకాలు, కళలు, నీతులు, చట్టం, ఆచారాలు, అలవాట్లు, ఇతర సామర్థ్యాలలో సంస్కృతి ఉంటుంది. సంస్కృతి అనేది సమాజంలో నివసించే ప్రజల జీవనవిధానం. సంస్కృతి యొక్క ముఖ్యాంశం సమూహంలో ప్రసారం చేయబడిన సంప్రదాయ ఆలోచనల మీద ఆధారపడి ఉంది.

## భారతీయ సంస్కృతి

భారతీయ సంస్కృతిని ఒక ప్రత్యేకమైనదిగా పిలవడానికి 'భిన్నత్వంలో ఏకత్వం' ప్రముఖమైనది. భారతీయ సంస్కృతి క్రియాశీలకం మరియు సమ్మిళితం.

**భిన్నత్వానికి గల కారణాలు :**

1. విశాలమైన దేశం.
2. అనేక జాతుల అనుసంధానం.
3. భౌగోళిక మరియు శీతోష్ణస్థితి అంశాలలో తేడాల కారణంగా వైవిధ్యం.

ఎన్ని వైవిధ్యాలు ఉన్నప్పటికీ దేశ ప్రజలందరూ తామంతా భారతీయులమని భావిస్తారు. ఈ ఏకత్వ భావననే 'భిన్నత్వంలో ఏకత్వం' అని అంటారు. భారతీయ సంస్కృతి చాలా పురాతనమైనది. ఇది దాదాపు ఐదు వేల సంవత్సరాల పూర్వమే ప్రారంభమైంది. అయినప్పటికీ భారతీయులు యోగా, వాస్తుశాస్త్రం, గణితం, ఖగోళ శాస్త్రం మరియు వైద్యశాస్త్రాలలో గణనీయమైన పురోగతి సాధించారు.




పటం 11.1 సంస్కృతి

హరప్పా నాగరికతలోని ప్రజలు అమ్మతల్లిని మరియు పశుపతి (శివుడు) ని పూజించారు. ఆర్యుల రాకతో ఒక నూతన సంస్కృతి ప్రారంభమైంది. ఆర్యులు ఇంద్రుడు, సూర్యుడు, వరుణుడు, యముడు వంటి దేవుళ్లను పూజించేవారు. స్వస్తిక్ గుర్తును కూడా పూజించేవారు. 'యజ్ఞాలు', 'యాగాలు' వంటి క్రతువులు మరియు 'ధ్యానం' ద్వారా దేవతలకు పూజలు నిర్వహించేవారు.

The Vedas were carried from one generation to the other through oral tradition. As centuries passed, the people migrated to the southern parts of India from the Sindhu region. Later a new culture emerged.

In the later periods very big temples were built. The art, architecture and paintings were found at many temples. The vedic traditions and different customs continue till today.



Fig 11.2 Pashupati Seal found at Mohenjo -daro

## Language

Language is a medium of communication. Man is the only living being on the earth who uses language. We think, understand and communicate with the help of the language. Learning became easier with the evolution of language. There is a close relationship between language and culture.

### Think & Respond

- There are many languages in India. What is the need of a language? How did the languages evolve?

### Let's Do

- Invite a friend of other language and interact with him/her.



Fig 11.3 Paintings of prehistoric age on the walls and ceilings of caves

మౌఖిక సంప్రదాయం ద్వారా వేదాలను ఒక తరం నుండి మరొక తరానికి తీసుకువచ్చారు. శతాబ్దాలు గడిచేకొద్దీ, ప్రజలు సింధు ప్రాంతం నుండి భారతదేశం యొక్క దక్షిణ ప్రాంతాలకు వలస వచ్చారు. తరువాత కొత్త సంస్కృతి ఉద్భవించింది.

తరువాతి కాలంలో చాలా పెద్ద దేవాలయాలు నిర్మించబడ్డాయి. అనేక దేవాలయాలలో కళ, వాస్తుశిల్పం మరియు చిత్రాలు కనుగొనబడ్డాయి. వేద సంప్రదాయాలు మరియు విభిన్న ఆచారాలు ఈ రోజు వరకు కొనసాగాయి.



పటం 11.2 మొహంజో-దారో వద్ద కనుగొనబడిన పశుపతి ముద్ర

## భాష

భాష ఒక ప్రసార మాధ్యమం. భూమిపై భాషను ఉపయోగించే జీవి మనిషి మాత్రమే. మనం భాష సహాయంతో ఆలోచిస్తాం, అర్థం చేసుకుంటాం మరియు ఇతరులకు తెలియచేస్తాం. భాష పరిణామం చెందడం వల్ల నేర్చుకోవడం సులభం అయింది. భాష మరియు సంస్కృతుల మధ్య సన్నిహిత సంబంధం ఉంది.

### ఆలోచించండి-స్పందించండి

- భారతదేశంలో అనేక భాషలు కలవు. భాష అవసరం ఏమిటి? భాషలు ఎలా పరిణామం చెంది ఉంటాయి?

### ఇవి చేద్దాం

- ఇతర భాషకు చెందిన మీ స్నేహితుడిని ఆహ్వానించండి మరియు అతనితో / ఆమెతో సంభాషించండి.



పటం 11.3 గుహల గోడలు మరియు పైకప్పులపై చరిత్ర పూర్వ యుగం నాటి చిత్రాలు.

The Script helps us to read and write. People wrote on clothes, leaves, barks, etc. in the olden days. They used pins to write on the dried leaves. Initially they drew pictures and symbols. Gradually the script developed. Ashoka used the "Brahmi script" in all his inscriptions.

### Do You Know

## How the script developed?



Fig 11.4 Kharosthi Script



Fig 11.5 Indus Script



Fig 11.6 Birch bark manuscript



Fig 11.7 Palm-leaf manuscript



Fig 11.8 Brahmi script



Fig 11.9 Inscriptions during Krishnadevaraya 1516

The popular epics Valmiki Ramayana and Vyasa Mahabharatha were written in Sanskrit. Due to the emergence of language, the famous writings came into existence. Aryabhatta wrote a book called *'Aryabhattiyam'*. *'Charaka Samhita'* and *'Sushruta Samhita'* are the books that laid the foundation for Ayurveda. *Sushruta Samhita* focuses on surgery.

### Think & Respond

- Try to read the inscription of Krishnadevaraya 1516. Take the help of your teacher to understand this inscription.

లిపి మనం చదవడానికి మరియు రాయడానికి ఉపయోగపడుతుంది. ప్రజలు పురాతన కాలంలో బట్టలు, ఆకులు, చెట్ల బెరడు మొదలైన వాటిపై రాసేవారు. ఎండిన ఆకులపై రాయడానికి వారు సూది వంటి వాటిని ఉపయోగించేవారు. ప్రారంభంలో వారు బొమ్మలు మరియు గుర్తులను గీసేవారు. క్రమక్రమంగా లిపి అభివృద్ధి చెందింది. అశోకుడు వేయించిన అన్ని శాసనాల్లోనూ 'బ్రాహ్మీ' లిపిని ఉపయోగించాడు.

### మీకు తెలుసా ?

### లిపి ఎలా అభివృద్ధి చెందింది?



పటం 11.4 కరోష్టి లిపి



పటం 11.5 సింధూ నాగరికత లిపి



పటం 11.6 బిర్చ్ బెరడుపై రాయబడినది



పటం 11.7 తాటి ఆకుపై రాయబడినది



పటం 11.8 బ్రాహ్మీ లిపి



పటం 11.9 1516 కాలంనాటి కృష్ణదేవరాయలు శాసనం

ప్రసిద్ధ పురాణాలైన వాల్మీకి రామాయణం మరియు వ్యాస మహాభారతం సంస్కృతంలో రాయబడ్డాయి. భాష అభివృద్ధి చెందటం వల్ల ప్రసిద్ధ రచనలు ఉనికిలోకి వచ్చాయి. ఆర్యభట్ట 'ఆర్యభట్టీయం' అనే పుస్తకం రాశారు. ఆయుర్వేదానికి పునాది వేసిన పుస్తకాలు 'చరక సంహిత' మరియు 'సుశ్రుత సంహిత'. శస్త్రచికిత్సలపై రాయబడిన గ్రంథమే సుశ్రుత సంహిత.

### ఆలోచించండి-స్పందించండి

- 1516 కాలంనాటి కృష్ణదేవరాయలు శాసనాన్ని చదవడానికి ప్రయత్నించండి. మీ ఉపాధ్యాయుని సహాయంతో శాసనంలో ఏముందో అర్థంచేసుకోండి.

## Do You Know

The official languages of India are Hindi and English. Dear Students observe how the word "India" can be written in many Indian languages.

## Do You Know

There are 26 letters in English and 56 in Telugu. How many letters are there in Tamil, Kannada, Malayalam and Odiya?




Fig 11.10 Major Indian Languages




Fig 11.11 Languages on Indian currency




Map 11.1 Major languages of India

| LANGUAGE | INDIA |
|---|---|
| Telugu | భారతదేశం |
| Hindi | भारत |
| English | India |
| Urdu | ہندوستان |
| Tamil | இந்தியா |
| Malayalam | ഇന്ത്യ |
| Kannada | ಭಾರತ |
| Gujarati | ભારત |
| Punjabi | ਭਾਰਤ |

Fig 11.12 Different languages in India

## Do You Know

- India is called a secular country. Why?

## మీకు తెలుసా ?

- భారత అధికార భాషలు హిందీ మరియు ఇంగ్లీష్. ప్రియమైన విద్యార్థులారా "ఇండియా" అనే పదాన్ని అనేక భారతీయ భాషలలో ఎలా రాయవచ్చో గమనించండి.

## మీకు తెలుసా ?

- ఇంగ్లీషులో 26, తెలుగులో 56 అక్షరాలు కలవు. తమిళం, కన్నడ, మలయాళం, ఒడియాలో ఎన్ని అక్షరాలు కలవు?




పటం 11.10 ప్రధాన భారతీయ భాషలు




పటం 11.11 కరెన్సీపై ముద్రించబడిన భారతీయ భాషలు




పటం 11.1 భారతదేశంలోని ప్రధాన భాషలు

| భాష | INDIA |
|---|---|
| తెలుగు | భారతదేశం Bharatadesam |
| హింది | भारत Bhaarat |
| ఇంగ్లీష్ | India |
| ఉర్దూ | ہندوستان |
| తమిళం | இந்தியாவில் Intiyavil |
| మళయాళం | ഇന്ത്യ Intya |
| కన్నడ | ಭಾರತ Bharata |
| గుజరాతి | ભારત Bharata |
| పంజాబి | ਭਾਰਤ Bharata |

పటం 11.12 భారతదేశంలో వివిధ భాషలు

## మీకు తెలుసా ?

- భారతదేశాన్ని లౌకిక దేశం అంటారు. ఎందుకు?

| The Indian Constitution recognised 22 languages (8th Schedule) | | |
|---|---|---|
| 1. Assamese<br>2. Bengali<br>3. Bodo<br>4. Dogri<br>5. Gujarati<br>6. Hindi<br>7. Kannada<br>8. Kashmiri | 9. Konkani<br>10. Maithili<br>11. Malayalam<br>12. Meitei (Manipuri)<br>13. Marathi<br>14. Nepali<br>15. Odia | 16. Punjabi<br>17. Sanskrit<br>18. Santali<br>19. Sindhi<br>20. Tamil<br>21. Telugu<br>22. Urdu |

## Religion

Inspite of having many religions in India, Indians live together. Where the people live, there some form of customs and traditions begin. These customs and traditions depend on the resources, environment, climatic conditions and so on. The religious beliefs of today are also based on such ritualistic traditions. But there are some common beliefs in all the societies throughout the world such as rites and rituals. Religion is a spiritual belief. It teaches a set of practices to live an enriched life.

## Belief systems in the ancient days

The known history of religion began several thousand years ago. We know a little about hunter-gatherers and their religious beliefs from their paintings and some burials. They painted hunting scenes on the rocks. They believed that the forests and wild animals were sacred. Thus, they worshipped the nature. Even today, we find similar customs and traditions in some tribes.

### Think & Respond

- Discuss some customs and traditions of our ancestors which help to protect our health and hygiene.

The Indian sub-continent is the birth place of a number of famous religions; namely Hinduism, Buddhism, Jainism, Sikhism etc. Religion in India is characterised by a diversity of religious beliefs and practices. In spite of all such diversity, India still remain as a secular country.

### Let's Do

- Meet the heads of different religions. Collect the theme and practices of the particular religion. Discuss in the classroom.

| భారత రాజ్యాంగం 22 భాషలను గుర్తించింది (8 వ షెడ్యూల్) | | |
|---|---|---|
| 1. అస్సామీ<br>2. బెంగాలీ<br>3. బోడో<br>4. డోగ్రి<br>5. గుజరాతీ<br>6. హిందీ<br>7. కన్నడ<br>8. కాశ్మీరీ | 9. కొంకణి<br>10. మైథిలి<br>11. మలయాళం<br>12. మైటేయి (మణిపురి)<br>13. మరాఠీ<br>14. నేపాలీ<br>15. ఒడియా | 16. పంజాబీ<br>17. సంస్కృతం<br>18. సంతాలి<br>19. సింధి<br>20. తమిళం<br>21. తెలుగు<br>22. ఉర్దు |

## మతం

భారతదేశంలో అనేక మతాలు ఉన్నప్పటికీ, భారతీయులంతా కలిసిమెలిసి జీవిస్తున్నారు. ఎక్కడైతే ప్రజలు నివాసముంటారో, అక్కడ కొన్ని రకాల ఆచారాలు మరియు సంప్రదాయాలు ప్రారంభమవుతాయి. ఈ ఆచారాలు మరియు సంప్రదాయాలు వనరులు, పర్యావరణం, వాతావరణ పరిస్థితులు మొదలైన వాటిపై ఆధారపడి ఉంటాయి. నేటి మత విశ్వాసాలు కూడా ఇటువంటి ఆచార సంప్రదాయాలపై ఆధారపడి ఉన్నాయి. అయినప్పటికీ ప్రపంచంలోని అన్ని సమాజాల్లోనూ కొన్ని ఆచారవ్యవహారాలు సాధారణంగా ఉన్నాయి. మతం అనేది ఒక ఆధ్యాత్మిక చింతన. ఇది సుఖమయ జీవితం గడపడానికి కొన్ని విలువలను పాటించమని బోధిస్తుంది.

## పురాతన కాలంనాటి నమ్మకాలు

మనకు తెలిసిన మత చరిత్ర వేల సంవత్సరాల క్రితమే ప్రారంభమైంది. మన పూర్వీకుల మత విశ్వాసాల గురించి వారు గీసిన బొమ్మలు మరియు ఖననానికి ఉపయోగించిన వస్తువుల నుండి మనం తెలుసుకోగలిగాం. వారు రాళ్ళపై వేట దృశ్యాలను చిత్రించారు. అడవులు, అడవిలోని జంతువులు పవిత్రమైనవిగా వారు విశ్వసించారు. అందువల్లే, వారు ప్రకృతిని ఆరాధించారు. నేటికీ, కొన్ని తెగలలో ఇలాంటి ఆచారాలు మరియు సంప్రదాయాలు మనకు కనిపిస్తున్నాయి.

### ఆలోచించండి-స్పందించండి

- మన ఆరోగ్యం మరియు పరిశుభ్రతను పెంపొందించడంలో సహాయపడుతున్న మన పూర్వీకుల ఆచారాలు మరియు సంప్రదాయాలపై చర్చించండి.

భారత ఉపఖండం అనేక ప్రసిద్ధ మతాలకు పుట్టినిల్లు. హిందూ మతం, బౌద్ధమతం, జైన మతం, సిక్కు మతం మొదలగునవి ఇందుకు ఉదాహరణలు. భారతదేశంలోని మతాల విశ్వాసాలు మరియు ఆచారాలలో వైవిధ్యం కలదు. అయినప్పటికీ, భారతదేశం ఒక “లౌకిక దేశంగా” పిలువబడుతున్నది.

### ఇవి చేద్దాం

- వివిధ మత పెద్దలను కలవండి. ఆయా మతాల సారాంశాన్ని మరియు వారి పద్ధతులను తెలుసుకోండి. వాటి గురించి తరగతి గదిలో చర్చించండి.

## Hinduism



Fig 11.10 Symbol of Hinduism

Hinduism is the world's oldest religion. It is a way of life and also called *'Sanatana dharma'*. The term 'Hindu' derives from the word 'Sindhu'. It is based on the principles of universal truth. Hinduism has many forms of worship. God can be realised through many paths. It also says God exists in all living and non living things.

Vedas, Upanishads, Bhagavad-Gita, Ramayana, Mahabharata are some of the sacred books of the Hindus. Vishnu, Siva, Sakthi, Rama, Krishna etc., are the Gods worshipped by the Hindus. Pongal / Sankranthi, Dusserah, Diwali etc., are some festivals celebrated by the Hindus. Hindus visit many temples in India like Amarnath, Badrinath, Varanasi, Puri, Simhachalam, Srisailam, Badhrachalam, Tirumala, Kanchi, Madurai, Sabarimala, Rameswaram etc.

### The main features of Hinduism

1. Service to man is service to god.
2. The whole world is one family. (vasudhaika kutumbam)
3. Pursuit of moksha through penance. (Tapas)
4. The practice of Chaturvidha Purusharthas (Four types of practices like Dharma, Artha, Kama and Moksha).
5. The practise of four ashramas - Brahmacharya, Grihastha, Vanaprastha and Sanyasa.

### Do You Know

Lord Venkateswara Temple at Tirumala in Chittoor district is one of the most visited holy places in the world. It is located in Seshachalam hills. It is considered as one of the prominent temples by the Hindus. According to Hindus, Sri Venkateswara is an incarnation of Lord Vishnu. He often referred to as Srinivasa, Govinda and Balaji. Srivari Brahmotsavam is very famous in Tirumala.



Fig 11.11 Lord Venkateswara Temple, Tirumala

## హిందూ మతం



పటం 11.10 హిందూ మత చిహ్నం

ప్రపంచంలోని మతాలలో హిందూ మతం చాలా పురాతనమైనది. ఇది ఒక జీవన విధానం మరియు దీనిని 'సనాతన ధర్మం' అని కూడా పిలుస్తారు. 'హిందూ' అనే పదం 'సింధు' అనే పదం నుండి వచ్చింది. విశ్వమానవ మూల సూత్రాలపై ఆధారపడినదే హిందూ మతం. హిందూ మతంలో అనేక రకాల పూజా విధానాలు కలవు. అనేక మార్గాల ద్వారా భగవంతుడిని చేరవచ్చు. అన్ని జీవులలో మరియు నిర్జీవులలో కూడా భగవంతుడు ఉన్నాడని ఈ మతం తెలియచేస్తుంది.

వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణం మరియు మహాభారతం హిందువుల పవిత్ర గ్రంథాలు. విష్ణువు, శివుడు, ఆదిశక్తి, రాముడు మరియు కృష్ణుడు హిందువులు ఆరాధించే దేవతలు. సంక్రాంతి, దసరా, దీపావళి మొదలైనవి హిందువులు జరుపుకునే కొన్ని పండుగలు. భారతదేశంలోని అమర్‌నాథ్, బద్రీనాథ్, వారణాసి, పూరి, సింహాచలం, శ్రీశైలం, భద్రాచలం, తిరుమల, కంచి, మదురై, శబరిమలై, రామేశ్వరం వంటి అనేక దేవాలయాలను హిందువులు సందర్శిస్తారు.

### హిందూ మత ప్రధాన లక్షణాలు

1. మానవసేవే మాధవ సేవ.
2. విశ్వమానవ కుటుంబం. (వసుధైక కుటుంబం)
3. ఏకాగ్రత ద్వారా మోక్షాన్ని పొందడం. (తపస్సు)
4. చతుర్విధ పురుషార్థాలను అభ్యసించడం (ధర్మం, అర్థం, కామం, మోక్షం వంటి నాలుగు రకాల అభ్యాసాలు)
5. నాలుగు ఆశ్రమాలను ఆచరించడం. వాటి పేర్లు బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమం, వానప్రస్థం, సన్యాసం.

### మీకు తెలుసా?

ప్రపంచంలో అత్యధికంగా సందర్శించే పవిత్ర ప్రదేశాలలో చిత్తూరు జిల్లాలోని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటి. ఇది శేషాచలం కొండలలో కలదు. దీనిని హిందువులు పవిత్ర దేవాలయంగా భావిస్తారు. హిందువుల ప్రకారం, విష్ణువు యొక్క అవతారమే శ్రీ వెంకటేశ్వర స్వామి. ఇక్కడి దేవుణ్ణి శ్రీనివాస, గోవింద మరియు బాలాజీ అని పిలుస్తారు. తిరుమలలోని శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రసిద్ధి చెందినవి.



పటం 11.11 వెంకటేశ్వర స్వామి ఆలయం, తిరుమల

## Jainism

Jainism is an ancient Indian religion. People who follow this religion are known as 'Jains'. Twenty four 'Tirthankaras' enriched this religion. The word Jain is derived from the Sanskrit word 'Jina'.The most famous Tirthankara is Mahavira. He was a prince. He gave up everything to find out more about spirituality. He practised rigorous penance and meditation for 12 years in search of truth.

### Do You Know



Fig 11.12 Vardhamana Mahavira

| | |
|---|---|
| Name | : Vardhamana |
| Birth | : 599 BCE |
| Birth Place | : Vaishali |
| Parents | : Siddhartha, Trishala |
| Spouse | : Yashoda |
| Titles | : Mahavira, Jina |
| Death | : 527 BCE |




Fig 11.13 Symbol of Jainism

The main goal of Jainism is to attain *'Moksha'*. When the soul achieves *Kaivalya* or *Jina,* it is liberated from the *karmas.* That state of happiness is known as *'Nirvana'*. *Tirthankaras* are the spiritual gurus for the Jains. Mahavira was the last Tirthankara. Mahavira's preachings were compiled into many texts by his followers.

### Doctrines of Jainism: (Panchavrathas)

1. Ahimsa - Non-violence
2. Satya - Truthfulness
3. Asteya - Non-stealing
4. Aparigraha - Non-possessiveness
5. Brahmacharya - Centeredness

Brahmacharya was added to this list by Mahavira. Mahavira prescribed ways to observe three qualities which are known as **Triratnas.**

### Triratnas:

1. Samyak Darshan - Right Faith
2. Samyak Gyan - Right Knowledge
3. Samyak Charitra - Right Conduct

### Do You Know



11.13 Gomateshwara Temple

Gomateshwara Temple is situated at Shravanabelagola in Karnataka. It is a historical Jain temple. Gomateshwara statue is one of the largest monolithic statues in the world, its height is 57 feet. It is known as **Bahubali.**

## జైనమతం

జైన మతం ఒక ప్రాచీన భారతీయ మతం. ఈ మతాన్ని అనుసరించే వారిని "జైనులు" అంటారు. ఇరవై నాలుగు మంది 'తీర్థంకరులు' ఈ మతాన్ని బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. జైన అనే పదం 'జిన' అనే సంస్కృత పదం నుండి వచ్చింది. మహావీరుడు మిక్కిలి ప్రసిద్ధిచెందిన తీర్థంకరుడు. అతను ఒక యువరాజు. అతను ఆధ్యాత్మిక విషయాల గురించి ఎక్కువగా తెలుసుకోవడానికి అన్నింటినీ వదిలి, 12 సంవత్సరాలు సత్యాన్వేషణ కోసం కఠినమైన తపస్సు మరియు ధ్యానం చేశాడు.



పటం 11.12 వర్ధమాన మహావీరుడు

### మీకు తెలుసా ?

| | |
|---|---|
| పేరు | : వర్ధమానుడు |
| జననం | : క్రీ.పూ 599 |
| జన్మస్థలం | : వైశాలి |
| తల్లిదండ్రులు | : సిద్ధార్థ, త్రిశాల |
| జీవిత భాగస్వామి | : యశోద |
| బిరుదులు | : మహావీర, జిన |
| మరణం | : క్రీ.పూ. 527 |




పటం 11.13 జైనమత చిహ్నం

జైన మతం యొక్క ప్రధాన లక్ష్యం 'మోక్షం' సాధించడం. కైవల్యం లేదా జిన ను సాధించినప్పుడు, ఆత్మ కర్మల నుండి విముక్తి పొందుతుంది. ఆ ఆనంద స్థితినే 'మోక్షం' అంటారు. తీర్థంకరులు జైనులకు ఆధ్యాత్మిక గురువులు. మహావీరుడు చివరి తీర్థంకరుడు. మహావవీరుడి బోధనలను ఆయన అనుచరులు అనేక గ్రంథాల రూపంలో సంకలనం చేశారు.

### జైన మత సిద్ధాంతాలు : (పంచ వ్రతాలు)

1. అహింస - నాన్-వైలెన్స్
2. సత్యం - ట్రూత్‌ఫుల్‌నెస్
3. అస్తేయం - నాన్-స్టీలింగ్
4. అపరిగ్రహం - నాన్-పొసెసివ్‌నెస్
5. బ్రహ్మచర్యం - సెంటర్డ్‌నెస్

ఈ జాబితాలో బ్రహ్మచర్యమును మహావీరుడు చేర్చాడు. పై ఐదు సిద్ధాంతాలను అనుసరించడానికి, మహావీరుడు మూడు మార్గాలను సూచించాడు. వాటిని **"త్రిరత్నాలు"** అంటారు.

### త్రిరత్నాలు :

1. సమ్యక్ దర్శనం – సరైన విశ్వాసం
2. సమ్యక్ జ్ఞానం – సరైన జ్ఞానం
3. సమ్యక్ చరిత్ర – సరైన ప్రవర్తన

### మీకు తెలుసా ?



పటం 11.13 గోమతేశ్వర ఆలయం

గోమతేశ్వర ఆలయం కర్ణాటకలోని శ్రావణబెళగొళ వద్ద ఉంది. ఇది చారిత్రక జైన దేవాలయం. గోమతేశ్వర విగ్రహం ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా విగ్రహాలలో ఒకటి. దీని ఎత్తు 57 అడుగులు. దీనిని **"బాహుబలి"** అంటారు.

## Buddhism

Gautama Buddha was the founder of Buddhism. He was born in Lumbini (Nepal). His first name was Siddhartha. He became Buddha after enlightenment. He was born to the ruler of Kapilavastu, Suddhodana, and his queen Maya Devi. He married Yashodhara and had a son named "Rahul."

Siddhartha saw a sick person, an old man, a monk and a dead body during his travel. Then he realised the true nature of life. So, he left his kingdom and his family and went in search of truth and peace. After 6 years, he got enlightenment. The tree under which he became enlightened is named as 'Bodhi Vriksha'. He achieved his Nirvana in Khushinagar, Uttar Pradesh.

### Do You Know


Fig 11.15 Gauthama Buddha

| | |
|---|---|
| Name | : *Siddhartha* |
| Birth | : *563 BCE* |
| Birth Place | : *Lumbini* |
| Parents | : *Suddhodana, Maya Devi* |
| Spouse | : *Yasodhara* |
| Son | : *Rahul* |
| Titles | : *Gautama, Buddha* |
| Death | : *483 BCE* |


Fig 11.16 Symbol of Buddhism

According to Buddha, the final goal is attainment of Nirvana. It could be achieved neither by sacrifice nor by prayer. Attainment of Nirvana could be achieved by following the Middle Path (Eight fold Path). The principles of non-violence are the basis of Buddhism. The **"Tripitikas"** are the holy books of Buddhism. They are the collection of Buddha's life, teachings, and philosophical discourses. The teachings of Gautama Buddha are called four **noble truths** (*Arya Sathyas*).

## Arya Sathyas

1. The world is full of suffering.
2. Suffering is caused by human desires.
3. The renunciation of desires is the path of salvation.
4. Salvation can be attained easily by following the Eightfold Path.

### Do You Know

The Great Stupa at Sanchi is one of the most important Buddhist monuments. It reflects Buddhist art and architecture. This Stupa is the oldest stone structure in India. It was built in the third century BCE by the emperor Asoka. It is counted among the best conserved ancient Stupas of central India.


11. 17 Sanchi Stupa (Madhya Pradesh)

## బౌద్ధమతం

బౌద్ధమత స్థాపకుడు గౌతమ బుద్ధుడు. అతను లుంబిని వనం (నేపాల్) లో జన్మించాడు. అతని మొదటి పేరు సిద్ధార్థుడు. జ్ఞానోదయం అయిన తరువాత బుద్ధుడయ్యాడు. సిద్ధార్థుడు కపిలవస్తు పాలకుడైన, శుద్దోధనుడు మరియు అతని రాణి మాయ దేవికి జన్మించాడు. సిద్ధార్థుడికి యశోదరతో వివాహం జరిగింది. ఆ దంపతులకు "రాహుల్" అనే కుమారుడు జన్మించాడు.

ఒక రోజు సిద్ధార్థుడు తన ప్రయాణంలో ఒక రోగి, ఒక వృద్ధుడు, ఒక సన్యాసి మరియు ఒక మృతదేహాన్ని చూశాడు. అప్పుడు సిద్ధార్థుడు జీవితం యొక్క నిజమైన స్వభావాన్ని తెలుసుకున్నాడు. అతను తన రాజ్యాన్ని మరియు కుటుంబాన్ని విడిచిపెట్టి అడవికి వెళ్ళాడు. అతను సత్యం మరియు శాంతి కోసం పరిశోధించాడు. కఠినమైన ధ్యానంలో కూర్చున్నాడు. 6 సంవత్సరాల తరువాత, అతనికి జ్ఞానోదయం అయింది. అతను జ్ఞానోదయం పొందిన చెట్టుకు 'బోధి వృక్షం' అని పేరు పెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని కుశినగర్‌లో సిద్ధార్థుడు స్వర్గస్థుడైనాడు.

### మీకు తెలుసా ?



పటం 11.15 గౌతమ బుద్ధుడు

| | | |
|---|---|---|
| పేరు | : | సిద్ధార్థుడు |
| జననం | : | క్రీ.పూ 563 |
| జన్మస్థలం | : | లుంబిని |
| తల్లిదండ్రులు | : | సుదోధనుడు, మాయాదేవి |
| జీవిత భాగస్వామి | : | యశోధర |
| కుమారుడు | : | రాహుల్ |
| బిరుదులు | : | గౌతముడు, బుద్ధుడు |
| మరణం | : | క్రీ.పూ. 483 |



పటం 11.16 బౌద్ధమత చిహ్నం

బుద్ధుని ప్రకారం, మోక్షం సాధించడమే జీవిత పరమార్థం. మోక్షాన్ని బలుల ద్వారా లేదా ప్రార్థనల ద్వారా సాధించలేము. మధ్యే మార్గం (అష్టాంగ మార్గం) ను అనుసరించడం ద్వారా మోక్షం సాధించవచ్చని తెలిపాడు. అహింసా సిద్ధాంతాలపై బౌద్ధమతం ఆధారపడి ఉంది. **"త్రిపీఠకాలు"** బౌద్ధమత పవిత్ర గ్రంథాలు. అవి బుద్ధుని జీవితం, బోధనలు మరియు తాత్విక ఉపన్యాసాల సమాహారం. గౌతమ బుద్ధుని బోధలను **ఆర్య సత్యాలు** అంటారు.

## ఆర్య సత్యాలు

1. ప్రపంచం దుఃఖమయం.
2. దుఃఖం కోరికల వల్ల కలుగుతుంది.
3. కోరికలను త్యజించడం ద్వారా మోక్షం పొందవచ్చు.
4. అష్టాంగ మార్గాన్ని పాటించడం ద్వారా మోక్షాన్ని సులభంగా పొందవచ్చు.

### మీకు తెలుసా ?

సాంచి వద్ద ఉన్న స్థూపం గొప్ప బౌద్ధ స్మారక కట్టడాలలో ఒకటి. ఇది బౌద్ధ కళ మరియు నిర్మాణ శైలిని తెలియచేస్తుంది. ఇది భారతదేశంలో గల పురాతన రాతి నిర్మాణాలలో ఒకటి. దీనిని క్రీస్తుపూర్వం మూడో శతాబ్దంలో అశోక చక్రవర్తి నిర్మించాడు. ఇది మధ్య భారతదేశంలో సంరక్షించబడిన పురాతన స్థూపాలలో ఒకటిగా పరిగణించబడుతున్నది.



పటం 11.17 సాంచి స్థూపం (మధ్యప్రదేశ్)

| The Eightfold Path (Ashtanga Marga) | | |
|---|---|---|
| 1. Right view | - know the truth | - Samyak drishti |
| 2. Right intentions | - free your mind of evil | - Samyak samkalpa |
| 3. Right speech | - say nothing that hurts others | - Samyak vaakku |
| 4. Right action | - work for the good of others | - Samyak karma |
| 5. Right livelihood | - respect life | - Samyak jeevana |
| 6. Right effort | - resist evil | - Samyak saadhana |
| 7. Right concentration | - practice meditation | - Samyak samadhi |
| 8. Right mindfulness | - control your thoughts | - Samyak smruti |

## Christianity



Fig 11.18 Symbol of Christianity

Christianity is the most widely practised religion in the world. The **"Bible"** is the holy book of the Christians.

### Philosophy of christianity

1. We are the children of God.
2. Lead a pure life without committing sins.
3. Love your neighbour as yourself.
4. When slapped on one cheek, show the other.
5. Service to mankind is service to God.



Fig 11.19 St. Peter's Basilica, Vatican city

### Do You Know

The Roman Catholic Church is the famous church in the world. The Pope is the head of the Roman Catholic Church. Vatican city is the smallest country in the world.

అష్టాంగ మార్గాలు :

| | | |
|---|---|---|
| 1. సరైన దృష్టి | – సత్యాన్ని తెలుసుకోవడం | – సమ్యక్ దృష్టి |
| 2. సరైన ఉద్దేశం | – మనసును చెడు నుండి విడిపించడం | – సమ్యక్ సంకల్ప |
| 3. సరైన ప్రసంగం | – ఇతరులను బాధపెట్టేలా మాట్లాడక పోవడం | – సమ్యక్ వాక్కు |
| 4. సరైన క్రియ | – ఇతరుల మంచి కోసం పనిచేయడం | – సమ్యక్ కర్మ |
| 5. సరైన జీవితం | – జీవితాన్ని గౌరవించడం | – సమ్యక్ జీవన |
| 6. సరైన కృషి | – చెడును ఎదిరించడం | – సమ్యక్ సాధన |
| 7. సరైన ఏకాగ్రత | – ధ్యానం సాధనచేయడం | – సమ్యక్ సమాధి |
| 8. సరైన బుద్ధి | – ఆలోచనలను నియంత్రించడం | – సమ్యక్ స్మృతి |

## క్రైస్తవ మతం :



పటం 11.18 క్రైస్తవ మతం యొక్క చిహ్నం

క్రైస్తవ మతం ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ఆచరింపబడే మతం. క్రైస్తవుల పవిత్ర గ్రంథం **"బైబిలు"**.

### క్రైస్తవ మత సిద్ధాంతం :

1. మానవులందరూ దేవుని పిల్లలు.
2. పాపాలు చేయకుండా పవిత్రమైన జీవితాన్ని గడపండి.
3. నిన్ను నీవు ప్రేమించుకున్నట్లు నీ పొరుగువారిని కూడా ప్రేమించు.
4. ఒక చెంపపై కొట్టినప్పుడు, మరొక చెంప చూపించు.
5. మానవ సేవే మాధవ సేవ.



పటం 11.19 సెయింట్ పీటర్స్ బసిలికా, వాటికన్ నగరం

### మీకు తెలుసా ?

ప్రపంచంలోని ప్రసిద్ధ చర్చి రోమన్ కాథలిక్ చర్చి. రోమన్ కాథలిక్ చర్చి అధిపతిని పోప్ అంటారు. వాటికన్ నగరం ప్రపంచంలోనే అతి చిన్న దేశం.

## Islam



Fig 11.20 Symbol of Islam

Mohammad is considered as a Prophet or messenger of Allah. The teachings of Allah are written in a book called **"Quran"**. It is the holy book of Islam. Prophet Mohammad taught that all men are brothers. He emphasised on the importance of love for the whole of humanity. Prophet taught that there is only one God.

### Teachings of Prophet Muhammad

1. All human beings are His creation.
2. All human beings are equal before God.
3. God has no shape and therefore it is wrong to worship idols.
4. Every Muslim should become a servant of God and be honest.



Fig 11.21 The Kaaba surrounded by pilgrims

### Do You Know

The Kaaba is a building at the center of the Great Mosque of Mecca (Saudi Arabia). Mecca is the holiest city for Muslims. Muslim devotees attempt a hajj (pilgrimage) to Mecca atleast once in their lifetime if they can afford to do so.

### Think & Respond

- Prepare and enact a role play on communal harmony in your school function.

## ఇస్లాం మతం



పటం 11.20 ఇస్లాం మత చిహ్నం

మహమ్మద్‌ను ప్రవక్త లేదా అల్లా యొక్క దూతగా భావిస్తారు. అల్లా యొక్క బోధనలు **"ఖురాన్"** అనే పుస్తకంలో రాయబడ్డాయి. ఇది ముస్లింల పవిత్ర గ్రథం. మహమ్మద్ ప్రవక్త మానవులందరూ సోదరులని బోధించాడు. సమస్త మానవాళికి ప్రేమ యొక్క ప్రాముఖ్యతను తెలియ చెప్పాడు. మహమ్మద్ ప్రవక్త దేవుడు ఒక్కడే అని బోధించాడు.

### మహమ్మద్ ప్రవక్త బోధనలు

1. మానవులందరూ అల్లాచే సృష్టించబడ్డారు.
2. మానవులందరూ దేవుని ముందు సమానం.
3. దేవునికి ఆకారం లేదు కాబట్టి విగ్రహారాధన సరియైనది కాదు.
4. ప్రతి ముస్లిం దేవుని సేవకునిగా మారి నిజాయితీగా ఉండాలి.



పటం 11.21 కాబా చుట్టూ ఉన్న యాత్రికులు

### మీకు తెలుసా ?

ప్రసిద్ధ మక్కా మసీదు (సౌదీ అరేబియా) మధ్యలో ఉన్న భవనమే కాబా. ముస్లింలకు పవిత్రమైన నగరం మక్కా. ముస్లిం భక్తులు వారి స్థోమతను బట్టి తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా హజ్ (తీర్థయాత్ర) కు మక్కాకు వెళ్ళాలనుకుంటారు.

### ఆలోచించండి-స్పందించండి

- మత సామరస్యంపై ఒక నాటకాన్ని సిద్ధం చేసి మీ పాఠశాల ఉత్సవాలలో ప్రదర్శించండి.

## Sikhism



Fig 11.22 Guru Nanak



Fig 11.23 Symbol of Sikhism

Guru Nanak was the founder of Sikhism. Sikhism is a faith and its followers are called "Sikhs." The word Sikh means **"student"** or "disciple." Guru Nanak was the first of the "Ten Gurus." The Sikh temple is called 'Gurudwara'. Their holy book is 'Guru Granth Sahib'.

### Do You Know

- The Golden Temple is located in the city of Amritsar, Punjab. It is known as the holiest Gurudwara and the most important pilgrimage site for Sikhs.



Fig 11.24 Golden Temple (Amritsar)

Besides the above religions, there are a number of other religious followers in India like the Parsis. Although there are many customs and traditions in India, all the Indians have a sense of brotherhood. They actively involve themselves in other religious celebrations, for example Holi, Raksha Bandhan and Rottela Panduga which shows their respect for other religion. It is the co-existence of various religions under the same roof, while celebrating the presence of other religions without losing one's own identity.

## Unity in diversity

India is a land of diversities. The diversity is also visible in the spheres of religion, language, culture, lifestyle, dressing sense, faith in God, rituals of worship, eating different kinds of food etc.

Many kings and emperors like Chandragupta, Ashoka, Gauthamiputra Satakarni, Akbar etc., tried to unify the country politically.

## సిక్కుమతం



పటం 11.22 గురునానక్



పటం 11.23 సిక్కు మత చిహ్నం

సిక్కు మతం స్థాపకుడు గురు నానక్. సిక్కు అనేది ఒక విశ్వాసం మరియు దాని అనుచరులను "సిక్కులు" అంటారు. సిక్కు అనే పదానికి **"విద్యార్థి"** లేదా శిష్యుడు అని అర్థం. సిక్కుల "పదిమంది గురువులలో" మొదటివాడు గురు నానక్. సిక్కుల ఆలయాన్ని 'గురుద్వారా' అంటారు. సిక్కుల పవిత్ర గ్రంథం 'గురు గ్రంథ్ సాహిబ్'.

### మీకు తెలుసా ?

- పంజాబ్ లోని అమృత్ సర్ నగరంలో స్వర్ణ దేవాలయం ఉంది. ఇది పవిత్రమైన గురుద్వారా మరియు సిక్కులకు అత్యంత ముఖ్యమైన పుణ్యక్షేత్రం.



పటం 11.24 స్వర్ణ దేవాలయం (అమృత్ సర్)

భారతదేశంలో పై మతాలతో పాటు, పార్సీ వంటి అనేక ఇతర మత అనుచరులు కూడా ఉన్నారు. భారతదేశంలో అనేక ఆచార, సాంప్రదాయాలు ఉన్నప్పటికీ, భారతీయులందరి మధ్య సోదర భావం కలదు. అన్ని మతాలవారు ఇతర మత పరమైన వేడుకల్లో చురుకుగా పాల్గొంటారు. ఉదాహరణకు హోలీ, రక్షా బంధన్ మరియు నెల్లూరులోని రొట్టెల పండుగ. దీనిద్వారా ప్రాథమికంగా అన్ని మతాలు సమానమని, చివరికి దేవుని సన్నిధికి దారితీస్తున్నాయనే వాస్తవాన్ని అంగీకరిస్తున్నారు. ఒక మతం వారు తమ సొంత ఉనికిని కోల్పోకుండా ఇతర మతాలతో కలిసి ఒకే వేదికపై చేసే సహజీవనం ఇది.

## భిన్నత్వంలో ఏకత్వం

భారతదేశం అనేక వైవిధ్యాలతో కూడిన ప్రాంతం. మతం, భాష, సంస్కృతి, జీవనశైలి, వేషధారణ, దేవునిపై విశ్వాసం, ఆరాధనా విధానాలు, ఆహారపు అలవాట్లు వంటి వాటిలో కూడా వైవిధ్యత కనిపిస్తుంది.

చంద్రగుప్తుడు, అశోకుడు, గౌతమీపుత్ర శాతకర్ణి, అక్బర్ మొదలగు రాజులు, చక్రవర్తులు దేశాన్ని రాజకీయంగా ఏకం చేయడానికి ప్రయత్నించారు.

Indians respect the great saints and philosophers who were born in all parts of the country like Mahavira, Buddha, Nanak, Kabir, Nizamuddhin Auliya, Shaik Salim Chisti, Ravindranath Tagore, Dr. Radha Krishnan etc.,

People celebrate their festivals like Holi, Diwali, Eid, Christmas, Good Friday, Mahavir Jayanti, Buddha Jayanti etc., very peacefully without disturbing other religious people. India represents the complexity of multiple cultures and ethnic groups (castes). The concept which implies unity among people with diverse culture and religion is known as **"Unity in Diversity"**. It is the dominant cultural trait of India.




Fig 11.25 Religious Unity in India

## Glossary

| | | |
|---|---|---|
| **Religion** | : | the belief in God. |
| **Worshipping** | : | showing devotion to the God. |
| **Subcontinent** | : | southern peninsula of Asia, situated on the Indian Plate. |
| **Language** | : | a medium in which a person communicates his thoughts to others. |
| **Script** | : | the symbolic representation of the language. |
| **Tirthankara** | : | a spiritual teacher of the Dharma in Jainism. |
| **Non-violence** | : | the practice of being harmless. |
| **Enlightenment** | : | the highest spiritual state. |
| **Bodhi Vriksha** | : | peepal tree. |
| **Tripitikas** | : | the sacred books of Buddhism. |
| **Nirvana** | : | a place of perfect peace and happiness, like heaven. |
| **Eightfold Path** | : | buddhist practices leading to liberation from samsara. |
| **Upanishads** | : | a series of Hindu sacred written works. |
| **Prophet** | : | One who preaches the God's message. |

దేశంలోని వివిధ ప్రాంతాలలో జన్మించిన మహావీరుడు, గౌతమ బుద్ధుడు, గురు నానక్, కబీర్, నిజాముద్దీన్ ఔలియా, షేక్ సలీం చిస్తి, రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ రాధా కృష్ణన్ వంటి మహనీయులను, సాధువులను, తత్వవేత్తలను భారతీయులందరూ గౌరవిస్తారు.

ప్రజలు హోలీ, దీపావళి, రంజాన్, క్రిస్మస్, గుడ్ ఫ్రైడే, మహావీర్ జయంతి, బుద్ధ జయంతి వంటి పండుగలను ఇతర మతస్థులను ఇబ్బంది పెట్టకుండా చాలా ప్రశాంతంగా జరుపుకుంటారు. భారతదేశం బహుళ సంస్కృతుల మరియు జాతుల (కులాల) సంక్లిష్టతను సూచిస్తుంది. విభిన్న సంస్కృతులు మరియు మతాలు ఉన్న ప్రజలలో ఐక్యతను సూచించే భావననే **"భిన్నత్వంలో ఏకత్వం"** అని అంటారు. ఇది భారతదేశం యొక్క అత్యున్నత సాంస్కృతిక లక్షణం.




పటం 11.25 భారతదేశంలో మత ఐక్యతను తెలిపే చిత్రం

## పదకోశం

| | |
|---|---|
| **మతం** | : దేవునిపై నమ్మకం. |
| **ఆరాధించడం** | : భగవంతునిపై భక్తి ప్రదర్శించడం. |
| **ఉపఖండం** | : ఆసియా దక్షిణ భాగంలో, భారత పలకంలో ఉన్న ద్వీపకల్పం. |
| **భాష** | : ఒక వ్యక్తి తన ఆలోచనలను ఇతరులకు తెలియజేసే మాధ్యమం. |
| **లిపి** | : భాషకు అక్షర రూపం. |
| **తీర్థంకర** | : ధర్మాన్ని బోధించే జైనమత గురువు. |
| **అహింస** | : హానిచేయకుండా ఉండటం. |
| **జ్ఞానోదయం** | : ఆధ్యాత్మిక అత్యున్నతస్థితి. |
| **బోధి వృక్షం** | : రావి చెట్టు. |
| **త్రిపీఠికలు** | : బౌద్ధమత పవిత్ర గ్రంథాలు. |
| **మోక్షం** | : పరిపూర్ణ శాంతి మరియు ఆనందం (స్వర్గం). |
| **అష్టాంగ మార్గం** | : సంసారం నుండి విముక్తి పొందడానికి బౌద్ధులు అనుసరించే పద్ధతులు. |
| **ఉపనిషత్తులు** | : హిందూ మత పవిత్ర గ్రంథాలు. |
| **ప్రవక్త** | : దేవుని సందేశాన్ని బోధించేవాడు. |

## Improve Your Learning

E4F7K3

1. Name the holy book of the Muslims.
2. What is eight fold path?
3. Write two slogans to encourage religious unity.
4. What are the main philosophy of christianity?
5. What are the main teachings of Islam?
6. What are the Arya Sathyas?
7. "Unity in Diversity is the dominant cultural trait of India." - Do you agree or not? Comment.
8. There are many problems that affect the Indian National Integration at present. What are the reasons for this? How could these be addressed?
9. Locate the given places on the outline map of India.
   **River Indus, Tamilnadu, Andhra Pradesh, Bihar, Bhattiprolu, River Krishna, River Ganga, River Yamuna, the Vindhya ranges, Uttar Pradesh.**
10. Prepare a picture on religious unity.
11. Prepare four slogans to promote religious unity.
12. Fill the following blank boxes with the suitable words given below.

| | | |
|---|---|---|
| **I. Religion** | : | Hindu Religion, Sikhism, Christianity, Islam, Jainism, Buddhism. |
| **II. God/Messenger** | : | Siddhartha, Jesus Christ, Mahavira, Prophet Muhammad, Lord Krishna, Guru Nanak. |
| **III. Holy Book** | : | Tripitaka, Bible, Bhagawad Gita, Quran, Grandh Sahib, Angas. |
| **IV. Worshipping place** | : | Mosque, Temple, Gurudwara, Church, Monastery, Jain Temple. |

|  |  |  |  |  |  |
|---|---|---|---|---|---|
| *1. Jainism* | *1.* | *1.* | *1.* | *1.* | *1.* |
| *2. Mahavira* | *2.* | *2.* | *2.* | *2.* | *2.* |
| *3. Nirvana* | *3.* | *3.* | *3.* | *3.* | *3.* |
| *4. Jain Temple* | *4.* | *4.* | *4.* | *4.* | *4.* |

## Project Work

1. Celebrate Sankranthi, Ramzan and Christmas in your school.
2. Read the holy books of all religions, know about the biography, teachings and theme of the religious gurus.

### Field visit :

Visit a nearby place of worship, and observe the activities and discuss with your class.

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి.

H8G2Q3

1. ముస్లింల పవిత్ర గ్రంథం పేరేమి?
2. అష్టాంగ మార్గం అనగానేమి?
3. మత సామరస్యాన్ని ప్రోత్సహించడానికి రెండు నినాదాలు రాయండి.
4. యేసుక్రీస్తు ప్రధాన బోధనలు ఏవి?
5. ఇస్లాం మత ప్రధాన బోధనలు ఏవి?
6. ఆర్య సత్యాలు ఏవి?
7. "భిన్నత్వంలో ఏకత్వం భారత ప్రధాన సాంస్కృతిక లక్షణం". –దీనితో మీరు ఏకీభవిస్తారా లేదా? వ్యాఖ్యానించుము.
8. ప్రస్తుతం భారత దేశంలో జాతీయ సమైక్యతను భగ్నం చేసే అనేక సమస్యలు కలవు. దీనికి గల కారణాలు ఏమిటి? వీటిని ఎలా పరిష్కరించవచ్చు?
9. భారతదేశ పటంలో క్రింద ఇవ్వబడిన ప్రాంతాలను గుర్తించండి.
   **సింధూ నది, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బీహార్, భట్టిప్రోలు, కృష్ణా నది, గంగా నది, యమునా నది, వింధ్య పర్వత శ్రేణులు, ఉత్తర ప్రదేశ్.**
10. మత ఐక్యతను పెంపొందించేలా ఒక చిత్రాన్ని గీయండి.
11. మత ఐక్యతను పెంపొందించడానికి నాలుగు నినాదాలు రాయండి.
12. కింద ఇవ్వబడిన ఖాళీలను సరైన పదాలతో నింపండి
    I. **మతం** : హిందూ మతం, సిక్కు మతం, క్రైస్తవ మతం, ఇస్లాం మతం, జైన మతం, బౌద్ధమతం
    II. **దేవుడు / ప్రవక్త** : సిద్ధార్థుడు, యేసుక్రీస్తు, మహావీరుడు, మహమ్మద్ ప్రవక్త, శ్రీకృష్ణుడు, గురు నానక్
    III. **పవిత్ర గ్రంథం** : త్రిపిటికలు, బైబిల్, భగవద్గీత, ఖురాన్, గురు గ్రంథ సాహిబ్, అంగాలు
    IV. **పూజ ప్రదేశం** : మసీదు, ఆలయం, గురుద్వారా, చర్చి, మఠం, జైన దేవాలయం

|  |  |  |  |  |  |
|---|---|---|---|---|---|
| జైనమతం | 1. | 1. | 1. | 1. | 1. |
| మహావీర | 2. | 2. | 2. | 2. | 2. |
| నిర్వాణ | 3. | 3. | 3. | 3. | 3. |
| జైనదేవాలయం | 4. | 4. | 4. | 4. | 4. |

## ప్రాజెక్టు పని

1. మీ పాఠశాలలో సంక్రాంతి, రంజాన్ మరియు క్రిస్మస్ వేడుకలు జరపండి.
2. అన్ని మతాల పవిత్ర గ్రంథాలను చదవండి, మత గురువుల జీవిత చరిత్ర, బోధనలు మరియు ఇతివృత్తం గురించి తెలుసుకోండి.

**క్షేత్ర పర్యటన :**

మీ సమీపంలోని ప్రార్థనా స్థలాన్ని సందర్శించి, అక్కడి కార్యకలాపాలను గమనించండి మరియు మీ తరగతిలో చర్చించండి.

CHAPTER 12

# Towards Equality

E6I9Y9

## Learning Outcomes

**The students will be able to**

- recognise various forms of discriminations.
- understand the nature and sources of discrimination.
- differentiate between equality and inequality in various forms.



**Towards Equality**

- Diversity
- Discrimination
  - Prejudice
  - Stereotype
- Inequality

అధ్యాయం 12

# సమానత్వం వైపు

K7L9W2

## అభ్యసన ఫలితాలు

**విద్యార్థులు...**

- వివిధ రూపాల్లో ఉండే వివక్షతను గుర్తించగలుగుతారు.
- వివక్షత యొక్క స్వభావం మరియు మూలాలను అర్థం చేసుకోగలుగుతారు.
- వివిధ రూపాల్లో ఉండే సమానత, అసమానతల తేడాలను గుర్తించగలుగుతారు.



**సమానత్వం వైపు**

- వైవిధ్యం
- వివక్షత
  - పక్షపాతం
  - మూసధోరణి
- అసమానత

Have you observed the people around you, their height, weight, colour, language, food they eat, games they play, the events they celebrate? Are they all alike? Why? The differences we observe are called diversity. All these diversities are influenced both by the geography and history of the place where we live.

## Diversity

India is a country of many diversities. We speak different languages, have various types of food, celebrate different festivals, practise different religions. Several hundred years ago people travelled from one part of the world to another in search of new lands or new places to settle in or for people to trade with.

Most often, they began to settle in their new places which resulted in the mix of old and new and out of this intermixing of cultures, regions became diverse. Similarly diversity also comes about when people adapt their lives to the geographical area in which they live. For example, living near the sea is different from living near a desert. Likewise, the kind of work also differs from place to place.

## Discrimination

India is a diverse country but not all the diversities are celebrated. We feel safe and secure with people who look, talk, dress and think like us. We may find people who are different, unfamiliar and strange without understanding them, we form certain attitudes and opinions. Discrimination happens when people act on their prejudices.



Fig. 12.1 Discriminations in the society

## Prejudice

When our opinions about certain people are always negative - seeing them as lazy, cunning, stingy, money minded etc., then these become prejudices that we carry about them. Prejudices means to judge other people negatively or see them as inferior. We can be prejudiced about many things: peoples religious beliefs, the colour of their skin, the region they come from, the clothes they wear etc.

నీ చుట్టూ ఉన్న వ్యక్తులు ఎత్తు, బరువు, రంగు, భాష, వారు తీసుకునే ఆహారం, వారు ఆడే ఆటలు, వారు జరుపుకునే సంబరాలు నీవు ఎప్పుడైనా గమనించావా ? అన్నీ ఒకే విధంగా ఉన్నాయా? ఎందుకు ? మనం గమనించే ఈ వ్యత్యాసాలనే "భిన్నత్వం" అంటారు. ఈ భిన్నత్వాన్ని ప్రభావితం చేసే అంశాలు మనం నివసించే భౌగోళిక ప్రాంతం మరియు చరిత్ర.

## వైవిధ్యం

భారతదేశం అనేక భిన్నత్వాలు కలిగిన దేశం. మనం అనేక భాషలు మాట్లాడతాం. వివిధ రకాల ఆహారం తీసుకుంటాం. రకరకాల పండుగలు జరుపుకుంటాం. భిన్న మతాలను ఆచరిస్తాం. అనేక వందల సంవత్సరాల క్రితం ప్రజలు స్థిరనివాసం కొరకు, వ్యాపారం చేయుటకు కొత్త ప్రాంతాలను అన్వేషిస్తూ ఒక ప్రాతం నుండి మరొక ప్రాంతానికి ప్రయాణం చేశారు.

తరుచుగా వారు కొత్త ప్రాంతాలలో స్థిరపడటం ప్రారంభించారు. దీని ఫలితంగా పాత, కొత్త సంస్కృతుల కలయిక వలన ఈ ప్రాంతాలు భిన్నత్వం కలిగిన ప్రాంతాలుగా మారాయి. అదే విధంగా ప్రజలు వారు నివసించే భౌగోళిక ప్రాంతానికి అనుగుణంగా వారి జీవన విధానాలను మార్చుకున్నప్పుడు కూడా భిన్నత్వం ఏర్పడుతుంది. ఉదాహరణకు సముద్ర తీరంలోని జీవనశైలి ఎడారి ప్రాంత జీవనశైలికి భిన్నంగా ఉంటుంది. అదే విధంగా వారి పని రకం కూడా ఒక ప్రాంతానికి ఇంకొక ప్రాంతానికి భిన్నంగా ఉంటుంది.

## వివక్షత

భారతదేశం వైవిధ్యాలతో కూడిన దేశం. కానీ అన్ని వైవిధ్యాలకు తగిన ప్రాధాన్యత లభించటం లేదు. మనం మనలాగే కనిపించే, మాట్లాడే, దుస్తులు ధరించే, ఆలోచించే వ్యక్తులతో సురక్షితంగా, భద్రంగా ఉన్నట్లు భావిస్తాం. మనం మనకు పరిచయం లేని కొత్త వ్యక్తులను చూసినపుడు వారిని అర్థం చేసుకోకుండానే వారి మీద కొన్ని ప్రత్యేకమైన అభిప్రాయాలను ఏర్పరుచుకుంటాం. ఇలా ప్రజలు ప్రతికూల అభిప్రాయాలను, పక్షపాత ధోరణిని అవలంబించడం వలన వివక్షత ఏర్పడుతుంది.



చిత్రం. 12.1 సమాజంలో వివక్షతలు

## పక్షపాతం

కొంతమంది వ్యక్తులను సోమరి, మోసకారి, కఠినుడు, ధనలోలుడు అని ప్రతికూల ధోరణిలో చూసినపుడు వారిపట్ల పక్షపాత ధోరణిని అవలంబిస్తాం. పక్షపాతం అనగా ఇతరులను ప్రతికూల ధోరణిలోను, నాసిరకంగా హీనంగాను చూడటం. ప్రజల మత విశ్వాసాలు, వారి శరీర ఛాయ, వారు ఏ ప్రాంతం నుండి వచ్చారు, వారు ధరించే దుస్తులు వంటి చాలా విషయాలలో పక్షపాతంగా వ్యవహరిస్తాం.

Often, our prejudices about others are so strong that we don't want to form friendship with them and we may even act in ways that hurt them.

### Stereotype

When we fix people or a community into one image we create a stereotype. Stereotype stop us from looking at each person as a unique individual with his or her own special qualities and skills that are different from others. Stereotypes affect all of us, as they prevent us from doing certain things.

**Discrimination is of different types:**

## Religious discrimination

There are eight major religions in the world and all of them are practised in India. However, this diversity can also be a source of discrimination. Group of people who follow a particular religion may be discriminated by treating them as inferior or by criticising their customs or practices.

### Think & Respond

- In what ways are the women experiencing discrimination in the present society?
- Have you ever attended any other religious place? What good things have you observed there? What similarities did you notice?

## Caste discrimination

People are engaged in different kinds of work like teaching, carpentry, pottery, weaving, fishing, farming etc., to earn livelihood. However certain kinds of work are valued more than others. Activities like cleaning, washing, cutting hair, picking garbage etc., are seen as task that are of less value and people who do this work are seen as dirty or impure. This belief is an important aspect of the caste system.

In the caste system, communities / groups of people were placed either above or below the other. Those who placed themselves at the top called themselves upper caste and considered themselves as superior. Those who were placed at the bottom were seen as unworthy and called "untouchables." Caste rules were set which did not allow the so-called "untouchable" to take on work other than what they were meant to do. The upper caste acted in ways which did not give the so-called "untouchables" the same right as they enjoyed which is called caste discrimination.

తరచుగా ఇతరులు మీద మన పక్షపాతాలు ఎంత బలంగా ఉంటాయో వారితో స్నేహం చేయడానికి ఇష్టపడం. కొన్ని సార్లు వారు బాధపడేవిధంగా కూడా వ్యవహరించవచ్చు.

### మూసధోరణి

మనం వ్యక్తులను గానీ, సంఘాన్ని గానీ ఒక కోణంలో నుండి మాత్రమే చూస్తే అది మూసధోరణి అవుతుంది. మూసధోరణి మనల్ని ప్రతివ్యక్తి కొన్ని ప్రత్యేక లక్షణాల, నైపుణ్యాలతో ఇతరులకు భిన్నంగా ఉంటారన్న దృష్టితో చూడనివ్వదు. మూసధోరణులు కొన్ని పనులు చేయనివ్వకుండా నివారిస్తుంది. కాబట్టి అది మనందరి మీద ప్రభావం చూపుతుంది.

### వివక్షత రకాలు:

### మత వివక్షత

ప్రపంచంలో ఎనిమిది ప్రధాన మతాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. అవన్నీ భారతదేశంలో కూడా ఆచరింపబడతాయి. ఈ భిన్నత్వం కూడా మతవివక్షతకు కారణం కావచ్చు. కొన్ని ప్రత్యేక మతాలు ఆచరించేవారిని చిన్నచూపు చూడటం వలన వారి ఆచార, సాంప్రదాయాలను విమర్శించడం వలన వివక్షతకు గురవుతారు.

### ఆలోచించండి-స్పందించండి

- ప్రస్తుత సమాజంలో స్త్రీలు ఏ విధమైన వివక్షతకు గురవుతున్నారు.
- ఇతర మతాలకు చెందిన ప్రాంతాలకు నీవెప్పుడైనా వెళ్ళావా ? అక్కడ నీవు గమనించిన మంచి విషయాలు ఏవి ? ఏ సారూప్యతలు నీవు గమనించావు ?

### కుల వివక్షత

ప్రజలు జీవనోపాధి కొరకు భోదన, వడ్రంగి, కుమ్మరి, నేతపని, చేపలు పట్టుట, వ్యవసాయం, వంటి వివిధ రకాల వృత్తులను చేపట్టారు. కొన్ని రకాల వృత్తులకు మాత్రమే ఎక్కువ గౌరవం లభించేది. శుభ్రపరచడం, బట్టలు ఉతుకు, జుట్టు కత్తిరించుట, చెత్తను పోగు చేయుట వంటి పనులు తక్కువ విలువ కలిగినవిగాను, ఆ వృత్తులు చేసే వ్యక్తులను దూరంగా ఉంచడం వంటివి చేసేవారు. ఈ నమ్మకమే కులవ్యవస్థకు పునాది.

కుల వ్యవస్థలో కొన్ని వర్గాలు లేదా సమూహాలు పై స్థాయిలో లేక కింది స్థాయిలో ఉంచబడ్డాయి. పై స్థాయిలో ఉంచబడినవారు ఉన్నత కులాలుగాను తమను తాము అగ్ర కులాలుగాను ఉన్నతులుగాను భావించేవారు. కింది స్థాయిలో ఉంచబడిన వారిని అనర్హులుగా, అణగారినవారిగాను పరిగణించారు. అణగారినవారిగా పరిగణింపబడే వీరికి కేటాయింపబడిన వృత్తి తప్ప వేరే వృత్తి చేపట్టడానికి అనుమతి లేకుండా కులనియమాలు విధించబడ్డాయి. అగ్రకులాల వారు అనుభవించే హక్కులు నిమ్న కులాల వారిని అనుభవించనీయకపోవడమే కుల వివక్షత.

Many people in India have fought against such caste oppression. The most prominent among them was Dr. B.R. Ambedkar. He was born into the Mahar Caste which was considered untouchable. He was the first person from his caste who completed higher education and he went to England to become a lawyer. He fought for the rights of the Dalit community which you will read in detail in English textbook. Dalit means those who have been "broken" which is used to show how social prejudices and discrimination have broken the Dalit people. The government refers to this group of people as Scheduled Castes (SC).

Likewise Jyothibai Phule, Sri Potti Sree Ramulu, Vennelakanti Raghavaiah, Gora Saraswathi are some of the National and Regional social reformers who fought for the rights of the oppressed caste.

## Gender discrimination

Pratap went to his friend Deva's house. There he observed Deva's son Adhi cleaning the room and Adhiti reading the book. Pratap was surprised to see Deva's son doing household work and not Adhiti. He asked his friend why Adhi being a boy is doing household work. Deva said he treats both his children same.



Fig. 12.2 Gender equality symbol

The above situation happens very often. Cooking and other household works are considered as women work. The familiar statements like 'Men don't cry,' 'women are soft and gentle,' are some of the statements we hear constantly which is called Gender discrimination.

Women represent half of the world's population but equal opportunities are not given to them in fields like education, job opportunities, family decision etc. All human beings are born free and equal so both men and women have equal social, political and economic rights.

Several social reformers fought for the rights of the women across the world and the country. One such famous social reformer who fought for the rights of the women in India was Savitribai Phule. Savitribai Phule was an Indian social reformer, educationalist and poet from Maharashtra. She is regarded as the first female teacher in India.



Fig. 12.3 Savitribai Phule

కుల అణచివేతకు వ్యతిరేకంగా భారతదేశంలో చాలా మంది వ్యక్తులు పోరాడారు. వారిలో ప్రముఖులు డా.బి.ఆర్. అంబేద్కర్. ఈయన అణగారిన వారిగా పరిగణించబడే మెహర్ కులంలో జన్మించారు. ఈ కులం నుండి ఉన్నత విద్యను అభ్యసించి న్యాయవాది కావడానికి ఇంగ్లండు వెళ్ళిన వారిలో వీరు ప్రథములు. ఈయన దళిత వర్గ హక్కుల కోసం చేసిన పోరాటం గురించి ఇంగ్లీషు పాఠ్యపుస్తకంలో వివరంగా ఇవ్వబడింది. దళితులు అనగా విచ్ఛిన్నమైనవారు. సామాజిక పక్షపాతం మరియు వివక్షత దళితులను ఎలా విచ్ఛిన్నం చేసిందో చూపించడానికి ఈ పదం వాడతాం. వీరిని ప్రభుత్వం షెడ్యూల్ కులాలుగా (ఎస్.సి)గా పరిగణిస్తుంది.

అదే విధంగా జ్యోతీబా పూలే, శ్రీ పొట్టి శ్రీరాములు, వెన్నెలకంటి రాఘవయ్య, సరస్వతి గోరా వంటి జాతీయ, ప్రాంతీయ సంఘసంస్కర్తలు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు.

## లింగ వివక్షత

ప్రతాప్ తన స్నేహితుడు దేవా ఇంటికి వెళ్ళాడు. అక్కడ దేవా కుమారుడు ఆది గది శుభ్రం చేయడం, కుమార్తె అదితి పుస్తకం చదువుకోవడం గమనించాడు. అదితి కాకుండా ఆది ఇంటి పనులు చేయడం చూసి ప్రతాప్ ఆశ్చర్యపోయాడు. మగ పిల్లవాడు ఇంటి పనులు చేయడం ఏమిటి ? అని తన స్నేహితుణ్ని ప్రశ్నించాడు. "నేను నా ఇద్దరి పిల్లలను సమానంగా చూస్తాను" అని దేవా బదులిచ్చాడు.



పటం 12.2 లింగ సమానత్వం చిహ్నాలు

ఇలాంటి పరిస్థితిని మనం తరచుగా గమనిస్తాం. వంట, ఇతర ఇంటి పనులు ఆడవారి పనులుగా భావించబడతాయి. సుపరిచిత వాక్యాలైన "మగవాళ్ళు ఏడవకూడదు", "ఆడవారు సున్నిత మనస్కులు" అని తరచుగా వింటాం. దీనినే లింగ వివక్షత అంటారు.

జనాభాలో సగభాగం స్త్రీలు ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ నిర్ణయాలు తీసుకోవడంలో సమాన అవకాశాలు కల్పించబడలేదు. పుట్టుక రీత్యా స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానులే కాబట్టి వారిద్దరికీ సమానమైన సాంఘిక, రాజకీయ, ఆర్థిక హక్కులు ఉంటాయి.



పటం 12.3 సావిత్రిబాయి పూలే

పలువురు సంఘసంస్కర్తలు స్త్రీ హక్కుల కోసం ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా పోరాడారు. అలా పోరాడిన వారిలో సావిత్రీబాయి పూలే ఒకరు. ఆమె మహారాష్ట్రకు చెందిన భారతీయ సంఘ సంస్కర్త, విద్యావాది, కవయిత్రి. ఆమె భారత దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయినిగా కీర్తించబడ్డారు.

Along with her husband, Jyotirao Phule, she played an important role in fighting for the rights of women in India during the British rule. She is regarded as the "Mother of Indian feminism." Phule and her husband founded the first school for girls in India in Pune, at Bhide Wada. She worked against the discrimination and unfair treatment of people based on caste and gender.

Similarly Kandukuri Veerasalingam Panthulu, Duggirala Gopalakrishnaiah, Ponaka Kanakamma, Duvvuri Subbamma etc., fought for the education rights of women in Andhra Pradesh.

### Think & Respond

- Do you support gender discrimination? Discuss in the class room.

## Racial discrimination

It is a discrimination against individuals on the basis of their skin colour or racial or ethnic origin. While travelling by train to Pretoria in South Africa, Gandhiji experienced his first taste of racial discrimination. Inspite of carrying first class ticket, he was indiscriminately thrown out of the train by the authorities on the instigation of a white man. Likewise Nelson Mandela fought against Apartheid system in South Africa which means seggregation of people on grounds of race.




Fig 12.5 Racial discrimination faced by Gandhi in South Africa

బ్రిటీష్ వారి పరిపాలనలో ఆమె తన భర్త జ్యోతీరావు పూలే తో కలిసి భారతదేశంలో స్త్రీ హక్కుల ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆమెను "భారతీయ స్త్రీ వాద మాతా మహి" అని కీర్తిస్తారు. పూలే తన భర్తతో కలిసి పూనెలోని భిడేవాడలో భారతదేశంలోనే ప్రథమ బాలికల పాఠశాలను స్థాపించారు. కుల, లింగ వివక్షత వలన ప్రజలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు.

ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కందుకూరి వీరేశలింగం పంతులు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, పొణక కనకమ్మ, దువ్వూరి సుబ్బమ్మ మొదలైనవారు స్త్రీల యొక్క విద్యాహక్కుల కోసం పోరాడారు.

**ఆలోచించండి-స్పందించండి**

- లింగ వివక్షతను నీవు సమర్థిస్తావా? తరగతి గదిలో చర్చించండి.

### జాతి వివక్షత

ఇది వ్యక్తి యొక్క చర్మపు రంగు లేదా జాతి లేదా జాతి మూలం ఆధారంగా చూపే వివక్ష. గాంధీజి దక్షిణాఫ్రికా లోని ప్రిటోరియాకు రైలులో ప్రయాణించే టప్పుడు ఈ వివక్షతను ఎదుర్కొన్నారు. రైలులో మొదటి తరగతి టికెట్‌లు తీసుకున్నప్పటికి తెల్లజాతీయుల ప్రోద్బలంతో ఆయన విచక్షణా రహితంగా రైలునుండి తోసివేయబడ్డారు. ఇదే విధంగా నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాలో వర్ణ వివక్షత వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. వర్ణవివక్షత వ్యవస్థ అనగా జాతి ప్రాతిపదికన ప్రజలను వేరుచేయడం.




పటం 12.4 దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతను ఎదుర్కొన్న గాంధీజీ

## Think & Respond



- Write your opinion on this incident?
- What type of discrimination is it? Discuss in the class room.

## Regional discrimination

It is a discrimination against individuals on the basis of the region they live or born. For example, you will find this discrimination - village to urban, small town to big cities, tribal areas to plain areas. It arises either because of prejudice or stereotype.



Fig 12.5 Regional discrimination

## Disability discrimination

People who cannot walk, see, hear or talk are known as person with disabilities as per the PWD ACT-2016. Some of them are born so, or some may lose their body parts in accidents. Some people disrespect or illtreat them.



Fig 12.6 Types of Disability

## Think & Respond

- Have you ever faced any kind of discrimination? How did it make you feel?

Observe the below pictures.









## ఆలోచించండి-స్పందించండి



- ఈ సంఘటనపై మీ అభిప్రాయాన్ని రాయండి.
- ఇది ఏ రకమైన వివక్ష? తరగతి గదిలో చర్చించండి.

### ప్రాంతీయ వివక్షత :



పటం 12.5 ప్రాంతీయ వివక్షత

ఇది ఒక వ్యక్తి నివాస స్థలం లేదా జన్మ స్థలం ఆధారంగా చూపే వివక్షత. ఉదాహరణకు గ్రామాల పట్ల పట్టణాలు, చిన్న పట్టణాల పట్ల పెద్ద నగరాలు, గిరిజన ప్రాంతాల పట్ల మైదాన ప్రాంతాలు చూపే వివక్ష. ఇది పక్షపాతం లేదా మూసధోరణి కారణంగా మొదలవుతుంది.

### దివ్యాంగుల పట్ల వివక్షత:



పటం 12.6 దివ్యాంగుల్లో రకాలు

PWD చట్టం - 2016 ప్రకారం నడవలేని, చూడలేని, వినలేని, మాట్లాడలేని వ్యక్తులను దివ్యాంగులుగా పరిగణిస్తారు. వారిలో కొందరు పుట్టుకతో లేదా ప్రమాదాలలో శరీర భాగాలను కోల్పోవచ్చు. కొంతమంది వారిని అగౌరవం లేదా అవమానం పాలు చేస్తారు.

## ఆలోచించండి-స్పందించండి

- మీరెప్పుడైనా ఏరకమైనా వివక్షతనైనా ఎదుర్కొన్నారా? అప్పుడు మీకెలా అనిపించింది?

కింది చిత్రాలను పరిశీలించండి.



బాలికల ఆటబొమ్మలు



బాలుర ఆట బొమ్మలు






Fig 12.7 Pictures showing discrimination

## Let's Do

- What have you observed here? Discuss with the help of your teacher.

## Think & Respond

- Have you observed any changes from past to present? How did the changes come about?

## Inequality

**What is the root cause for these inequalities or discriminations?**

Poverty, illiteracy, social customs and traditions, religion, faith, occupation, lack of education, lack of employment opportunities, lack of awareness are the root cause for inequality and discrimination in the society.




Fig 12.8 Causes for inequalities

**The effects of inequality**

Inequality threatens long-term social and economic development. It causes social unrest. It leads to poverty and destroys self worth of the people. It results in law and order problems, crime, disease and environment degradation. We cannot achieve sustainable development without addressing social, economical, political inequality.






పటం 12.7 వివక్షతకు సంబంధించిన చిత్రాలు

## ఇవి చేద్దాం

- మీరిక్కడ ఏమి గమనించారు? మీ టీచర్ సహాయంతో చర్చించండి.

## ఆలోచించండి-స్పందించండి

- గతానికీ, ఇప్పటికీ మీరేమైనా మార్పులు గమనించారా? ఈ మార్పులు ఎలా వచ్చాయి?

## అసమానత

**ఈ అసమానతలు, వివక్షతలకు మూలకారణాలేమిటి?**

పేదరికం, నిరక్షరాస్యత, సాంఘిక ఆచారాలు మరియు సంప్రదాయాలు, మతం, నమ్మకాలు, వృత్తులు, అవిద్య, నిరుద్యోగం, అవగాహనలేమి మన సమాజంలో ఈ అసమానతలను, వివక్షను సృష్టించాయి.




పటం 12.8 అసమానతలకు కారణాలు

**అసమానతల ఫలితాలు:**

అసమానతలు దీర్ఘకాలిక సామాజిక, ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీస్తాయి. అసమానతలు సామాజిక అశాంతికి దారితీస్తాయి. అసమానతలు ప్రజల్ని పేదరికంలోకి నెట్టివేసి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తాయి. ఇది శాంతి భద్రతల సమస్యకు, నేరాల పెరుగుదలకు, వ్యాధుల విస్తరణకు, పర్యావరణ క్షీణతకు దారితీస్తుంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను పరిష్కరించకుండా మనం సుస్థిర అభివృద్ధిని సాధించలేం.

## Steps towards equality

From the early 19th century, we find debates and discussions about social customs and practices that prevailed in the society by men and women. Those discussions reached out to a wider public and they became part of the social change.

Debates were initiated by reformers of India and reform groups. They include Raja Ram Mohan Roy, Ishwara Chandra Vidyasagar, Swami Dayananda Saraswathi, Kandukuri Veeresalingam Panthulu, Pandita Ramabai.


Fig 12.9 Raja Ram Mohan Roy


Fig12.10 Kandukuri Veeresalingam


Fig12.11 Dayananda Saraswathi

In the second half of the 19th century, many movements began against caste discrimination and demanded social equality and justice. Sri Narayana Guru, Dr.B.R.Ambedkar, C.V. Ramaswamy Naiker, Jyotibai Phule and Savitri bai Phule fought against caste discrimination.


Fig12.12 Dr.B.R. Ambedkar


Fig12.13 Jyotirao Phule


Fig12.14 Narayana guru

People who fought against the British rule also fought against discrimination to unite people. Dalits, women, tribal and peasants fought against inequality. The pressure from reformers made the Britishers to make the laws against inequalities and discriminations. For example, the practice of sati was banned in 1829.

## మార్పు వైపు అడుగులు:

సమాజంలో స్త్రీ పురుషులు పాటిస్తున్న సామాజిక సంప్రదాయాల గురించి 19 వ శతాబ్దం ప్రారంభం నుండి చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకొచ్చి వారు సామాజిక మార్పులో భాగస్వామ్యం వహించారు.

ఈ చర్చలు తరచుగా భారత సంఘసంస్కర్తలు మరియు సంస్కరణ సమూహాలచే ప్రారంభించబడ్డాయి. రాజా రామ మోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, స్వామి దయానంద సరస్వతి, కందుకూరి వీరేశలింగం పంతులు, పండిత రమాబాయి మొదలైన వారు ఈ సంఘసంస్కర్తలలో ఉన్నారు.



పటం 12.9 రాజా రామ్ మోహన్ రాయ్



12.10 కందుకూరి వీరేశలింగం



12.11 దయానంద సరస్వతి

19 వ శతాబ్దం ద్వితీయార్ధంలో సామాజిక సమానత్వాన్ని, న్యాయాన్ని కోరుతూ కులవివక్షతకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. నారాయణ గురు, డా.బి.ఆర్.అంబేద్కర్, సి.వి.రామస్వామి నాయకర్, జ్యోతిరావుబా పూలే, సావిత్రి బాయి పూలే తదితరులు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు.



పటం 12.12 డా॥బి ఆర్ అంబేద్కర్



పటం 12.13 జ్యోతిరావు పూలే



పటం 12.14 నారాయణ గురు

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వారు ప్రజలను ఏకం చేయడానికి వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు. దళితులు, మహిళలు, గిరిజనులు, రైతులు అసమానతకు వ్యతిరేకంగా పోరాడారు. సంస్కర్తల ఒత్తిడి ఫలితంగా బ్రిటీష్ వారు అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా చట్టాలు చేశారు. ఉదాహరణకు సతీ సహగమన చట్టం. సతీ సహగమనం 1829వ సంవత్సరంలో నిషేధించబడింది.

## Do You Know

**Dr. Anandibai Joshi:** First Indian female doctor. Her baby son died 10 days later due to a lack of medical care. This tragedy motivated her to study medicine.



Fig12.15 Dr. Anandibai Joshi

She acquired Doctor of Medicine in 1886. While returning to India, she contracted tuberculosis. She died in Pune in1887.

**Dr. Nelson Mandela :** After 27 years in prison, former South African President Nelson Mandela was freed in 1990. He was successful in achieving the end of the apartheid. He brought peace to a racially divided country. He led the fight for human rights around the world. He received Bharata Ratna in 1990. He is known as the 'Gandhi of South Africa'.



Fig12.16 Dr. Nelson Mandela

When India became an independent nation in 1947, our leaders were concerned about the different kinds of inequalities that existed. The people thought that the society should be reconstructed on the principle of equality. So, importance has been given to achieve equality in the Indian Constitution. Untouchability was abolished by Law. People are free to choose the kind of work they wish to do. Constitutional provisions were introduced to promote and achieve equality.

## Constitutional provisions to achieve equality

- Article 14 provides equality before law.
- Article 15 (1) of the Constitution states that the State shall not discriminate any citizen on grounds of religion, race, caste, sex, place of birth or any of them.
- Article 16 provides equality of opportunities in matters of public employment.
- Article 17 of the constitution abolishes the practice of untouchability as an offence and anyone doing so is punishable by law.
- Reservations are given to the suppressed classes to get equal status. Article 21-(A) provides free and compulsory education to all children in the age group of six to fourteen.
- The preamble provides equality of status and opportunity to all the people of the country.

## మీకు తెలుసా ?

**డా॥ ఆనందీబాయి జోషీ :** భారతదేశపు తొలి మహిళా వైద్యురాలు. తన మగబిడ్డ పుట్టిన పదిరోజులకే వైద్యం అందక మరణించాడు. ఈ విషాదం తనను వైద్యవిద్య చదివేలా ప్రేరేపించింది. 1886వ సం॥లో వైద్యురాలిగా పట్టా అందుకున్నారు. భారతదేశానికి తిరిగివస్తూండగా ఆమె క్షయ వ్యాధికి గురయ్యారు. 1887వ సం॥లో పూనెలో మరణించారు.



పటం 12.15
డా॥ ఆనందీబాయి జోషీ

**డా॥ నెల్సన్ మండేలా :** దక్షిణాఫ్రికా పూర్వ అధ్యక్షుడైన నెల్సన్ మండేలా 27 సంవత్సరాల జైలు జీవితం తర్వాత 1990వ సం॥లో విడుదలయ్యారు. జాతివివక్ష విధానానికి విజయవంతంగా ముగింపు పలికారు. జాతి పరంగా విభజితమై ఉన్న దేశంలో శాంతిని నెలకొల్పారు. ప్రపంచ వ్యాప్తంగా మానవహక్కుల ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1990వ సం॥లో భారతరత్న అవార్డును స్వీకరించారు. ఆయనను "దక్షిణాఫ్రికా గాంధీ" అని పిలుస్తారు.



పటం 12.16
డా॥ నెల్సన్ మండేలా

1947వ సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన నాయకులు సమాజంలో ఉన్న వివిధ రకాల అసమానతల గురించి ఆందోళన చెందారు. సమానత్వ సూత్రంపై సమాజం పునర్నిర్మించబడాలని ప్రజలు భావించారు. కనుకనే భారతరాజ్యాంగంలో సమానత్వసాధనకు ప్రాధాన్యత ఇవ్వబడింది. అంటరానితనం చట్టం ద్వారా రద్దు చేయబడింది. ప్రజలకు తాము చేయాలనుకుంటున్న పనిని ఎంచుకోవడానికి స్వేచ్ఛ ఇవ్వబడింది. సమానత్వాన్ని సాధించడానికి రాజ్యాంగ నిబంధనలు ప్రవేశపెట్టబడ్డాయి.

### సమానత్వ సాధనకు రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు

- 14 వ నిబంధన : చట్టం ముందు అందరూ సమానం.
- 15 (1) వ నిబంధన : మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం వంటి అంశాల ఆధారంగా రాజ్యం ఏ ఒక్క పౌరుని పట్ల వివక్షత చూపరాదు.
- 16 వ నిబంధన : ప్రభుత్వ రంగ ఉద్యోగాలలో అందరికీ సమానావకాశాలు.
- 17 వ నిబంధన : అంటరానితనాన్ని పాటించడం నిషేధం. దీన్ని పాటించినవారు చట్ట ప్రకారం శిక్షించబడతారు.
- అణచివేతకు గురైన వర్గాలకు సమాన స్థాయిని కల్పించేటందుకు రిజర్వేషన్‌లు కల్పించబడ్డాయి.

  21- (A) వ నిబంధన : 6 - 14 వయసులో ఉన్న బాలలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య.
- రాజ్యాంగ ప్రవేశిక దేశ ప్రజలందరికీ సమాన హోదాను, అవకాశాలను కల్పిస్తుంది.

The government tries to achieve equality in two ways. One is through the law and another one is through the welfare programmes.

### Think & Respond

- Government introduced many programmes like mid-day meals, free textbooks, free distribution of school uniforms, shoes etc. Discuss how these are helpful to achieve equality?

### Let's Do

- Prepare a poster that illustrates against discrimination. Hang your posters around the school to encourage schoolmates to take action against discrimination.
- We have preamble in our textbook. Find where it is? Read it carefully. What you observed and understood about equality, discuss in your class room.

## Remedial measures for abolishing inequality and discrimination

1. The greatest change should start from the family. Parents must set good examples in their attitudes, words and behaviour towards others.
2. We should be open to know about other religions and respect their beliefs.
3. We should respect and treat women equally.
4. We should take care of differently abled persons and encourage children with special needs.



Fig 12. 17 Parent guidance

5. We should ensure wider access to quality basic services like education and healthcare for all.

ప్రభుత్వం సమానత్వాన్ని సాధించడానికి రెండు మార్గాలను అనుసరిస్తుంది. ఒకటి చట్టాల ద్వారా, మరొకటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా.

### ఆలోచించండి-స్పందించండి

- ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫాంలు, బూట్లు పంపిణీ మొదలైన అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. ఇవి సమానత్వసాధనకు ఎలా సాయపడతాయో చర్చించండి.

### ఇవి చేద్దాం

- వివక్షకు వ్యతిరేకంగా పోస్టర్‌లను తయారుచేయండి. పాఠశాలలోని ఇతర విద్యార్థులు కూడా వివక్షను వ్యతిరేకించేలా, తయారు చేసిన పోస్టర్లను పాఠశాల అంతటా ప్రదర్శించండి.

- మన పాఠ్యపుస్తకంలో ప్రవేశిక ఉన్నది. అది ఎక్కడ ఉన్నదో కనుక్కోండి. శ్రద్ధగా చదవండి. సమానత్వం గురించి మీరేమి అవగాహన చేసుకున్నారో తరగతిగదిలో చర్చించండి.

### అసమానత మరియు వివక్షలను తొలగించడానికి పరిష్కార చర్యలు



పటం 12.17 తల్లిదండ్రుల మార్గదర్శకత్వం

1. గొప్ప మార్పు తల్లిదండ్రుల నుండే రావాలి. ఇతరుల పట్ల తమ వైఖరులు, మాటలు, ప్రవర్తనలకు తల్లిదండ్రులే ఉత్తమ నమూనాలుగా నిలవాలి.
2. ఇతర మతాల గురించి తెలుసుకోవడానికి సిద్ధంగా ఉండాలి, వారి నమ్మకాలను గౌరవించాలి.
3. స్త్రీలను సమానంగ భావించి గౌరవించాలి.
4. అంగ వైకల్యం కలవారి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ప్రోత్సహించాలి.
5. ఆరోగ్య సంరక్షణ మరియు విద్య వంటి నాణ్యమైన ప్రాథమిక సేవలను అందరికీ విస్తృతంగా అందుబాటులోకి తేవాలి.

## Will discriminations and inequalities stop people from achieving their goals?

No, many prominent personalities proved this. Let us discuss about the famous persons.

### Dr. A.P.J. Abdul kalam

Dr. A.P.J. Abdul kalam was the 11th president of India. He was a great scientist and a great writer. He came from a poor family. Inspite of so many problems in his life he reached his goal. In his words, "We are all born with a divine fire in us. Our efforts should be to give wings to this fire and fill the world with glow of its goodness (Wings of Fire)." He said that "All of us do not have equal talent. But all of us have an equal opportunity to develop our talents."



Fig12.18 A.P.J. Abdul Kalam

### Mariyappan Thangavelu

MariyappanThangavelu is an Indian Paralympic high jumper. He injured his leg at the age of nine. However he practised very hard and won the gold medal in the men's high jump in 2016 at the Rio de Jeneiro Paralympics, Brazil.



Fig12.19 Mariyappan Thangavelu

### Sindhutai - An inspiration personality

Sindhutai was born in 1948. Her father was keen to educate her. Her father used to send her to school under the pretext of cattle grazing. At the age of nine she was married. At the young age of twenty, when nine- months pregnant, she was beaten badly and left to die by her husband. She gave birth to a baby girl and struggled to stay alive.



Fig12.20 Smt. Sindhutai

When she went to her mother's house, her mother refused to shelter her. She started begging on railway platforms. In this process, she realised that there were so many children abandoned by their parents. She adopted them and she started a home for orphans. She is the mother of 1200 orphans and won 750 awards. President Ram Nath Kovind honoured her with **Nari Shakti Puraskar.** Inspite of poverty, child marriage, gender discrimination and being abandoned by her family, yet nothing stopped her. It shows that for a committed individual nothing is impossible.

### అసమానతలూ వివక్షతలూ లక్ష్యసాధనను అడ్డుకుంటాయా?

లేదు, చాలా మంది ప్రముఖ వ్యక్తులు దీనిని నిరూపించారు. ఆ వ్యక్తుల గురించి చర్చిద్దాం.

### డా॥ ఏపీజే అబ్దుల్ కలాం :

డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం భారతదేశపు 11 వ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన గొప్ప శాస్త్రవేత్త మరియు గొప్ప రచయిత. ఒక పేద కుటుంబం నుండి వచ్చినప్పటికీ, జీవితంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ ఆయన తన లక్ష్యాన్ని చేరుకున్నారు. ఆయన రాసిన 'వింగ్స్ ఆఫ్ ఫైర్' అన్న పుస్తకంలో ఇలా అంటాడు. "మనమందరం లోపల ఒక దైవాగ్నితో జన్మించాం. ఈ అగ్నికి రెక్కలిచ్చి ప్రపంచమంతటినీ ఆ మంచితనపు వెలుగులతో నింపడానికి మనం ప్రయత్నించాలి." ఆయన ఇంకా ఇలా అంటారు "మనకందరికీ సమాన ప్రతిభ ఉండకపోవచ్చు. కానీ మన ప్రతిభను అభివృద్ధి చేసుకోవడానికి అందరమూ సమాన అవకాశాన్ని కలిగిఉన్నాం"



పటం 12.18 ఏ.పీ.జే అబ్దుల్ కలాం

### మరియప్పన్ తంగవేలు :

మరియప్పన్ తంగవేలు ఒక భారతీయ పారాలింపిక్ హై జంప్ క్రీడాకారుడు. తొమ్మిదేళ్ల వయసులో తన కాలుకు గాయమైంది. అయినప్పటికీ కఠోర సాధనచేసి 2016వ సంవత్సరంలో బ్రెజిల్ లోని రియో డి జెనీరో లో జరిగిన పారాలింపిక్స్ లో పురుషుల హై జంప్ లో ఆయన బంగారు పతకాన్ని సాధించారు.



పటం 12.19 మరియప్పన్ తంగవేలు

### సింధుతాయి – ఒక స్ఫూర్తిదాయక వ్యక్తిత్వం :

సింధుతాయి 1948 లో జన్మించింది. ఆమె తండ్రి ఆమెను విద్యావంతురాలిని చేయాలని ఎంతో ఆసక్తి కలిగి ఉండేవాడు. పశువులను మేపేందుకు పంపకుండా ఆమెను బడికి పంపాడు. తొమ్మిదేళ్ల వయసులోనే ఆమెకు వివాహమయింది. ఇరవయ్యేళ్ల వయసులో, తొమ్మిదోనెల గర్భంతో ఉండగా, ఆమె భర్త ఆమెను చనిపోయేటంతగా కొట్టాడు. ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చి, అతి కష్టం మీద ప్రాణాలను నిలబెట్టుకున్నది.



పటం 12.20 సింధు తాయి

పుట్టినింటికి వెళ్లగా, తన తల్లే ఆమెకు ఆశ్రయమివ్వడానికి నిరాకరించింది. అప్పుడామె రైల్వే ప్లాట్ ఫాం మీద భిక్షాటన చేయడం మొదలుపెట్టింది. ఈ క్రమంలో తల్లిదండ్రుల చేత వదిలివేయబడ్డ పిల్లలు అనేకమంది ఉన్నారని ఆమె గుర్తించింది. వాళ్లనామె దత్తత తీసుకున్నది. అనాథలకోసం ఒక ఆశ్రమాన్ని ప్రారంభించింది. 1200 మంది అనాథలకు ఆమె తల్లిగా మారింది. 750 అవార్డులను స్వీకరించింది. రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా **'నారీ శక్తి'** పురస్కారాన్ని అందుకున్నది. పేదరికం, బాల్య వివాహం, లింగవివక్ష, కుటుంబ నిరాదరణ – ఇవేమీ ఆమెను ఆపలేకపోయాయి. పట్టుదల గల వ్యక్తికి ఏదీ అసాధ్యం కాదనడానికి ఇది ఒక నిదర్శనం.

## Glossary

| | | |
|---|---|---|
| Gender Equality | : | equal treatment for men and women |
| Untouchability | : | a practice in which some lower caste people are kept at a distance |
| Apartheid | : | discrimination on grounds of race |
| Sustainable development | : | development that meets the needs of the present without compromising the ability of future generations to meet their own needs |
| Discrimination | : | the unjust treatment on the grounds of race, religion, caste, sex or other characteristics |

## Improve Your Learning

1. Observe the given sentences and write True/False in the given brackets.
   i. One of the more common forms of inequality in India is the caste system ( )
   ii. Every person should not be treated with dignity. ( )
   iii. Establishing equality in a democratic society is a continuous struggle. ( )
2. How will you use these numbers, when you are in trouble?




3. Why does caste system remain such a controversial issue today?
4. What were the different reasons people had for not sending girls to school before freedom?
5. What are the common forms of inequality that exist in India?
6. Write a short note on equality in Indian democracy.
7. Give suggestions to remove inequality and discrimination in Indian society.
8. Differentiate between inequality and discrimination.



F8S3Q4

## Project Work

1. Split the class into small groups, discuss with your peer group on discrimination and write a report on it.
2. Collect information about any two famous personalities who faced prejudice and discrimination.
3. How can you fight against inequality and discrimination in your village?

## పదకోశం

లింగ సమానత్వం : స్త్రీ పురుషులను సమానంగా చూడటం

అంటరానితనం : కొందరు తక్కువ కులం వారని అనబడే వాళ్లను దూరంగా ఉంచే దురాచారం

అపార్థీడ్/జాతివివక్ష : జాతి ఆధారంగా వివక్ష చూపడం

సుస్థిర అభివృద్ధి : భవిష్యత్ తరాల అభివృద్ధి అవకాశాలు దెబ్బతినకుండా ప్రస్తుత తరాల అవసరాలను తీర్చడం

వివక్షత : జాతి, మతం, కులం, లింగం వంటి అంశాల ఆధారంగా కొందరిని అన్యాయంగా అసమానంగా చూడటం

## మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి.

1. కింది వాక్యాలలో తప్పొప్పులను గుర్తించండి.
   i) కులవ్యవస్థ అనేది భారతదేశంలో చాలా సాధారణంగా కనపడే అసమానతల్లో ఒకటి. (    )
   ii) ప్రతి వ్యక్తికీ గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. (    )
   iii) ప్రజాస్వామిక సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడం అనేది నిరంతరం కొనసాగే పోరాటం. (    )
2. సమస్యలలో చిక్కుకున్నప్పుడు, ఈ సంఖ్యలను ఏవిధంగా ఉపయోగిస్తారు?
3. ఈ రోజుకి కుల వ్యవస్థ ఎందుకు ఇంత వివాదాస్పదమైన అంశంగా మిగిలి ఉంది?
4. స్వాతంత్ర్యానికి ముందు ప్రజలు బాలికలను బడికి పంపించకపోవడానికి గల వేర్వేరు కారణాలేవి?
5. భారతదేశంలో గల అసమానత యొక్క సాధారణ రూపాలు ఏమిటి?
6. భారత ప్రజాస్వామ్యంలో సమానత్వంపై ఒక చిన్న వ్యాసం రాయండి.
7. భారతీయ సమాజంలో అసమానత మరియు వివక్షతలను తొలగించడానికి సూచనలు ఇవ్వండి.
8. అసమానత మరియు వివక్షతల మధ్య తేడాను తెలపండి.




T2T3N4



## ప్రాజెక్టు పని

1. తరగతి లోని విద్యార్థులందరూ చిన్న బృందాలుగా ఏర్పడి వివక్షత గురించి చర్చించి ఒక నివేదికను రాయండి.
2. ద్వేషాన్నీ, అసమానతను ఎదుర్కొన్న ఎవరైనా ఇద్దరు ప్రసిద్ధ వ్యక్తుల గురించి సమాచారాన్ని సేకరించండి.
3. మీ గ్రామంలో అసమానతలు, వివక్షతలకు వ్యతిరేకంగా మీరెలా పోరాడగలరు?

# ANDHRA PRADESH MAP

## ఆంధ్రప్రదేశ్ పటం



## INDIA MAP

## భారతదేశ పటం



## FUNDAMENTAL DUTIES

**Fundamental duties: It shall be the duty of every citizen of India-**

(a) to abide by the Constitution and respect its ideals and institutions, the National Flag and the National Anthem;

(b) to cherish and follow the noble ideals which inspired our national struggle for freedom;

(c) to uphold and protect the sovereignty, unity and integrity of India;

(d) to defend the country and render national service when called upon to do so;

(e) to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;

(f) to value and preserve the rich heritage of our composite culture;

(g) to protect and improve the natural environment including forests, lakes, rivers and wild life, and to have compassion for living creatures;

(h) to develop the scientific temper, humanism and the spirit of inquiry and reform;

(i) to safeguard public property and to abjure violence.

(j) to strive towards excellence in all spheres of individual and collective activity so that the nation constantly rises to higher levels of endeavour and achievement;

(k) who is a parent or guardian, to provide opportunities for education to his child or, as the case may be ward between the age of six and fourteen years;

- **Constitution of India,**
Part IV A (Article 51 A)

### Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009

The RTE Act provides for the right of children to free and Compulsory Education to every child in the age group of 6 – 14 years which came into force from 1st April 2010 in Andhra Pradesh.

**Important provisions of RTE Act**

- Ensure availability of schools within the reach of the children.
- Improve School infrastructure facilities.
- Enroll children in the class appropriate to his / her age.
- Children have a right to receive special training in order to be at par with other children.
- Providing appropriate facilities for the education of children with special needs on par with other children.
- No child shall be liable to pay any kind of fee or charges or expenses which may prevent him or her from pursuing and completing the elementary education. No test for admitting the children in schools.
- No removal of name and repetition of the child in the same class.
- No child admitted in a school shall be held back in any class or expel from school till the completion of elementary education.
- No child shall be subjected to physical punishment or mental harassment.
- Admission shall not be denied or delayed on the ground that the transfer and other certificates have not been provided on time.
- Eligible candidates alone shall be appointed as teachers.
- The teaching learning process and evaluation procedures shall promote achievement of appropriate competencies.
- No board examinations shall be conducted to the children till the completion of elementary education.
- Children can continue in the schools even after 14 years until completion of elementary education.
- No discrimination and related practices towards children belonging to backward and marginalized communities.
- The curriculum and evaluation procedures must be in conformity with the values enshrined in the constitution and make the child free of fear and anxiety and help the child to express views freely.